మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

సోమవారం MONDAY 28.4.2025 | పేజీలు: 14+4 Pages: 14+4 | హైదరాబాద్ HYDERABAD

సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 323 ‖ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

గులాబీ సముద్రం.. హోరుగల్లు!
రజతోత్సవ బీఆర్ఎస్.. విరాజిల్లు!!





సోమవారం
MONDAY
28.4.2025

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
NAMASTE TELANGANA

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఆదివారం జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవసభకు హాజరైన అశేషజనవాహిని

జలదృశ్యం నుంచి జనదృశ్యం @
బీఆర్ఎస్ 25



కాంగ్రెస్‌పై నిప్పులు చెరుగుతున్న కేసీఆర్

తెలంగాణకు విలన్ కాంగ్రెస్

ఆపరేషన్ కగార్ ఆపాల్సిందే

కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో ఛత్తీస్‌గఢ్‌లో యువకులను, గిరిజనులను ఊచకోత కోస్తున్నది. అది ధర్మం కాదు. నక్సలైట్లు ప్రతిపాదన పెడుతున్నరు. మేము ప్రభుత్వం దగ్గరికొచ్చి చర్చలు చేయడానికి సిద్ధంగా ఉన్నమని అంటున్నరు. నేను కేంద్రాన్ని కోరుతున్నా. బలం ఉందికదా అని చంపుకుంట పోవడు కాదు. అది ప్రజాస్వామ్యం కాదు. ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపేయండి. నక్సలైట్లను పిలిచి చర్చలు జరపండి. వాళ్లు ఏమి మాట్లాడుతరో చూడండి. అదిగూడ నల్లనా తెల్లనా దేశం ముందటికి రానీయండి. అట్లకాదు, మొత్తం నరికి పారేస్తం, కోసి పారేస్తం అంటే ఎలా? మిలట్రీ మీదగ్గర ఉన్నది కాబట్టి కొడతరు. కానీ అది ప్రజాస్వామ్యం అనిపించుకోదు. అది ధర్మం కాదు. -కేసీఆర్

- తెలంగాణను బలవంతంగా ఆంధ్రాలో కలిపింది నెహ్రూ
- 1969లో 400 మందిని కాల్చిచంపింది ఇందిర సర్కారు
- బీఆర్ఎస్‌తో పొత్తుపెట్టుకొని 14 ఏండ్లు ఏడిపించిండ్రు
- తెలంగాణ కోసం పదవులు త్యాగం చేసింది బీఆర్ఎస్ బిడ్డలు
- పదవుల కోసం పెదవులు మూసుకున్నది కాంగ్రెస్ నాయకులు
- వరుసపెట్టి గోల్‌మాల్ దింపుట్ల కాంగ్రెస్‌ను మించినోడు లేడు
- అధికారంలోకి రావడానికి ఎన్ని మాయమాటలు చెప్పిండ్రు
- ఉన్న గాంధీలు, లేని గాంధీలు దిగివడి ఊర్లపొంటి తిరిగిండ్రు
- హామీలే కాదు.. బుక్కులిచ్చి, బాండ్ పేపర్లు రాసిచ్చిండ్రు
- తెలంగాణల ఎందరు దేవుళ్లున్నరో అందరి మీద ఒట్లు పెట్టిండ్రు
- ఇప్పడెవడూ నమ్ముతలేడు.. అప్ప పుడుతలేదని మాటలు
- ఇంత మోసం.. ఇంత దగానా? రాష్ట్రాన్ని నాశనం చేసిండ్రు
- ఎంత మంచిగున్న తెలంగాణను బొందల పడగొట్టిండ్రు
- యాడాదిల గింత గల్లంతా.. కేసీఆర్ పక్కకు పోంగనే ఆగమా?
- ఈ కాంగ్రెసోళ్లకు ఏం మాయరోగమచ్చె? ఏం బీమారొచ్చె?
- చెరువుల పూడికతీసిన బుల్డోజర్లు నేడు ఇండ్లు కూలుస్తున్నయ్
- ముందుకు పోవాల్సిన తెలంగాణ ఎన్కకు పోతాంది
- యూనివర్సిటీల భూమి అమ్ముతరా?.. విచక్షణ ఉండొద్దా?
- మేం ప్రభుత్వాన్ని కూల్చం.. ప్రజలే మీ ఈపులు సాప్ జేస్తరు
- పోలీస్ మిత్రులారా మీకెందుకు దునుకులాట?
- మీ డైరీలల్ల రాసి పెట్టుకోండ్రి.. మేమే వస్తున్నం..జాగ్రత్త!

పద్మాక్షి గుట్టల్లో ప్రతిధ్వనించిన
పర్జన్యశంఖారావమా!

వేయిస్తంభాలలో మార్మోగిన
ఢమరుక నాద విన్యాసమా!

రుద్రేశ్వరుడి శివనర్తనమా..
భద్రకాళి రౌద్రతాండవమా!

కాకతీయుల కోటలో
ధరాకంపిత జన జయధ్వానమా!

అది కేసీఆర్ స్వరమా
తెలంగాణ యుద్ధారావమా!

ఇపుడేం ఉద్యమాలు లేవు. ఎన్నికలు కూడా లేవు... బీఆర్ఎస్ అధికారంలోకూడా లేదు.. అయినా ఉరిమే ఉత్సాహం. ఏదో జాతరకు తరలివచ్చినట్టు..

నేల ఈనిందా? ఆకాశం విరిగిపడిందా?
జనసముద్రం ఉప్పొంగిందా?
తెలంగాణ తనే తరలివచ్చిందా?
ఏమా జనం? ఓరుగల్లు నిండా
ఎక్కడిదీ ప్రజానీకం

ఓరుగల్లు జనసముద్రపు హోరుగల్లు అయ్యింది. దారులన్నీ ప్రజాప్రవాహాలయ్యాయి. ఎల్కతుర్తిలో రజతోత్సవ సభ. ప్రకంప తీవ్రతను కొలిచేందుకు ఏ రిక్టర్ స్కేళ్లూ పనికిరాలే. కనుచూపు మేర జనసముద్రమే కనిపించింది. కేసీఆర్ కోసం కోట్లాది తెలంగాణ గుండెలు ఎలా ఎదురుచూస్తాయో మరోసారి స్పష్టమైంది. సభావేదిక ముందు కూర్చున్న లక్షల మందే కాదు.. టీవీలముందు ఆసీనులై చూసిన కోట్ల కన్నులు కూడా 'జై కేసీఆర్' అని నినదించాయి

అణచివేతల మధ్య, ఆశల తుంచివేతల మధ్య.. ఈ నేల కేసీఆర్ వైపే చూసింది. నిర్బంధ కాలాల్లోనూ కేసీఆర్ అనే నమ్మిక కోసమే తపించింది. అందుకే రజతోత్సవ ప్రాంగణం వద్ద కేసీఆర్ హెలికాప్టర్ దిగుతుంటే.. ప్రజలు పరుగులుతీశారు. చేతులూపుతూ నినాదాలు చేశారు. కేసీఆర్ మాట్లాడుతుంటే చప్పట్లు కొట్టి మరీ గంతులేశారు. తెలంగాణ దుస్థితిని చెప్పి ఆయన గొంతు గద్గదమైతే.. వారంతా వ్యాకులపడ్డారు. ఆయన మళ్లా పోరాడుదామని పిలుపునిస్తే, జంగ్ సైరన్ మోగిస్తే.. సభలో ఉన్న పది లక్షలకు పైగా జనం పిడికిలెత్తి సై అన్నారు. ఇది కదా ఉద్యమ పార్టీ 25 ఏండ్ల భావోద్వేగపు ప్రయాణానికి సిల్‌సిలా! ఇది కదా మరో మిలియన్ మార్చ్!

ఇది గులాబీ పార్టీకి పెద్ద మలుపు!

రాష్ట్ర రాజకీయాలకు పెద్ద కుదుపు!!

అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కాకముందే

కాంగ్రెస్‌కు కౌంట్‌డౌన్ స్టార్ట్!

ఎర్రటి ఎండలు, సర్కారు అడ్డంకులు లెక్క చేయకుండా అంచనాలను మించి ఎక్కడెక్కడినుంచో తరలివచ్చిన ప్రజలు. ఇపుడేం ఉద్యమాలు లేవు. ఎన్నికలు కూడా లేవు... బీఆర్ఎస్ అధికారంలో కూడా లేదు.. అయినా ఉరిమే ఉత్సాహం. ఏదో జాతరకు తరలివచ్చినట్టు.. సభకు వెళ్లడం తమ బాధ్యత అన్నట్టు వచ్చిన ప్రజలు. ఎపుడో ఉద్యమకాలంలో చూసిన ఊపు. అప్పటి గులాబీ సభల్లో కనిపించిన ఉత్సాహం ఎల్కతుర్తిలో మళ్లీ ఆవిష్కృతమైంది. బీఆర్ఎస్ పనై పోయింది అని కాకిగోల చేసిన గొంతులు ఇప్పుడు మాటలు దొరక్క నీళ్లు నమలాల్సిన పరిస్థితి. పేరుకు పార్టీ రజతోత్సవ సభ కావచ్చు కానీ.. వచ్చిన ప్రజలకు ఇది తెలంగాణ సభ. తెలంగాణ కోసం జరుగుతున్న సభ.

ఎక్కడున్న తెలంగాణ ఎక్కడికి పోయింది!

పదేండ్ల పాలనలో అద్భుతాలు చేసి చూపినం
ఇప్పుడు అన్ని రంగాలూ నాశనమైపోయినయ్
నా కండ్లముందే ఇదంతా జరుగుతదనుకోలే
నా మనసుకు ఎంతో బాధైతుంది.. దుఃఖమైతుంది
మన తెలంగాణ మళ్లీ విజయం సాధించాలె
ప్రతి ఒక్కరి ముఖంలో చిరునవ్వులు చిందాలె
ఎక్కడ పోగొట్టుకున్నమో అక్కడనే వెతకాలె
బీఆర్ఎస్ రజతోత్సవ సభావేదికపై కేసీఆర్ ఆవేదన
తెలంగాణ ప్రజల కష్టాలపై గద్గదమై తొణికిన స్వరం

కాంగ్రెస్‌కున్నది రెండున్నరేండ్లే
వచ్చేది బీఆర్ఎస్ సర్కారే

- దాన్ని ఎవరూ ఆపలేరు.. ఆపడం ఎవరి తరమూ కాదు
- ఇక నేనే బయల్దేరుత.. అన్ని లెక్కలు తీస్త: కేసీఆర్

ఎంత మంచిగుండె తెలంగాణ.. బొందలపడేసిండ్రు.. నా కండ్ల ముందే ఇట్లయితదనుకోలే.. దేశంలో నంబర్ వన్ స్థానంలో నిలబెట్టిన తెలంగాణను ఇప్పుడు 14, 15వ స్థానంలోకి పడేసిండ్రు. నా కండ్ల ముందు గిట్ల జరుగుతది.. గింత మాయిలమే అయితది.. ఇంత మోసం చేస్తరని అనుకోలే. ఇయ్యాల చాలా బాధ కలుగుతున్నది. చాలా దుఃఖం కలుగుతున్నది. ఇంకా ముందుకు పోవాల్సిన తెలంగాణ వెనకకు పోతున్నది. దీనికి కారణం ఎవరు..? ఈ కాంగ్రెస్ దుర్మార్గులు కాదా? వాళ్లను నిలబెట్టి అడగాల్సిన అవసరం ప్రజలకు లేదా? అడగాలె!
-కేసీఆర్



సోమవారం
MONDAY
28.4.2025

నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక
NAMASTE TELANGANA

తెలంగాణకు విలన్ కాంగ్రెస్



ఆపరేషన్ కగార్ ఆపాల్సిందే

కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో ఛత్తీస్‌గఢ్‌లో యువకులను, గిరిజనులను ఊచకోత కోస్తున్నది. అది ధర్మం కాదు. నక్సలైట్లు ప్రతిపాదన పెడుతున్నరు. మేము ప్రభుత్వం దగ్గరికొచ్చి చర్చలు చేయడానికి సిద్ధంగా ఉన్నమని అంటున్నరు. నేను కేంద్రాన్ని కోరుతున్నా. బలం ఉందికదా అని చంపుకుంట పోవడు కాదు. అది ప్రజాస్వామ్యం కాదు. ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపేయండి. నక్సలైట్లను పిలిచి చర్చలు జరపండి. వాళ్లు ఏమి మాట్లాడుతరో చూడండి. అదిగూడ నల్లనా తెల్లనా దేశం ముందటికి రానీయండి. అట్లకాదు, మొత్తం నరికి పారేస్తం, కోసి పారేస్తం అంటే ఎలా? మిలట్రీ మీదగ్గర ఉన్నది కాబట్టి కొడతరు. కానీ అది ప్రజాస్వామ్యం అనిపించుకోదు. అది ధర్మం కాదు. -కేసీఆర్

- తెలంగాణను బలవంతంగా ఆంధ్రాలో కలిపింది నెహ్రూ
- 1969లో 400 మందిని కాల్చిచంపింది ఇందిర సర్కారు
- బీఆర్‌ఎస్‌తో పొత్తుపెట్టుకొని 14 ఏండ్లు ఏడిపించిండ్రు
- తెలంగాణ కోసం పదవులు త్యాగం చేసింది బీఆర్‌ఎస్ బిడ్డలు
- పదవుల కోసం పెదవులు మూసుకున్నది కాంగ్రెస్ నాయకులు
- వరుసపెట్టి గోల్‌మాల్ దింపుట్ల కాంగ్రెస్‌ను మించినోడు లేడు
- అధికారంలోకి రావడానికి ఎన్ని మాయమాటలు చెప్పిండ్రు
- ఉన్న గాంధీలు, లేని గాంధీలు దిగివడి ఊర్లపొంటి తిరిగిండ్రు
- హామీలే కాదు.. బుక్కులిచ్చి, బాండ్ పేపర్లు రాసిచ్చిండ్రు
- తెలంగాణల ఎందరు దేవుళ్లున్నరో అందరి మీద ఒట్లు పెట్టిండ్రు
- ఇప్పుడెవడూ నమ్ముతలేడు.. అప్పు పుడుతలేదని మాటలు
- ఇంత మోసం.. ఇంత దగానా? రాష్ట్రాన్ని నాశనం చేసిండ్రు
- ఎంత మంచిగున్న తెలంగాణను బొందల పడగొట్టిండ్రు
- యాడాదిల గింత గల్లంతా.. కేసీఆర్ పక్కకు పోంగనే ఆగమా?
- ఈ కాంగ్రెసోళ్లకు ఏం మాయరోగమచ్చె? ఏం బీమారొచ్చె?
- చెరువుల పూడికతీసిన బుల్డోజర్లు నేడు ఇండ్లు కూలుస్తున్నయ్
- ముందుకు పోవాల్సిన తెలంగాణ ఎన్కకు పోతాంది
- యూనివర్సిటీల భూమి అమ్ముతరా?.. విచక్షణ ఉండొద్దా?
- మేం ప్రభుత్వాన్ని కూల్చం.. ప్రజలే మీ ఈపులు సాప్ జేస్తరు
- పోలీస్ మిత్రులారా మీకెందుకు దునుకులాట?
- మీ డైరీలల్ల రాసి పెట్టుకోండ్రి.. మేమే వస్తున్నం..జాగ్రత్త!

పద్మాక్షి గుట్టల్లో ప్రతిధ్వనించిన
పర్జన్యశంఖారావమా!
వేయిస్తంభాలలో మార్మోగిన
ఢమరుక నాద విన్యాసమా!
రుద్రేశ్వరుడి శివనర్తనమా..
భద్రకాళి రౌద్రతాండవమా!
కాకతీయుల కోటలో
ధరాకంపిత జన జయధ్వానమా!
అది కేసీఆర్ స్వరమా
తెలంగాణ యుద్ధారావమా!

ఇపుడేం ఉద్యమాలు లేవు. ఎన్నికలు కూడా లేవు... బీఆర్‌ఎస్ అధికారంలోకూడా లేదు.. అయినా ఉరిమే ఉత్సాహం. ఏదో జాతరకు తరలివచ్చినట్టు..

నేల ఈనిందా? ఆకాశం విరిగిపడిందా?
జనసముద్రం ఉప్పొంగిందా?
తెలంగాణ తనే తరలివచ్చిందా?
ఏమా జనం? ఓరుగల్లు నిండా
ఎక్కడిదీ ప్రజానీకం

ఓరుగల్లు జనసముద్రపు హోరుగల్లు అయ్యింది. దారులన్నీ ప్రజాప్రవాహాలయ్యాయి. ఎల్కతుర్తిలో రజతోత్సవ సభ. ప్రకంప తీవ్రతను కొలిచేందుకు ఏ రిక్టర్ స్కేళ్లూ పనికిరాలే. కనుచూపు మేర జనసముద్రమే కనిపించింది. కేసీఆర్ కోసం కోట్లాది తెలంగాణ గుండెలు ఎలా ఎదురుచూస్తాయో మరోసారి స్పష్టమైంది. సభావేదిక ముందు కూర్చున్న లక్షల మందే కాదు.. టీవీలముందు ఆసీనులై చూసిన కోట్ల కన్నులు కూడా 'జై కేసీఆర్' అని నినదించాయి

అణచివేతల మధ్య, ఆశల తుంచివేతల మధ్య.. ఈ నేల కేసీఆర్ వైపే చూసింది. నిర్బంధ కాలాల్లోనూ కేసీఆర్ అనే నమ్మిక కోసమే తపించింది. అందుకే రజతోత్సవ ప్రాంగణం వద్ద కేసీఆర్ హెలికాప్టర్ దిగుతుంటే.. ప్రజలు పరుగులుతీశారు. చేతులూపుతూ నినాదాలు చేశారు. కేసీఆర్ మాట్లాడుతుంటే చప్పట్లు కొట్టి మరీ గంతులేశారు. తెలంగాణ దుస్థితిని చెప్పి ఆయన గొంతు గద్గదమైతే.. వారంతా వ్యాకులపడ్డారు. ఆయన మళ్లా పోరాడుదామని పిలుపునిస్తే, జంగ్ సైరన్ మోగిస్తే.. సభలో ఉన్న పది లక్షలకు పైగా జనం పిడికిలెత్తి సై అన్నారు. ఇది కదా ఉద్యమ పార్టీ 25 ఏండ్ల భావోద్వేగపు ప్రయాణానికి సిల్‌సిలా! ఇది కదా మరో మిలియన్ మార్చ్!

> ఇది గులాబీ పార్టీకి పెద్ద మలుపు!
>
> రాష్ట్ర రాజకీయాలకు పెద్ద కుదుపు!!
>
> అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కాకముందే
>
> కాంగ్రెస్‌కు కౌంట్‌డౌన్ స్టార్ట్!

ఎర్రటి ఎండలు, సర్కారు అడ్డంకులు లెక్క చేయకుండా అంచనాలను మించి ఎక్కడెక్కడినుంచో తరలివచ్చిన ప్రజలు. ఇపుడేం ఉద్యమాలు లేవు. ఎన్నికలు కూడా లేవు... బీఆర్‌ఎస్ అధికారంలో కూడా లేదు.. అయినా ఉరిమే ఉత్సాహం. ఏదో జాతరకు తరలివచ్చినట్టు.. సభకు వెళ్లడం తమ బాధ్యత అన్నట్టు వచ్చిన ప్రజలు. ఎపుడో ఉద్యమకాలంలో చూసిన ఊపు. అప్పటి గులాబీ సభల్లో కనిపించిన ఉత్సాహం ఎల్కతుర్తిలో మళ్లీ ఆవిష్కృతమైంది. బీఆర్‌ఎస్ పనై పోయింది అని కాకిగోల చేసిన గొంతులు ఇప్పుడు మాటలు దొరక్క నీళ్లు నమలాల్సిన పరిస్థితి. పేరుకు పార్టీ రజతోత్సవ సభ కావచ్చు కానీ.. వచ్చిన ప్రజలకు ఇది తెలంగాణ సభ. తెలంగాణ కోసం జరుగుతున్న సభ.

ఎక్కడున్న తెలంగాణ ఎక్కడికి పోయింది!

- పదేండ్ల పాలనలో అద్భుతాలు చేసి చూపినం
- ఇప్పుడు అన్ని రంగాలూ నాశనమైపోయినయ్
- నా కండ్లముందే ఇదంతా జరుగుతదనుకోలే
- నా మనసుకు ఎంతో బాధైతుంది.. దుఃఖమైతుంది
- మన తెలంగాణ మళ్లీ విజయం సాధించాలె
- ప్రతి ఒక్కరి ముఖంలో చిరునవ్వులు చిందాలె
- ఎక్కడ పోగొట్టుకున్నమో అక్కడనే వెతకాలె
- బీఆర్‌ఎస్ రజతోత్సవ సభావేదికపై కేసీఆర్ ఆవేదన
- తెలంగాణ ప్రజల కష్టాలపై గద్గదమై తొణికిన స్వరం

కాంగ్రెస్‌కున్నది రెండున్నరేండ్లే
వచ్చేది బీఆర్‌ఎస్ సర్కారే

- దాన్ని ఎవరూ ఆపలేరు.. ఆపడం ఎవరి తరమూ కాదు
- ఇక నేనే బయల్దేరుత.. అన్ని లెక్కలు తీస్త: కేసీఆర్

ఎంత మంచిగుండె తెలంగాణ.. బొందలపడేసిండ్రు.. నా కండ్ల ముందే ఇట్లయితదనుకోలే.. దేశంలో నంబర్ వన్ స్థానంలో నిలబెట్టిన తెలంగాణను ఇప్పుడు 14, 15వ స్థానంలోకి పడేసిండ్రు. నా కండ్ల ముందు గిట్ల జరుగుతది.. గింత మాయిలమే అయితది.. ఇంత మోసం చేస్తరని అనుకోలే. ఇయ్యాల చాలా బాధ కలుగుతున్నది. చాలా దుఃఖం కలుగుతున్నది. ఇంకా ముందుకు పోవాల్సిన తెలంగాణ వెనకకు పోతున్నది. దీనికి కారణం ఎవరు..? ఈ కాంగ్రెస్ దుర్మార్గులు కాదా? వాళ్లను నిలబెట్టి అడగాల్సిన అవసరం ప్రజలకు లేదా? అడగాలె!

-కేసీఆర్



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ సభ వేదికపై నుంచి అశేష జనవాహినిని ఉద్దేశించి ప్రసంగిస్తున్న పార్టీ అధినేత కే చంద్రశేఖర్‌రావు

తెలంగాణకు విలన్ కాంగ్రెస్

ఆంధ్రతో విలీనం చేసి ఆగం చేసింది నెహ్రూ • ఉద్యమ బిడ్డలను కాల్చి చంపింది ఇందిర • పొత్తుపెట్టుకుని 14ఏండ్లు ఏడ్పించింది కాంగ్రెస్: కేసీఆర్

- **గులాబీ జెండాతోనే స్వరాష్ట్ర కల సాకారం**
- **పదేండ్ల పాలనలో అద్భుతాలు చేసి చూపినం**
- **రైతులను కండ్లలో పెట్టుకుని చూసుకున్నం**
- **రజతోత్సవ సభలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్**

హైదరాబాద్, ఏప్రిల్27 (నమస్తే తెలంగాణ): ''60ఏండ్ల సమైక్య పాలనలో తెలంగాణకు ఎంత గోస.. ఎంత దుఃఖం. గోదావరి, కృష్ణ నీళ్లు తట్టకుండా తరలిపోతే, తల్లి చనుబాలకు నోచని బిడ్డల్లాగా తెలంగాణ ప్రజలు రోదించారు. అర్ధరాత్రి కరెంటు పెట్టబోయి పాములు కుట్టి, తేళ్లు కుట్టి అనాథల్లా రైతులు చనిపోయారు. అయినా ఆ నాడు ఇక్కడి కాంగ్రెస్, టీడీపీ నాయకులు పదవుల కోసం పెదవులు మూసుకున్నరు తప్ప ఏనాడూ కొట్లాడలేదు. ఏనాడూ తెలంగాణ సోయిని ప్రదర్శించలేదు. అనాడైనా, ఈనాడైనా, ఏనాడైనా తెలంగాణకు నంబర్‌వన్ విలన్ కాంగ్రెస్సే'' అని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ నిప్పులు చెరిగారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పార్టీ ప్రజాప్రతినిధులు, లక్షలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు, సైకిళ్ల మీద, ఎడ్ల బండ్ల మీద, పాదయాత్రగా అనేక ప్రాంతాల నుంచి తరలివచ్చిన వారందరికీ తెలంగాణ రజతోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

> **ఆ నాడు కొండా లక్ష్మణ్‌బాపూజీ ఆశ్రయమిస్తే 2001 ఏప్రిల్ 27న జలదృశ్యంలో బీఆర్ఎస్ ఆవిర్భావం తెలంగాణ చరిత్రనే మలుపుతిప్పిన మహోజ్వల ఘట్టం. పదవుల కోసమో, మతం కోసమో, వ్యక్తుల కోసమో పుట్టలేదు. తెలంగాణ సాధన కోసం, పదవీ త్యాగాలతోనే పుట్టింది గులాబీ జెండా. అది ఫలించి సొంతరాష్ట్రం కల కూడా నెరవేరింది.**
>
> **-కేసీఆర్**

తెలంగాణ కోసమే పుట్టింది గులాబీ జెండా

రజతోత్సవ సభలో కేసీఆర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నాటి పరిస్థితులను వివరించారు. ''శ్రీరామ చంద్రుడు రావణ సంహారం చేసి, లంకను గెలిచి అయోధ్యకు తిరిగి రావాలనే ఆలోచనలో ఉన్నప్పుడు లక్ష్మణుడు సహా ఆయన వెంట ఉన్న చాలామంది పెద్దలు లంక చాలా అద్భుతంగా ఉంది. అయోధ్యకు ఎందుకు, ఇక్కడి నుంచే పరిపాలన చేద్దామని అంటరు. కానీ శ్రీరామచంద్రుడు మాత్రం 'జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపీ గరీయసి' అని కన్నతల్లిని, జన్మభూమిని మించిన స్వర్గం ఏమీ ఉండదు అని చెప్పి అయోధ్యకే తరలిపోదామంటూ తిరిగి వచ్చారు. అదే స్ఫూర్తితో చాలా గందరగోళ స్థితిలో, దిక్కుతోచని స్థితిలో, ఆత్మార్పణకు ఆలవాలమైన, వలసలకు నిలయమైన, వలసవాదుల విషకౌగిలిలో చిక్కి నలిగిపోతున్న తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు తేవాలని, స్వరాష్ట్రాన్ని సాధించాలని చెప్పి నేను ఒక్కడిగా బయలుదేరాను. తెలంగాణ ఉద్యమానికి శ్రీకారం చుట్టాం. అలా 25 ఏండ్ల క్రితం ఎగిరిన జెండా గులాబీ జెండా. చాలా మంది జెండాను అవమానించారు. ఎన్నో మాటలన్నరు. వెటకారం చేసింద్రు. అవహేళన చేసింద్రు. మఖలో పుట్టింది పుబ్బలో పోతుందన్నరు. కానీ గులాబీ జెండా అందరి సహకారంతో, అనేక మంది త్యాగాలతో, వందలాది బలిదానాలు చేయడంతో, అనేక ఉద్యమాలతో యావత్ తెలంగాణ తెలంగాణనే ఒక అద్భుతమైన ఉద్యమమై ఎగసి పడింది. తెలంగాణ యావత్ ఒక పక్కన నిల్చుని బరిగీసి నిలబడ్డది. తద్వారా మన లక్ష్యం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నం. ప్రజలు దీవిస్తే పదేండ్ల పాటు అద్భుతమైన తెలంగాణను తయారు చేసి, అందరూ ఆశ్చర్యపోయే విధంగా తెలంగాణను నిర్మాణం చేసుకున్నం. ఆ విధంగా 25 ఏండ్ల చరిత్రను ఈ వరంగల్ గడ్డ మీద జరుపుకొంటున్నం. చాలామంది చాలా రకాలుగా ప్రయత్నాలు చేశారు. ఇప్పుడు కూడా బ్రహ్మాండమైన ప్రయత్నాలు చేస్తున్నరు. ఒక్కటే మాట చెబుతున్న. వరంగల్ గడ్డకు ప్రత్యేకత ఉన్నది. రాణిరుద్రమ ఏలిన వీరగడ్డ. సమ్మక్క సారక్కల పోరుగడ్డ. బమ్మెర పోతన కవితా మాధుర్యం పండించిన జీవగడ్డ. వరంగల్ నేలకు నేను వందనం చేస్తున్న. అమరవీరులకు శిరస్సు వంచి నివాళులు అర్పించి చెప్తున్న. 1969లో మొదలైన తెలంగాణ నినాదానికి జీవం పోసింది గులాబీ జెండా. ప్రజలు పరిపాలన అప్పగిస్తే విధ్వంసం నుంచి వికాస పథంలో నడిపించింది తెలంగాణ. ఈ నాటికి 25 ఏండ్లు నిండుతున్నాయి. అనాడు కొండా లక్ష్మణ్‌బాపూజీ ఆశ్రయమిస్తే 2001 ఏప్రిల్ 27న జలదృశ్యంలో బీఆర్ఎస్ ఆవిర్భావం తెలంగాణ చరిత్రనే మలుపుతిప్పిన మహోజ్వల ఘట్టం. పదవుల కోసమో, మతం కోసమో, వ్యక్తుల కోసమో పుట్టలేదు. తెలంగాణ సాధన కోసం, పదవీ త్యాగాలతోనే పుట్టింది గులాబీ జెండా. అది ఫలించి సొంతరాష్ట్రం కల కూడా నెరవేరింది. అనాడు అలముకున్న చీకటిని పారదోలడానికి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి పుట్టింది. ఉద్యమం నుంచి వెనక్కి మళ్లితే, ఉద్యమ జెండాను దించితే నన్ను రాళ్లతో కొట్టి చంపండి అని చెప్పిన. ఆ తరువాత స్థానిక ఎన్నికల్లో, సిద్దిపేట ఉప ఎన్నికలో ప్రజలు ప్రాణం పోసి ఊపిరిలు ఊదితే ముందుకు పురోగమించిన విషయం మనకు తెలుసు.



రైతులను కండ్లలో పెట్టుకుని చూసుకున్నం..

రైతు కష్టమేందో నాకు తెలుసు. నేను స్వయంగా రైతును. అందుకు రైతాంగాన్ని కండ్లలో పెట్టుకుని చూసుకున్న. దేశంలో షేర్షాసూరి అనే రాజు ఉండే. ఆయన కాలంలోనే రెవెన్యూ సంస్కరణలు తీసుకొచ్చారు. చరిత్ర పొడుగూతా చూస్తే స్వతంత్ర భారతం వరకు ప్రజాస్వామ్య ప్రభుత్వాలు కూడా రైతుల దగ్గర రకరకాల శిస్తులు వసూలు చేశాయి. నీటి తీరువాలు వసూలు చేశాయి. రైతులను ఎవరూ ఆదుకోలె. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా, ఎవరూ అడగకున్నా, ఎన్నికల్లో చెప్పకున్నా నాకు నేనుగా ఆలోచించి రైతుబంధు పథకాన్ని తెచ్చి అమలు చేసినం. రైతాంగానికి కరెంటు ఇచ్చినం. తెలంగాణ వస్తే కారు చీకట్లయితయ్, కరెంటే రాదు, పంటలే పండియ్యరాదు అని వలసవాద ముఖ్యమంత్రులు చెప్తే వాళ్ల నోళ్లు మూయించేలా, ట్రాన్స్‌పార్మర్, మోటర్ కాలనటువంటి నాణ్యమైన కరెంటును 24 గంటలు సప్లయ్ చేసినం. రైతులు ఇంట్ల కూర్చుంటే పొలాల కాడ బోర్లు దుంకినయ్. రైతులు చనిపోతే పట్టించుకున్న నాథుడు లేడు. అదే బీఆర్ఎస్ వచ్చిన తరువాత రైతు బీమా తెచ్చి 8 రోజుల్లోనే రైతుబీమా అందేలా చర్యలు తీసుకున్నం. చినుకులు పడుతుంటే.. చకా చకా వచ్చి బ్యాంకుల్లో డబ్బులు పడి సెల్‌ఫోన్లు మోగుతుండె, ఆ విధంగా కడుపుల చల్ల కదలకుండా రైతాంగానికి రైతుబంధు అమలు చేసుకున్నం. రకరకాల వ్యక్తులు రకరకాల మాటలు అన్నరు. జై జవాన్.. జై కిసాన్ అన్నరు తప్ప ఎవరూ పట్టించుకోలె. వందల కోట్లు నష్టమొచ్చినా ధాన్యం కొన్నం. వడ్లు కొంటే వెంటనే ఖాతాల్లో డబ్బులు వేసిన. అవన్నీ యావత్ తెలంగాణ ప్రజానీకానికి తెలుసు. ఎన్నోరకాల బాధలు, 7,500 కేంద్రాలు పెట్టి ధాన్యం ఎట్ల తీసుకున్నమో అందరికీ తెలుసు'' అని కేసీఆర్ వివరించారు.

> **చంద్రబాబునాయుడు ఆ నాడు ముఖ్యమంత్రిగా ఉండి హైదరాబాద్ నడిబొడ్డున అసెంబ్లీలో తెలంగాణ పదాన్ని నిషేధించారు. తెలంగాణ అనవద్దని, స్పీకర్ ద్వారా రూలింగ్ ఇచ్చారు. ఇదే జిల్లాకు చెందిన ప్రణయ్‌భాస్కర్ ఆ రోజు ఎమ్మెల్యేగా, శాసనసభలో తెలంగాణ అంటే అది నేరమైనదిగా పరిగణించి నిషేధించే ప్రయత్నం చేశాడు. అనాడైనా.. ఏనాడైనా, ఈ నాడైనా తెలంగాణకు నంబర్ వన్ విలన్ కాంగ్రెస్ పార్టీనే.**
>
> **-కేసీఆర్**

> **చరిత్ర పొడుగుతా చూస్తే స్వతంత్ర భారతం వరకు ప్రజాస్వామ్య ప్రభుత్వాలు కూడా రైతుల దగ్గర రకరకాల శిస్తులు వసూలు చేశాయి. నీటి తీరువాలు వసూలు చేశాయి. రైతులను ఎవరూ ఆదుకోలె. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా, ఎవరూ అడగకున్నా, ఎన్నికల్లో చెప్పకున్నా నాకు నేనుగా ఆలోచించి రైతుబంధు పథకాన్ని తెచ్చి అమలు చేసినం.**
>
> **-కేసీఆర్**

'తెలంగాణ' పదాన్ని నిషేధించిన బాబు

తెలంగాణ కోసం అవసరమైన ప్రతి సందర్భంలో పదవులు త్యాగం చేసినవాళ్లు బీఆర్ఎస్ బిడ్డలు. కానీ పదవుల కోసం తెలంగాణను ఆగం చేసినవాళ్లు ఆనాటి కాంగ్రెస్ నాయకులు. చంద్రబాబునాయుడు ఆనాడు ముఖ్యమంత్రిగా ఉండి హైదరాబాద్ నడిబొడ్డున అసెంబ్లీలో తెలంగాణ పదాన్ని నిషేధించారు. తెలంగాణ అనవద్దని, స్పీకర్ ద్వారా రూలింగ్ ఇచ్చారు. ఇదే జిల్లాకు చెందిన ప్రణయ్‌భాస్కర్ ఆ రోజు ఎమ్మెల్యేగా, శాసనసభలో తెలంగాణ అంటే అది నేరమైనదిగా పరిగణించి నిషేధించే ప్రయత్నం చేశాడు. ఆనాడైనా.. ఏనాడైనా, ఈ నాడైనా తెలంగాణకు నంబర్‌వన్ విలన్ కాంగ్రెస్ పార్టీనే. అందరికీ ఆ విషయం తెలుసు. తెలంగాణ హైదరాబాద్ స్టేట్ పేరిట ఉన్ననాడు ప్రజలు వద్దన్నా జవహర్‌లాల్ నెహ్రూ బలవంతంగా తెలంగాణను ఆంధ్రతో కలిపారు. 1969లో ఉద్యమంలో ఇందిరా గాంధీ ప్రభుత్వం 400 మంది తెలంగాణ బిడ్డలను కాల్చి చంపింది. మళ్లీ 2001 నుంచి మనం ఉద్యమిస్తే మన బలాన్ని, ఊపును చూసి పొత్తు పెట్టుకుని, తెలంగాణ ఇస్తమని నమ్మబలికి ఎగ్గొట్టే ప్రయత్నం చేశారు. 14 ఏండ్లు ఏడిపించారు. వాళ్ల మోసాన్ని తెల్లగొట్టడానికి నేను, జయశంకర్ సార్ కలిసి 36 పార్టీలతోని సమ్మతి లేఖలు తెచ్చాం. దేశ రాజకీయ వ్యవస్థను మొత్తాన్ని ఒప్పించాం. కాంగ్రెస్ మెడలను వంచినాం. అప్పటికీ ముందుకు రాకపోతే కేంద్ర మంత్రి, మంత్రులు రాజీనామాలు చేసి మళ్లీ ఉద్యమ జెండాను పట్టుకున్నాం. ఆ తరువాత కూడా రాకపోతే ప్రాణాలకు తెగించి, ఆమరణ దీక్షకు పూనుకున్న సంగతి కూడా అందరికీ తెలుసు. ఆ సందర్భంలో భయపడ్డ కాంగ్రెస్, పార్లమెంట్‌లో ప్రతిపక్షాలన్నీ గొంతు పట్టుకుంటే అప్పుడు దిగివచ్చి తెలంగాణ ప్రకటన చేసింది. మళ్లీ ఆ ప్రకటనను వెనక్కి తీసుకుంది. ఆ తరువాత సకల జనుల సమ్మె, సాగరహారాలు, వంటావార్పు అనేక రూపాల్లో ఉద్యమించి పోరాటం చేశాం. మళ్లా మూడేండ్ల తరువాత రాజకీయ అవసరమేర్పడి వాళ్లకు ఇష్టం లేకపోయినా తెలంగాణ ఇచ్చారు.

పదేండ్లలో అద్భుతాలు చేసి చూపినం

ప్రజలు మనకు అధికారం ఇచ్చారు. అనుభవించడానికి తీసుకోలె. బాధ్యతగా తీసుకున్నం. బ్రహ్మాండంగా పనిచేశాం. రాష్ట్రాన్ని మన చేతిల పెడితే ఎక్కడికో తీసుకుపోయాం. అనేక రంగాల్లో అనేక అవార్డులు. అద్భుతమైన పనులు చేసి చూపినం. తెలంగాణ అంటే ఒకప్పుడు వెనకబడిన ప్రాంతం. ఎగతాళి చేయబడిన ప్రాంతం. పనికిమాలిన ప్రాంతం. కానీ తలసరి ఆదాయాన్ని 97వేల నుంచి 3.5 లక్షలకు పెంచుకున్నం. జీఎస్‌డీపీలో దేశంలోనే నంబర్ వన్‌గా నిలిపినం. పెండింగ్ ప్రాజెక్టులైన కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, ఎల్లంపల్లి, మిడ్‌మానేరు ఆగమేఘాల మీద పనిచేసి పూర్తిచేసినం. ఒక్క పాలమూరు జిల్లాలోనే 10 లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చుకున్నం. బ్రహ్మాండమైన ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేసుకున్నం. 3.5 లక్షల టన్నుల వడ్లు పండించుకునే స్థాయికి తెలంగాణను తీసుకుపోయినం. వరంగల్ గడ్డ కోసం పెండింగ్‌లో ఉన్న దేవాదులను పూర్తి చేసి నీళ్లు తెచ్చుకున్నం. మూడేండ్లలో కాళేశ్వరం కట్టుకున్నం. వాగులపై చెక్‌డ్యామ్‌లు కట్టుకున్నం. మిషన్‌కాకతీయ పేరు మీద చెరువుల పూడికలు తీసుకున్నం. అద్భుతమైన తెలంగాణను తయారు చేసుకున్నం. పడావు భూములను పంట పొలాలుగా మార్చుకున్నం. అనాడు బీఆర్ఎస్ పాలనలో చెరువుల నిండా జలరాసులు.. కల్లాల నిండా ధాన్య రాసులు. పంజాబ్‌ను తలదన్నే పంటలు పండించిన విషయం కూడా అందరికీ తెలుసు.


> **తెలంగాణ హైదరాబాద్ స్టేట్ పేరిట ఉన్ననాడు ప్రజలు వద్దన్నా జవహర్‌లాల్ నెహ్రూ బలవంతంగా తెలంగాణను ఆంధ్రతో కలిపారు. 1969లో ఉద్యమంలో ఇందిరాగాంధీ ప్రభుత్వం 400 మంది తెలంగాణ బిడ్డలను కాల్చి చంపింది. మళ్లీ 2001 నుంచి మనం ఉద్యమిస్తే మన బలాన్ని, ఊపును చూసి పొత్తు పెట్టుకుని, తెలంగాణ ఇస్తమని నమ్మబలికి ఎగ్గొట్టే ప్రయత్నం చేశారు. 14 ఏండ్లు ఏడిపించారు.**
>
> **-కేసీఆర్**



ఎల్కతుర్తిలోని రజతోత్సవ సభా వేదికపై తెలంగాణ తల్లికి అభివాదం చేస్తున్న కేసీఆర్



అమరవీరుల స్థూపానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావు



ఎర్రవల్లిలోని తన నివాసం నుంచి ఎల్కతుర్తి సభకు బయలుదేరుతున్న పార్టీ అధినేత కేసీఆర్‌కు దట్టీ కడుతున్న స్నేహితుడు జహంగీర్. చిత్రంలో సంతోష్‌కుమార్

కాంగ్రెస్ సర్కార్ ఫెయిల్

సంచులు నింపుడు.. మోసుడులో పాస్ • రాష్ట్రానికి కేంద్రం రూ.11 కూడా ఇయ్యలే

ఉల్టా ఏడు మండలాలు గుంజుకున్నరు • ఎల్కతుర్తి సభలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 27(నమస్తే తెలంగాణ): నయవంచక కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో ఫెయిలైందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మండిపడ్డారు. రాజ్యం నడప చేతగాక ఆర్థికంగా దివాలా తీయించి ఆగమాగం చేస్తున్నారని విమర్శించారు. ఎల్కతుర్తి రజతోత్సవ సభలో కేసీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కారుపై నిప్పులు చెరిగారు. రాజ్యం నడప చేతగాక ఎల్లెంకెల పడి, రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించి, పిచ్చి పనులన్నీ చేసి అడ్డం పొడుగు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. సంక్షేమంలో,మంచినీళ్లు అందించడంలో, పొలాలకు సాగు నీళ్లు అందించడంలో, కరెంట్ సరఫరాలో, రైతు బంధు ఇవ్వడంలో, విత్తనాలు, ఎరువుల సరఫరాలో, ధాన్యం కొనుగోళ్లలో, పల్లెలు, పట్టణాల అభివృద్ధిలో, భూముల ధరలు పెంచడంలో ఫెయిల్ అయిందని దుయ్యబట్టారు. ఎటు పడితే అటు ఒర్రుడు, దేవుళ్లపై ఒట్లు పెట్టుడు. అబద్ధపు వాగ్దానం చేసుడు. 20–30 శాతం కమీషన్లు తీసుకునుడు. సంచులు నింపుడు, సంచులు మోసుడులో పాసైందని విమర్శించారు. తన మాటలు నిజమే అయితే చేతులు లేపాలని ప్రజలను కోరారు. కేసీఆర్ మాటలకు సభలోని జనాల నుంచి భారీ స్పందన వచ్చింది. సభలో ఉన్న ప్రజలంతా ఒక్కసారిగా చేతులు పైకెత్తి ఈ ప్రభుత్వం అన్నిట్లో ఫెయిలైందని ముక్తకంఠంతో చెప్పారు. ఆ తర్వాత కేసీఆర్ మాట్లాడుతూ '20శాతం, 30శాతం కమీషన్లని నేను అంటలేను. స్వయంగా 200 మంది కాంట్రాక్టర్లు ఆర్థిక మంత్రి చాంబర్‌కు వెళ్లి అక్కడ లొల్లి పెట్టి 'మమ్మల్ని 20శాతం, 30శాతం కమీషన్లు అడుగుతున్నరు. ఇదేం అన్యాయం' అని సెక్రటేరియట్‌లో చెప్పిన మాట చెబుతున్నా. మాజీ సర్పంచులు మా బిల్లులు ఇవ్వండంటే వాళ్ల బిల్లులు ఇవ్వకుండా గోస పుచ్చుకుంటున్నరు' అని కేసీఆర్ పేర్కొన్నారు.

బీజేపీ 11రూపాయలు కూడా ఇయ్యలే

కేంద్రంలోని బీజేపీ సర్కారు తెలంగాణ పట్ల తీవ్ర వివక్ష ప్రదర్శిస్తున్నదని కేసీఆర్ మండిపడ్డారు. 11 ఏండ్ల బీజేపీ పాలనలో రాష్ట్రానికి 11 రూపాయలైనా ఇచ్చారా అని ప్రశ్నించారు. శూన్య హస్తాలు తప్ప ఏమీ ఇయ్యలే. దేశంలో 157 మెడికల్ కాలేజీలు పెడితే ఒక్కటైనా తెలంగాణకు ఇచ్చిన్రా? ఒక్క ప్రాజెక్టుకన్నా జాతీయ హోదా ఇచ్చిన్రా? కాంగ్రెసోడు ఇట్లుంటే.. బీజేపోడు అట్ల. ఏమీ లేదు. ఉల్టా మనయే ఖమ్మంలో ఏడు మండలాలు గుంజుకున్నరు. సీలేరు ప్రాజెక్టు గుంజుకున్నరు. నరేంద్రమోదీ ఏం మాట్లాడుతడు. తెలంగాణ వచ్చిందిరా అని మనం సంతోషపడితే, తల్లిని చంపి బిడ్డని బతికిచ్చిన్రు అంటడు. ఇలా ఒక్కసారి కాదు. కాబట్టి అదిగూడ (బీజేపీ) మనకి పనికొచ్చేదికాదు.



ఎల్కతుర్తిలోని సభా ప్రాంగణం వద్ద హెలికాప్టర్ దిగుతూ పార్టీ శ్రేణులు, ప్రజలకు అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్



పహల్గాం మృతులకు బీఆర్ఎస్ సంతాపం

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ సభా వేదికపై మౌనం పాటించి పహల్గాం మృతులకు నివాళులర్పిస్తున్న పార్టీ అధినేత కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, గంగుల కమలాకర్, జగదీశ్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్, కొప్పుల ఈశ్వర్, సత్యవతి, నిరంజన్‌రెడ్డి, మండలిలో ప్రతిపక్షనేత మధుసూదనాచారి, ఎంపీ సురేశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, పార్టీ నేతలు కెప్టెన్ లక్ష్మీకాంతారావు, బండా ప్రకాశ్, వినోద్‌కుమార్, పొన్నాల లక్ష్మయ్య, మాజీ ఎంపీ కవిత తదితరులు

ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

- కగార్ పేరుతో గిరిజనుల ఊచకోత తగదు
- ప్రభుత్వంతో చర్చలకు సిద్ధంగా నక్సలైట్లు
- మిలట్రీ చేతిలో ఉందని నరికి పారేస్తమంటే ఎలా?
- ఎల్కతుర్తి సభలో కేసీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 27 (నమస్తే తెలంగాణ): ఆపరేషన్ కగార్‌ను కేంద్ర ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని కేసీఆర్ కోరారు. కగార్ పేరుతో గిరిజనుల ఊచకోత తగదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఎల్కతుర్తి సభలో కేసీఆర్ మాట్లాడుతూ ''కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరు తో ఛత్తీస్‌గఢ్‌లో యువకులను, గిరిజనులను ఊచకోత కోస్తున్నది. అది ధర్మం కాదు. నక్సలైట్లు ప్రతిపాదన పెడుతున్నరు. మేము ప్రభుత్వం దగ్గరికొచ్చి చర్చలు చేయడానికి సిద్ధంగా ఉన్నమని అంటున్నరు. నేను కేంద్రాన్ని కోరుతున్నా. బలం ఉందికదా అని చంపుకుంటు పోవడం కాదు. అది ప్రజాస్వామ్యం కాదు. ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపేయండి. నక్సలైట్లను పిలిచి డెమొక్రటిక్ స్పేస్ ఇచ్చి చర్చలు జరపండి. వాళ్లు ఏమి మాట్లాడుతరో చూడండి. అదిగూడ నల్లనా తెల్లనా దేశం ముందటికి రానీయండి. అట్ల కాదు, మొత్తం నరికి పారేస్తం, కోసి పారేస్తం అంటే ఎలా? మిలట్రీ మీదగ్గర ఉన్నది కాబట్టి కొడతరు. కానీ అది ప్రజాస్వామ్యం అనిపించుకోదు. ఈ మాట ఢిల్లీకి ఉత్తరం పంపిద్దామా? మీరంతా చప్పట్లు కొడితే తీర్మానంగా భావించి కేంద్రానికి పంపిద్దాం.. కేసీఆర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

కాంగ్రెస్, బీజేపీపై యుద్ధభేరి

- ఆ పార్టీలకు తెలంగాణలో చోటు లేదని తేల్చేసిన కేసీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 27(నమస్తే తెలంగాణ): ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ వేదికగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. కాంగ్రెస్, బీజేపీపై యుద్ధభేరి మోగించారు. ఈ రెండు పార్టీలు తెలంగాణ ప్రజలకు, రాష్ట్రానికి చేస్తున్న అన్యాయాన్ని, వైఫల్యాలను ఎండగట్టారు. ఈ రెండు పార్టీలకు తెలంగాణను పరిపాలించే హక్కు లేదని, ఇక్కడ ఆ పార్టీలకు చోటు లేదని తేల్చి చెప్పారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీపై నిప్పులు కురిపించారు. అగ్రపథంలో ఉన్న తెలంగాణను అధోగతిపాలు చేసిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను ఎగ్గొట్టడంపై మండిపడ్డారు. ఇప్పటికే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అయింది. ఈ సర్కారు ప్రజలకు ఏం చేసిందని ప్రశ్నించారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ సర్కారు సృష్టిస్తున్న విధ్వంసంపై ధ్వజమెత్తారు. బుల్డోజర్లతో పేదల ఇండ్లను కూల్చుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలు తెలంగాణ ప్రజల సొమ్మును దోచుకుంటూ ఢిల్లీకి సంచులు మోస్తున్నారంటూ మండిపడ్డారు. ఇక కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీపై కూడా నిప్పులు చెరిగారు. తెలంగాణకు బీజేపీ చేస్తున్న ద్రోహాన్ని ప్రజల ముందు ఉంచారు. పదకొండేండ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ.. తెలంగాణకు 11 రూపాయలైనా ఇచ్చిందా? అని ప్రశ్నించారు. మరీ ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలను గుర్తుచేశారు. తెలంగాణ పుట్టుకనే ప్రశ్నించి, అవమానించిన వారు ఏ విధంగా న్యాయం చేస్తారో ఆలోచించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ విధంగా ఈ రెండు పార్టీలు తెలంగాణకు చేస్తున్న అన్యాయంపై సవివరంగా చెప్పారు. భవిష్యత్‌పై బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ప్రజలకు సూచించారు. రాష్ట్రానికి ఏ పార్టీతో మేలు జరుగుతుందో ఆలోచించాలని కోరారు.

కండ్ల ముందే ఇట్లయితదనుకోలే!

- ఎంత మంచిగుండె తెలంగాణ.. బొందలపడేసింద్రు..
- గింత మోసం చేస్తరనుకోలే.
- ముందుకు పోవాల్సిన తెలంగాణ వెనకకు పోతున్నది
- దీనికి కారణమెవరు? ఈ దుర్మార్గులు కాదా?
- వాళ్లను నిలబెట్టి అడగాల్సిన అవసరం ప్రజలకు లేదా?
- రజతోత్సవ సభలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 27(నమస్తే తెలంగాణ) :ఎంత మంచిగుండె తెలంగాణ.. బొందలపడేసింద్రు.. నా కండ్ల ముందే ఇట్లయితదని అనుకోలే' అని కేసీఆర్ వాపోయారు. ఎల్కతుర్తి సభలో ఆయన మాట్లాడుతూ దేశంలో నంబర్ వన్ స్థానంలో నిలబెట్టిన తెలంగాణను ఇప్పుడు 14, 15వ స్థానంలోకి పడేశారని ఆవేదన వ్యక్తంచేశారు. 'ఇయ్యాల చాలా బాధ కలుగుతున్నది. చాలా దుఃఖం కలుగుతున్నది. ఇంకా ముందుకు పోవాల్సిన తెలంగాణ వెన్కకు పోతున్నది. దీనికి కారణం ఎవరు..? ఈ దుర్మార్గులు కాదా? వాళ్లను నిలబెట్టి అడగాల్సిన అవసరం ప్రజలకు లేదా?' అని ప్రశ్నించారు. 'ఒక చిన్న మాట.. కేసీఆర్ కిట్ పథకం పెట్టినం.. ఇది లక్షాధికారుల కోసం పెట్టినమా? కోటీశ్వరుల కోసం పెట్టినమా? ఎవరి కోసం పెట్టినం? గ్రామీణ ప్రాంతాల్లో పేదల కోసం పెట్టినం.. ఆడ పిల్లను కంటే 13 వేలు, మగ పిల్లవాన్ని కంటే 12 వేలు ఇచ్చినం. అమ్మ ఒడి వాహనాలు పెట్టి వాళ్లను దవాఖానకు తీసుకెళ్లి ఉచితంగా ప్రసవాలు చేయించి వాళ్లకు మందులిచ్చి జాగ్రత్తగా ఇంటికాడ దింపినం. ఇది బంద్ చేస్తరా ఎవరైనా?. ఎందుకు బంద్ చెయ్యాలె? ముఖ్యమంత్రులుగా పని చేసేవాళ్లకు గాంభీర్యం ఉండాలె.. ధైర్యం ఉండాలె.. రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఆయన ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకొచ్చింద్రు. నేను సీఎం అయిన తర్వాత ఈ పథకం ఎలా ఉన్నదని అధికారులను అడిగిన. సార్..ఈ పథకం మంచిగున్నది.. ప్రజలకు ఉపయోగపడుతున్నదని చెప్పింద్రు. నేను కూడా ఆ పథకాన్ని అట్లనే ఉంచండి.. మార్చకండని ఆదేశించిన. అసెంబ్లీలో కూడా ఆరోగ్యశ్రీ మా పథకం కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించింది.. దాని పేరు కూడా మార్చలేదని చెప్పినం. కానీ ఇప్పుడు వీళ్లు కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తం.. కేసీఆర్ ముచ్చట లేకుండా చేస్తమంటున్నరు. చేస్తరా?

ప్రభుత్వ జాగల్లో తెలిసో తెలియకో పేదలు గుడిసెలు వేసుకుంటరు. అలాంటి లక్షలాది మంది పేదలకు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇండ్ల పట్టాలిచ్చినం. బుల్డోజర్లు, జేసీబీలు పెట్టి మేం చెరువుల్లో పూడికలు తీస్తే.. వీళ్లేమో హైడ్రా అని వాడి బొంద అని పెట్టి పేదల ఇండ్లు కూడలగొడుతున్నరు. ఆనాడు చెరువుల పూడికలు తీసిన బుల్డోజర్లు ఈనాడు పేదల ఇండ్లు కూలగొడుతున్నయి. - కేసీఆర్



నాడు బుల్డోజర్లు చెరువుల్లో పూడిక తీస్తే.. నేడు పేదల ఇండ్లు కూలగొడుతున్నయి

ప్రభుత్వ జాగల్లో గుడిసెలు వేసుకున్న లక్షలాది మంది పేదలకు బీఆర్ఎస్ ప్రభుత్వంలో హైదరాబాద్, వరంగల్‌తో పాటు అనేక ప్రాంతాల్లోఇండ్ల పట్టాలిచ్చినం. బుల్డోజర్లు, జేసీబీలు పెట్టి మేం చెరువుల్లో పూడికలు తీస్తే.. వీళ్లే మో హైడ్రా అని పేదల ఇండ్లు కూడలగొడుతున్నరు. ఇవన్నీ చూసి మౌనంగా ఉందామా? ఏం చేద్దాం? ఆలోచించాల్సిన సమయం వచ్చింది.

ఏ భూములు అమ్మాలో ఏవి అమ్మొద్దో విచక్షణ ఉండొద్దా?

మాట్లాడితే బీఆర్ఎస్‌పై బద్నాం పెడ్తున్నరు. వశమైతలేదని భూములను అమ్మకానికి పెడుతున్నరు. అత్యవసరమైతే కొన్ని అమ్మొచ్చు! ప్రజలకు అవసరం లేని భూములను, విలువ వచ్చేది ఉంటే ప్రజల పనుల కోసం కొన్ని అమ్మొచ్చు! కానీ ఏది అమ్మాలో ఏది అమ్మొద్దో విచక్షణ ఉండాలె కదా? యూనివర్సిటీలను అమ్ముతరా? ఇయ్యాల హెచ్‌సీయూను అమ్ముతున్నరు. విలువైన భూములున్నయని రేపు ఓయూను అమ్ముతరు. ఇలా ఖతం పట్టుకుంట పోతే ఏమైనా మిగులుతదా? ఇది పద్ధతా? ప్రభుత్వం నడిపించే విధానమా? వీళ్లు ఏ విధంగా గోల్‌మాల్ చేస్తున్నరో అందరూ గమనించాలె. నేను యాదగిరి గుట్టకు పోతే త్రిప్పుకు ఎకరానికి పది లక్షల విలువ పెరుగుతుండె.. మరియ్యాల ఏమైతున్నది? ఏం జరుగుతున్నదో ఆలోచన చెయ్యాలె!

ముఖ్యమంత్రులుగా పని చేసేవాళ్లకు గాంభీర్యం ఉండాలె.. ధైర్యం ఉండాలె.. రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకొచ్చింద్రు. నేను సీఎం అయిన తర్వాత అధికారులను అడిగి ఆ పథకాన్ని అట్లనే ఉంచండి.. మార్చకండని చెప్పిన. ఆరోగ్యశ్రీ మా పథకం కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చింది.. దాని పేరు కూడా మార్చలేదని అసెంబ్లీలో కూడా చెప్పిన. కానీ ఇప్పుడు వీళ్లు కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తం.. కేసీఆర్ ముచ్చట లేకుండా చేస్తమంటున్నరు. చేస్తరా? -కేసీఆర్

గౌరవెల్లి, పాలమూరు ఎందుకు పెండింగ్?

సభకు వచ్చేటప్పుడు హుస్నాబాద్‌లో చూసిన. నాడు హరీశ్‌రావు ఇరిగేషన్ మంత్రిగా ఉన్నప్పుడు ప్రజలను మెప్పించి ఒప్పించి భూములు తీసుకొని గౌరవెల్లి ప్రాజెక్టు కట్టినం. ఈ ప్రాజెక్టు 90 శాతం పూర్తయింది. కానీ ఏడాదిన్నరగా అందులో తట్టెడు మన్ను తీస్తున్నరా?. పాలమూరు పథకం 80 శాతం పూర్తయింది. ఎందుకు దాన్ని పెండింగ్‌లో పెడుతున్నరు? ఎందుకు పూర్తి చేస్తలేరు?

ఆర్థిక మంత్రీ.. నీకెందుకయ్యా అంత బాధ?

ఇగ ఈ అందానికి ఏం మాట్లాడుతరు? కేసీఆర్ నువ్వు రా అసెంబ్లీకి అంటున్నరు. ఎందుకు నీ కాయగోకుడు ముచ్చట్లు ఇనడానికా? పిల్లలు (కేటీఆర్, హరీశ్‌రావును ఉద్దేశించి) అడిగితేనే మీరు జవాబు చెప్తలేరు. 20 శాతం కమీషన్ తీసుకుంటున్నరని కేటీఆర్ మాట్లాడితే.. ఆ ఆర్థిక మంత్రి లేచి బుజాలు తడుముకుంటున్నడు. నీకెందుకయ్యా బాధ. నువ్వు తీసుకుంటెనే నీకు బాధ ఉండాలె.. లేచి పెద్ద లొల్లి పెడుతున్నడు. ఇది నేను చెప్పింది కాదు.. ఆర్థిక మంత్రి ఆఫీసు ముందట కాంట్రాక్టర్లే ధర్నా చేసింద్రు. 20, 30 శాతం కమీషన్లు తీసుకుంటున్నరని ఆందోళన చేసింద్రు' అని కేసీఆర్ చెప్పారు.

ప్రభుత్వాన్ని మేం పడగొట్టం.. ప్రజలే మీ ఈపులు సాప్‌చేస్తరు

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొడతారనే ఆరోపణలను కేసీఆర్ తోసిపుచ్చుతూ 'నేనింకో ముఖ్యమైన మాట చెప్పాలె. ప్రభాకర్‌రెడ్డి అని మా దుబ్బాక ఎమ్మెల్యే ఉన్నడు. ఆయనతో ఎవరో హైదరాబాద్‌లో మాట్లాడుతూ.. అన్నా ఇంకా మూడేండ్లు భరించాలానే ఈ గవర్నమెంటును అని మాట్లాడిండు. ఆయన ఆ మాటను విలేకరులకు చెప్పిండు. దాన్ని పట్టుకొని అగో చూసిన్రా మా గవర్నమెంటును పడగొడతరట! అని అంటున్నరు. అరె మేమెందుకు పడగొడతం రబై! మాకేమన్న కాళ్లుచేతులు గులగుల పెట్టినయా? మేమా కిరికిరి పనిచెయ్యం. మీరే ఉండాలె. ఓట్లు తీసుకున్నరు. సక్కగ పనిచెయ్యకపోతే మీ ఈపులు ప్రజలే సాప్ చేస్తరు. మేం మీ గవర్నమెంటును పడగొట్టం. ఎందుకంటే మీ సంగతేందో మా సంగతేందో ప్రజలకు పూర్తిగా అర్థం కావాలె' అని కేసీఆర్ చెప్పారు.

పోలీసులకు రాజకీయాలెందుకు?

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్ట్రాంగ్ వార్నింగ్.. మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ గవర్నమెంటేనని స్పష్టీకరణ

- ప్రజల తరపున ప్రశ్నిస్తున్న పార్టీ సోషల్ మీడియా వారియర్లపై కేసులెందుకు పెడుతున్నరు?
- బీఆర్ఎస్ సభను ఆపుతరా? ఈ ప్రభంజనాన్ని ఎవరాపుతరు? ఆగవడితే ఆగుతదా?
- సోషల్ వారియర్స్, కార్యకర్తలెవరూ భయపడొద్దు
- ఇక నేనే బయల్దేరుతా అందరి లెక్కలు తేలుస్తా..
- బీఆర్ఎస్ సైనికులకు పార్టీ అధినేత కేసీఆర్ అభయం

హైదరాబాద్, ఏప్రిల్ 27 (నమస్తే తెలంగాణ) : ఓరుగల్లు వేదికగా నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ సభలో పార్టీ అధినేత కేసీఆర్ పోలీసులపై గర్జించారు. 'రాజకీయాలు మీకెందుకు? మీకెందుకు దునుకులాట? ప్రజల తరపున ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్లపై ఎందుకు కేసులు పెడుతున్నరు?' అంటూ నిలదీశారు. ఎల్కతుర్తిలో సభలో కేసీఆర్ మాట్లాడుతూ "పోలీసు సోదరులను అడుగుతున్నా.. మీరెందుకు దుంకులాడుతున్నరు? మీకు ఏం అక్కెరొచ్చింది? మీకు ఒక్కటే చెప్తున్నా. మీకు తెల్వదా? మీరు చదువు కోలేదా? మీకు కూడా విజ్ఞానం ఉన్నది కదా? మీకు దొంగ వాగ్దానాలు చేయలేదా? ప్రజల్ని మోసం చేయలేదా? ప్రజాస్వామ్యంలో ప్రజలకు అడిగే హక్కులేదా? మీరెందుకు కేసులు పెడుతున్నరు? మీరెందుకు దుంకులాడుతున్నరు.. రేపు మీరెందుకు బలైతరు? మీకు రాజకీయాలెందుకు? మీ డ్యూటీ మీరు చేయండి! బీఆర్ఎస్ ఎప్పుడూ చట్టాలను ఉల్లంఘించదు. తెలిపారు.

బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్లకు, కార్యకర్తలకు ఒక్కటే చెప్తున్నా.. ఎక్కడైనా ఎవరైనా మీపై అన్యాయంగా కేసులు పెడితే మన బీఆర్ఎస్ లీగల్ సెల్ వీరులున్నరు. మీరు భయపడాల్సిన అవసరం లేదు. మీకు అండగా కేసీఆర్ ఉంటడు.. బీఆర్ఎస్ ఉంటది.. ఇక ఈడికెళ్లి ఊరు కోను.. నేను కూడా బయల్దేరుతా. ఎక్కడిదాకైనా మంచిదే.. ఎవరి సంగతేందో.. ఎవరి లెక్కేందో అన్ని లెక్కలు తీద్దాం.. -కేసీఆర్



ప్రజాస్వామ్యంలో ప్రజలకు అడిగే హక్కు ఉంటది. తప్పకుండా అడుగుతరు. ఇంత అన్యాయం జరుగుతుంటే చూడలేక బీఆర్ఎస్‌కు సోషల్ మీడియా వారియర్స్ ప్రజలకు మద్దతుగా నిలబడుతున్నరు. ఇదేం అన్యాయమని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నరు. అలాంటి వాళ్లపై కేసులు పెడుతున్నరు. వాళ్లను పట్టుకు పోతున్నరు. పోలీసు సోదరులను అడుగుతున్నా.. మీరెందుకు దుంకులాడుతున్నరు? మీకు ఏం అక్కెరొచ్చింది? - కేసీఆర్

పోగొట్టుకున్నకాన్నే వెతుక్కోవాలె

అవివేకంతో, అజ్ఞానంతో ఘోరం చేసి అడ్డమైన మాటలన్నీ చెప్పింద్రు. ఆ మాటలతో మనం కూడా గోల్‌మాలైనం. తీర్థం పోదాం తిమ్మక్కా అంటే వాడు గుల్లె.. మనం సల్లె అనే గతికి తెచ్చింద్రు. ప్రజలు కూడా ఆలోచన చెయ్యాలె. ఆవేశం పనికిరాదు. హైదరాబాద్‌లో ఓ తమ్ముడి ఇల్లు కూలగొడితే.. ఆ తమ్ముడన్నడు.. కేసీఆర్ అన్నా యాడున్నవ్ నువ్వు రావాలె అన్నడు. అంటె కత్తి వాడి చేతిలో పెట్టి యుద్ధం నన్ను చేయమంటున్నరు. గాడిదలకు గడ్డేసి బర్లకు పాలు పిండితే వస్తయా? జాగ్రత్తగా ఆలోచించాలె' అని ప్రజలను కేసీఆర్ కోరారు. 'మీ వెంట బీఆర్ఎస్ ఉంటది.. మీ వెంట కేసీఆర్ ఉంటడు. వందశాతం మళ్లీ విజయం సాధించాలె. గులాబీ జెండా ఎగరేయాలె. అద్భుతమైన తెలంగాణను మళ్లీ సాధించాలె.

వీళ్లు చేస్తరు.. మనం బతుకుతమా?

మేం కూడా టైమివ్వాలని ఇచ్చినం. లేదంటే ఏమంటరు.. ప్రజలు మీకేసినట్టే మాకూ ఓట్లేసింద్రు.. ఏడాదైనా టైం ఇయ్యరా? ఏడాదినర్థమైనా టైం ఇయ్యరా? మీకు కన్నెర్ర అంటరని నేను నోరు తెరువలేదు. కృష్ణా జలాలపై గడబిడ జరిగితే నల్లగొండకు వెళ్లి గర్జన చేసొచ్చిన గానీ నేనెక్కడా బయటకు రాలేదు. కానీ ఏడాదినర్థం అయిపోయింది. ఇంకేం పాడైంది? పువ్వు పుట్టంగనే పరిమళిస్తదన్నట్టుగా ప్రభుత్వం కథ తెల్వదా? వీళ్లకు టైం ఎక్కడున్నది? చివరి ఆర్నెళ్లు ఎలక్షన్లే! వీళ్లకు ఉన్న సమయమే రెండున్నరేండ్లు! ఈ రెండున్నరేండ్లలో వీళ్లు పనులు చేస్తరు.. మనం బతికి ముందరపడతమా? అందుకే తెలంగాణ ప్రజలు, మేధావులు ప్రతి ఒక్కరూ దయచేసి ఆలోచించాలె. దీనికి పరిష్కారం ఏమిటో కనుక్కోవాలె. ఆలోచనతో పని చెయ్యాలె. ఆవేశంతో కాదు. ఆవేశంతో నినాదాలు ఇస్తే సరిపోదు. ముల్లును ముల్లుతోనే తియ్యాలె. ఏడ పోగొట్టుకున్నమో గాన్నే వెతుక్కోవాలె. జారిపోయిన చోటనే దొరకపట్టాలె. ఆ నైపుణ్యం, స్థాయి రావాలె అని చెప్పారు.

పోలీస్ మిత్రులారా ఈ రోజు రాత్రి మీ ఇండ్లకు వెళ్లి డైరీల్లో రాసుకోండి.. మీ డైరీల్లో రాసి పెట్టుకోండ్రి (మరోసారి అంటూ).. ఇయ్యాల తెలంగాణ చెలరేగిన పరిస్థితిని చూస్తే వందకు వంద శాతం మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ గవర్నమెంటే! దాన్ని ఎవడూ ఆపలేడు. అది ఎవని తరం కాదు.. ఎవని వశం కాదు -కేసీఆర్

బీఆర్ఎస్ ప్రభంజనాన్ని ఎవడాపుతడు?

ఈ రోజు మనం ఇక్కడ సభ పెట్టుకుంటే ఎన్ని అడ్డంకులు సృష్టిస్తున్నరు. ప్రైవేటు స్కూలు వాళ్ల బస్సులిస్తే వాళ్లకు నోటీసులిస్తున్నరు. అడుగడుగునా ఆర్టీఏ అధికారులను, పోలీసులను పెట్టి ట్రాఫిక్ జామ్ చేస్తున్నరు. ఇప్పుడు కూడా సభకు రావాల్సిన వాళ్లు లక్ష.. లక్షాయాభై వేల మంది బయటనే ఆగిపోయింద్రు. హనుమకొండ, హుజూరాబాద్, సిద్దిపేట దిక్కు ఇట్ల మూడు రోడ్లలో జామైంది. నేను మా నాయకులను అడిగితే.. ఇబ్బందులు పెడుతున్నరు.. రానిస్తలేరు సార్.. లారీలు తెచ్చి అడ్డం పెడుతున్నరని చెప్పింద్రు. మరి ఓ అర్ధ గంట ఆగి మాట్లాడుదామని నేనంటే లేదు సార్ వచ్చినవాళ్లు దూరం పోవాలె.. రానోళ్లు ఎలాగూ సభకు అందరు.. మాట్లాడి సభ ముగిద్దామని చెప్తే నేను వచ్చిన. ఇన్ని అడ్డంకులా? ఇంత కడుపుబ్బనా? ఆపుతరా? బీఆర్ఎస్ సభలను ఆపుతరా? ఈ ప్రభంజనాన్ని ఎవడు ఆపుతడు? ఆగవడితే ఆగుతదా..?



సిపాయిలం అన్నోళ్లకు శాతనైతలేదా?

- నాడు జబ్బలు, మెడలు చరిచింద్రు
- అజ్ఞానంతో సర్వనాశనం చేసింద్రు
- కేసీఆర్ పక్కకు పోంగనే ఆగమైతదా
- ప్రజల్నెందుకు గోసపుచ్చుకుంటున్నరు
- మాపాలనలో భూముల ధరలెట్లుండే
- కాంగ్రెస్‌పై కేసీఆర్ ధ్వజం

హైదరాబాద్, ఏప్రిల్ 27 (నమస్తే తెలంగాణ): హామీలు ఇచ్చుడే తప్ప కాంగ్రెస్‌కు వాటి అమలు చేతకాదని కేసీఆర్ విమర్శించారు. అడ్డగోలుగా హామీలు ఇచ్చారని, తమను మించిన సిపాయిలు లేరని జబ్బలు చరిచారని పేర్కొన్నారు. ఆదివారం ఎల్కతుర్తి సభలో కేసీఆర్ మాట్లాడుతూ ''కాంగ్రెస్ వచ్చి యాడాదినర్థమాయే. ఏం మాయరోగమొచ్చె. ఏం బీమారి వచ్చె. ఏమేమి చెప్పిరి. వరుస బెట్టి గోల్‌మాల్ దింపుట్ల, అబద్ధాలు చెప్పడంలో కాంగ్రెస్‌ను మించినోడు లేడు. రైతుబంధు కింద 15 వేలు ఇస్తామని చెప్పింద్రు. పబ్లిక్‌ను బోల్తా కొట్టించేందుకు క్వింటాల్‌కు 500 బోనస్ ఇస్తామని చెప్పింద్రు. 420 హామీలు ఇచ్చారు. వాళ్ల నోటికి మొక్కాలే. కల్యాణ లక్ష్మి కింద తులం బంగారం కలిపి ఇస్తామని చెప్పింద్రు. ఎక్కడన్నా వస్తున్నదా?

మమ్మల్ని మించిన సిపాయిలు లేరన్నరు

మాది 120 ఏండ్ల పెద్దపార్టీ.. మమ్మల్ని మించిన సిపాయిలు లేరన్నారు. ఉచిత బస్సు అని పెడితే జుట్లు పట్టుకుని కొట్టుకునేందుకు పనికి వస్తుంది తప్ప ఉపయోగం లేదు. రైతుబంధు, రైతుబీమా, కల్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్, కంటి వెలుగు పథకాలను పెట్టమని ఎవరూ అడగలే. మన రాష్ట్రం, మన ప్రజలని, వారిని బాగు చేయాలని మా అంతట మేమే పెట్టినం. మేం పారిశ్రామిక రంగం మీద దృష్టిపెట్టినం. పెట్టుబడులు ఆకర్షించినం. సుమారు 20 నుంచి 25 లక్షల మందికి ఉద్యోగాలిప్పిచ్చినం. బీఆర్ఎస్ పాలనలో మతకల్లోలాలు లేవు. కర్ఫ్యూల్లేవు. శాంతిభద్రలను కాపాడినం. మా అంత సిపాయిలు లేరు. ఆ చందమామలు పెడతం. ఏడు సూర్యుళ్లను పెడతమని నమ్మబలికి మంచిగున్న తెలంగాణను ఆగంబట్టించి ఓట్లేయించుకుని ప్రజలను దగా చేసింద్రు.

కేసీఆర్ పక్కకు పోంగనే ఆగమైతదా

తెలివితక్కువ పనితో, అవివేకంతో, అజ్ఞానంతో పరిపాలన చెయ్యరాక సర్వనాశనం చేసింద్రు. నా కండ్ల ముందే తెలంగాణ సర్వనాశనమవుతుండటం నాకు దుఃఖం కలిగిస్తున్నది. కేసీఆర్ పక్కకు పోంగనే ఇంత ఆగమైతదా? నేను అసెంబ్లీల నిలబడి ఛాలెంజ్ చేసిన ఐదేండ్ల లోపల మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ నల్లా పెట్టి, నీళ్లు ఇవ్వకపోతే మళ్లా వచ్చే ఎన్నికల్లో నిలబడం, ఓట్లు అడగమని చెప్పిన. ఇలా ఎవరు చెప్తారు. దమ్మున్నోడే ఇట్లా చెప్తాడు. చేసి చూపిచ్చినం. అమలవుతున్న పథకం. గా మంచినీళ్లు కూడా ఇవ్వడం శాతనైతలేదా? మేమింత సిపాయిలం.. అంత సిపాయిలం అన్నట్లోకు మంచినీళ్లు కూడా ఇవ్వడం శాతనైతలేదా? మళ్లా 2014కు ముందటి పరిస్థితులొస్తున్నాయి. రైతాంగం దోపికీ గురవుతున్నది. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత కాదా? ఇది కాంగ్రెస్ శాపం కాదా?'' అని కేసీఆర్ ప్రశ్నించారు.



మహాగర్జనను తలపించిన రజతోత్సవం

తెలంగాణ స్వర్ణకాంతులకు ప్రతినబూనిన బీఆర్ఎస్ దళం

గుండెగుండెలో ప్రతిధ్వనించిన గులాబీనాదం.. మేడారం జాతరలా పోటెత్తిన కేతనం



(ఎల్కతుర్తి నుంచి నమస్తే తెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్): ఓరుగల్లు తెలంగాణ గొంతుకై గర్జించింది. జనపోరు కెరటమై హోరెత్తింది. రాష్ట్ర సాధన ఉద్యమంలో 2010 డిసెంబర్ 16న ఇదే వరంగల్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన 'తెలంగాణ మహాగర్జన'ను తలపించేలా ఆదివారం ఎల్కతుర్తి వేదికగా బీఆర్ఎస్ రజతోత్సవ ప్రతినబూనింది. మండుటెండను సైతం లెక్కచేయక లక్షలాదిగా తరలివచ్చిన జనసంద్రం ఏనాటికైనా తెలంగాణకు రక్షణ కవచం బీఆర్ఎస్సేనని తేల్చిచెప్పింది. అశేష జనవాహిని, ఉప్పొంగిన జనసందోహాన్ని చూసిన పార్టీ అధినేత కేసీఆర్ ఉద్విగ్నభరితులయ్యారు. తెలంగాణ రాష్ట్ర సాధన మినహా తనకేవీ ప్రీతిపాత్రమైనవి కావని, అదే తనకు వెయ్యి జన్మల పుణ్యఫలమని పేర్కొనప్పుడు ఒకింత గద్గద స్వరంతో ఉన్నా... గడచిన 17 నెలలుగా తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై ఉగ్రరూపం దాల్చారు. దసరా పండుగనాడు పాలపిట్టను చూసినట్టు.. జమ్మికొమ్మను తాకినట్టు బహిరంగ సభా వేదిక మీద గులాబీ నాయకగణమే కాదు.. సభాప్రాంగణంలో ఉన్న ప్రతీ ఒక్కరూ కేసీఆర్‌ను చూసి పులకించిపోయారు. ఆయన చెప్పిన మాటలను చెవులొగ్గి విన్నారు. సందర్భం వచ్చినప్పుడల్లా ప్రతిస్పందించారు. ఎల్కతుర్తి చుట్టూ దాదాపు 20 కిలోమీటర్ల పరిధి వరకు బీఆర్ఎస్ రజతోత్సవ శోభ సంతరించుకున్నది. వరంగల్, హనుమకొండ, కాజీపేట, స్టేషన్‌ఘన్‌పూర్, నర్సంపేట, జనగామ, వర్ధన్నపేట, పరకాల, హుజూరాబాద్, హుస్నాబాద్ వయా ముల్కనూర్ దాకా ఉన్న చౌరస్తాలన్నీ గులాబీమయం అయ్యాయి. పార్టీ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ ముఖ్య నేత హరీశ్‌రావు సహా ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు పార్టీ ముఖ్యనేతల ఫొటోలతో భారీ కటౌట్లు ఏర్పాటు చేశారు. ఇక సభా ప్రాంగణంలో గులాబీవనంలా జనసందోహం విరబూసింది.

కండ్లు చెదిరే ఏర్పాట్లు- మినీ టెక్నోహబ్

భారీ బహిరంగ సభలు నిర్వహించటంలో బీఆర్ఎస్ ట్రెండ్ సెట్టర్. రజతోత్సవ ఏర్పాట్లను చూస్తే అదే నిజమని మరోసారి తేలిపోయింది. ఎల్కతుర్తి బహిరంగ సభకు లక్షలాదిగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అసాధారణ ఏర్పాట్లు చేశారు. దాదాపు నెల రోజుల నుంచి పార్టీ ముఖ్యనేతలే కాకుండా దాదాపు వెయ్యి మంది గులాబీ సైన్యం కష్టపడి చేసిన ఏర్పాట్లకు ఫలితం దక్కిందనే చెప్పాలి. రాష్ట్ర నలుమూలల వచ్చే వాహనాల రూట్‌మ్యాపింగ్, అక్కడి నుంచి తిరిగి వెళ్లేప్పుడు పూర్తి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించటంతో ఎటువంటి ఇబ్బంది ఎదురుకాలేదు. ట్రాఫిక్‌జాం కాకుండా క్రౌడ్ కంట్రోల్ మేనేజ్‌మెంట్ కోసం క్రెయిన్స్‌నూ సిద్ధం చేసుకోవటం విశేషం. 'మినీ కమాండ్ కంట్రోల్' సెంటర్ నుంచి సంబంధిత రూట్లలో ఉన్న వలంటీర్స్‌కు సమాచారం ఇచ్చేందుకు చేసిన ఏర్పాట్లు విజయవంతమయ్యాయి. అలాగే సభా ప్రాంగణం చుట్టూ ఏర్పాటు చేసిన భారీ ఎల్ఈడీ (50*20) స్క్రీన్లతోపాటు ముల్కనూర్, హుజూరాబాద్, హనుమకొండ ప్రధాన రహదారులవైపే కాకుండా పార్కింగ్ స్థలాల్లోనూ మీడియం ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేయటం వల్ల ఎక్కడిక్కడ ఉన్నవారికి సౌకర్యవంతమైంది. ఇక సభాప్రాంగణం.. మహానగరాన్ని తలపించేరీతిలో మిరమిట్లు గొలిపేలా వెలుగులు విరజిమ్మాయి.

అనేక ప్రశ్నలకు సమాధానాలు..

ఎల్కతుర్తి సభా ప్రాంగణం నుంచి కేసీఆర్ అనేక ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు చేస్తున్న మోసాన్ని, ద్రోహాన్ని చీల్చిచెండాటంతోపాటు అధికార కాంగ్రెస్ పార్టీ పదే పదే కేసీఆర్ ఎక్కడున్నారంటూ చేస్తున్న వ్యాఖలకు దీటుగా సమాధానం చెప్పారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొత్తలో ఏమి మాట్లాడొద్దని కొంత కాలం ఓపిక పట్టామని ఇక సహించేది లేదని ప్రకటించారు. మరోవైపు బీజేపీపై కేసీఆర్ తనదైన శైలిలో విరుచుకుపడ్డప్పుడు జనం నుంచి అదే స్పందన వచ్చింది. కేసీఆర్ ఇన్నాళ్లుగా ఎందుకు మౌనంగా ఉన్నారన్న ప్రశ్నకు కూడా ఆయనే సమాధానం ఇచ్చినట్టయ్యింది.

రజతోత్సవం.. రణ సంతకం

బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతమైంది. ఊహించిన దానికంటే అశేషంగా జనవాహిని తరలిరావడంతో గ్రాండ్ సక్సెస్ అయింది. కిక్కిరిసిన సభ ప్రాంగణం రాష్ట్ర ప్రభుత్వంపై రణ సంతకం చేసింది. అధినేత కేసీఆర్ రణనినాదం చేశారు. కాంగ్రెస్, బీజేపీలపై సింహగర్జన చేశారు. తెలంగాణ ప్రజల పరిరక్షణకు బీఆర్ఎస్ పునరంకితం అవుతుందని పోరాట ప్రతిజ్ఞ చేశారు. అదేసమయంలో ఎట్లున్న తెలంగాణ.. ఎట్లాయిపాయేనని ఆవేదన చెందారు. మరోవైపు రెట్టించిన ఉత్సాహంతో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని అభయమిచ్చారు. ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని, అన్ని విధాలుగా తెలంగాణను బాగు చేసుకుందామని భరోసా ఇచ్చారు. ఇక నుంచి జనంలోకి వస్తానని తేల్చిచెప్పారు. కేసీఆర్ ప్రసంగిస్తున్నసేపు సీఎం.. సీఎం అని ప్రజలు నినాదాలు చేస్తూనే ఉన్నారు. సోషల్‌మీడియా వారియర్స్‌పై కేసులు పెడతారా? అని కేసీఆర్ నిలదీస్తున్నప్పుడు సభా ప్రాంగణం దద్దరిల్లిపోయింది. డైరీలో రాసి పెట్టుకుంటామని కేసీఆర్ చెప్పగానే.. రాసిపెట్టుకోవాలి.. రాసిపెట్టుకోవాలి.. అని నినదించారు.



ఎల్కతుర్తిలో గులాబీ 'ప్రభంజనం'

- ఎంతనుకొన్నారో.. అంతకుమించి వచ్చారు
- బీఆర్ఎస్ రజతోత్సవ సభకు జనసునామీ
- అంచనాకు మించి వచ్చిన యువత, మహిళలు
- హెడ్‌కౌంట్ 8.5 లక్షలు ఉందన్న ఔట్‌లేయర్
- డ్రోన్ విజువల్స్ సాయంతో లెక్కతేల్చిన ఏఐ
- 10 లక్షల కంటే ఎక్కువగా వచ్చారన్న 'గ్రోక్'
- 15 లక్షలు దాటారంటూ నెటిజన్ల కామెంట్స్

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, ఏప్రిల్ 27 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజల నుంచి ఊహించిన దానికంటే మించిన స్పందన వచ్చింది. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగాన్ని ప్రత్యక్షంగా వినడానికి సభా ప్రాంగణానికి లక్షలాది మంది ప్రజలు పోటెత్తారు. సభలోని జనాల డ్రోన్ విజువల్స్ చూసి టీవీల ముందు కూర్చున్న ప్రతీఒక్కరూ ఆశ్చర్యానికి గురయ్యారు. 8 లక్షల మంది రావొచ్చని కొందరంటే, 10 లక్షల మంది వచ్చారని మరికొందరు, 15 లక్షల మంది దాటారని ఇంకొందరు ఎవరికి వారు లెక్కలేసుకొన్నారు. ఇదే విషయమై ఏఐ టూల్స్, చాట్‌బాట్‌లను ప్రశ్నిస్తే, బీఆర్ఎస్ సభకు తక్కువలో తక్కువ 8.5 లక్షల నుంచి 10 లక్షల మందివరకు వచ్చినట్టు తేల్చాయి.

టెక్నికల్ లెక్కల ప్రకారం

బీఆర్ఎస్ సభకు ఎంతమంది వచ్చారన్న విషయాన్ని సాంకేతికంగా తెలుసుకోవడానికి ఏఐ టూల్ ఔట్‌లేయర్ ఏఐను కొందరు నెటిజన్లు వినియోగించారు. సభలోని జనం డ్రోన్ వీడియోలు, ఫొటోలను అప్‌లోడ్ చేశారు. ప్రత్యేక సాఫ్ట్‌వేర్ టూల్ ద్వారా ఒక్కో మనిషిని (హెడ్ కౌంట్) గ్రీన్ మార్క్‌గా చేసుకొని లెక్కించడం మొదలుపెట్టిన ఔట్‌లేయర్.. ఆదివారం సాయంత్రం 6.50 గంటలకు సభాప్రాంగణంలో 8.5 లక్షల మంది ఉన్నట్టు తేల్చింది. డ్రోన్ విజువల్స్‌లో కవర్ అయిన ప్రాంతాన్ని బట్టి ఈ సంఖ్యను చెప్పింది. అప్పటికే సుమారు లక్షన్నర మంది ఇంకా సభాప్రాంగణానికి చేరుకోలేకపోయారని కేసీఆర్ తన ప్రసంగంలో చెప్పారు. ఇక సభకు హాజరైన జనం గురించి ఏఐ చాట్‌బాట్ 'గ్రోక్'ను ప్రశ్నించగా 10 లక్షల కంటే ఎక్కువ మంది వచ్చారని బదులిచ్చింది. సభతో పాటు, సభాప్రాంగణం బయట ఉన్నవారు, కాంగ్రెస్ సర్కారు అడ్డగింతతో ఎల్కతుర్తి దగ్గరి వరకు వచ్చి ఆగిపోయిన వారితో కలుపుకొంటే సభకు మొత్తంగా 15 లక్షల కంటే ఎక్కువ మందే వచ్చి ఉంటారని నెటిజన్లు పోస్టులు పెట్టారు. కాగా సభకు 10 లక్షల మందివరకు వస్తారని బీఆర్ఎస్ నేతలు, శ్రేణులు అంచనా వేసుకుంటే.. అంతకుమించి జనం తండోపతండాలుగా వచ్చారంటూ సోషల్‌మీడియాలో కామెంట్లు వెల్లువెత్తాయి.

కేసీఆర్ వెంటే తెలంగాణ

- అన్ని వర్గాలు బీఆర్ఎస్ వైపే
- ఎల్కతుర్తిలో ఎటుచూసినా జనమే
- భారీగా తరలివచ్చిన రైతులు
- మహాసభలో అధికంగా మహిళలే
- రజతోత్సవంలో యువత సందడి

వరంగల్, ఏప్రిల్ 27 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): అన్నదాతలు, మహిళలు, యువత, విద్యార్థులు... ఇలా వర్గాల ప్రజలు బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు తరలివచ్చారు. సైకిల్, ఎండ్లబండి, మోటరు సైకిల్, ఆటో, కారు, టాటాఏస్, వ్యాను, బస్సు... వాహనం ఏదైనా, అన్నీ ఎల్కతుర్తికే చేరాయి. అనుకున్నట్టుగానే ఎవరికి వారుగా బయలుదేరి మహాసభలో కలుసుకున్నారు. ఇంటి పెద్దాయన, ఇల్లాలు, ఉద్యోగం చేసే కొడుకు, చదువుకునే బిడ్డ... తెలంగాణ రాష్ట్రాన్ని దిక్సూచిగా నిలిపిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రసంగం వినేందుకు అందరూ ఎల్కతుర్తికి చేరారు. ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు, శ్రేణులు, తెలంగాణవాదులు, కేసీఆర్ అభిమానులు లక్షలాదిగా తరలి వచ్చిన జనంతో ఎల్కతుర్తి కిటకిటలాడింది.

అన్నదాతల దారి

బీఆర్ఎస్ మహాసభకు ఊరూరా అన్నదాతలు తరలివచ్చారు. సభలో రైతులే ఎక్కువ మంది కనిపించారు. ప్రతి పల్లె నుంచి రైతులు ఉత్సాహంగా సభకు వచ్చారు. బీఆర్ఎస్ మొదటి నుంచి రైతుల పక్షాన నిలబడింది. కేసీఆర్ హయాంలోనే రాష్ట్రంలో సాగు బాగైంది. 16 నెలలుగా కాంగ్రెస్ పాలనలో అన్నదాతలు ఆగమవుతున్నారు. బీఆర్ఎస్‌తోనే భరోసా ఉంటుందని అన్నదాతలు అధిక సంఖ్యలో వచ్చారు. కేసీఆర్ హయాంలో సాగునీరు, కరెంటు, పంటలకు ధర ఉన్నదని గుర్తుచేసుకున్నరు. కేసీఆర్ ప్రసంగంతో వ్యవసాయంపై ధీమా పెరిగిందని చెప్పుకున్నారు. 'కేసీఆర్ ఉన్నప్పుడు ఎవుసం బాగుండె. ఇప్పుడు నీళ్లు వస్తలేవు. పంటలు పండలే. బోనస్ లేదు, ధర లేదు. మళ్ల కేసీఆర్ వస్తనే రైతులు మంచిగుంటరు' అని కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు చెందిన సత్యనారాయణ చెప్పారు.



సగం మంది మహిళలే

సభకు వచ్చిన వారిలో సగం మంది మహిళలే ఉన్నారు. మహిళా సంక్షేమం, కుటుంబ అవసరాలను తీర్చిన పార్టీగా మహిళల్లో బీఆర్ఎస్‌కు ఉన్న ఆదరణ ఎల్కతుర్తి సభతో తెలిసిపోయింది.'బీఆర్ఎస్ సర్కారు ఇచ్చిన పథకాలతో అన్ని కుటుంబాలు బాగున్నయి. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. బిడ్డ పెండ్లి చేసి ఏడాది అయినా కల్యాణలక్ష్మి వస్తలేదు. కాన్పుసుత అయ్యింది. దవాఖానలో అప్పుడు మా పెద్ద బిడ్డకు కేసీఆర్ కిట్ ఇచ్చిండ్రు. సర్కారు దవాఖానలో కాన్పుకు పోదామంటే మా వాళ్లు అప్పటి లెక్కలేదు వద్దన్నరు. కేసీఆర్ ఉన్నప్పుడు అన్ని మంచిగుండె. ఇప్పుడు తెర్లయింది' అని వరంగల్‌లోని పోచమ్మమైదాన్‌కు చెందిన నీలగిరి రాజమణి చెప్పారు.

సండే యూత్ జోష్

సభలో సగం కంటే ఎక్కువగా యువత ఉన్నారు. కేసీఆర్ ప్రసంగం వినేందుకు హైదరాబాద్‌తోపాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి యువత, విద్యార్థులు ఉత్సాహంగా సభకు వచ్చారు. రాజకీయాలకు దూరంగా ఉంటారనే అభిప్రాయాన్ని చెరిపివేస్తూ సభకు వచ్చిన మహిళల్లో ఎక్కువ మంది యువతులు ఉన్నారు. ఆదివారం కావడంతో ఉద్యోగాలు చేసే వారు, యువత ఎక్కువ మంది ఓ ట్రిప్‌లాగా ఎల్కతుర్తి సభకు వచ్చిన పరిస్థితి కనిపించింది. 'బీఆర్ఎస్ అంటే ఎమోషన్. మేం క్యాంపస్‌లో ఉన్నప్పుడు ఉద్యమ సభలు మిస్ కాలేదు. ఆ తర్వాత రాష్ట్రం వచ్చి మంచిగా అభివృద్ధి చెందింది. బీఆర్ఎస్ మీటింగ్ మళ్లీ కొత్త ఆశలు తెచ్చింది. అప్పటి బ్యాచ్ వాళ్లం ఫోన్లలో అనుకుని మొత్తం మీటింగ్‌కు వచ్చినం. బీఆర్ఎస్ సభ అప్పటి ఉద్యమ రోజులను గుర్తుకు తెచ్చింది' అని హైదరాబాద్‌లోని సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కోల శ్రీనివాస్ పాత రోజులను గుర్తుకు తెచ్చారు.

ఆటోవాలా చలో..

కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలతో తీవ్రంగా నష్టపోయిన వర్గాలు భరోసా కోసం బీఆర్ఎస్ సభకు తరలివచ్చాయి. ఆటో యజమానులు, డ్రైవర్లు స్వచ్ఛందంగా ఆటోల్లో ప్రజలను తీసుకుని బీఆర్ఎస్ సభకు వచ్చారు. అసంఘటితంగా ఉన్న ఆటోవాలాల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం తమ గురించి ఆలోచించకుండా వ్యవహరిస్తున్నదని ఆటోవాళ్లు వాపోయారు. 'ఉచిత బస్సు పథకాన్ని తప్పుబట్టడం లేదు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న రోజుల్లో మా జీవితాలు బాగుండె. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక మాకు అన్యాయం మొదలైంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి. బీఆర్ఎస్ మాకు ఎప్పుడూ అండగా ఉన్నది. ఉద్యమం రోజుల నుంచి మాతో కలిసి నడిచింది' అని హైదరాబాద్‌కు చెందిన లావుడ్యా రాజునాయక్ పేర్కొన్నారు.

అడ్డంకులు సృష్టించినా అంచనాలకు మించి జనం

హైదరాబాద్, ఏప్రిల్ 27 (నమస్తే తెలంగాణ): సునామీ అంటే ఎట్ల ఉంటదో మనం సముద్రంలో చూశాం.. కానీ, ఇప్పుడు జనసునామీ ఎట్ల ఉంటదో ఎల్కతుర్తిలో చూశాం. చీమలదండులా కదిలిన గులాబీ సైనికులు బీఆర్ఎస్ రజతోత్సవ సభకు జనజాతరలా కదిలివచ్చారు. కేసీఆర్ సభలంటేనే ఆషామాషీ కాదు.. పార్టీ రజతోత్సవ వేళ... దీంతోపాటు ఏడాది తర్వాత తమ నాయకుడు బహిరంగ సభకు వస్తారంటే గులాబీ కార్యకర్తలు, తెలంగాణవాదుల్లో ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. సభలు నిర్వహించడంలో దేశ రాజకీయ చరిత్రలో మరో రికార్డును కేసీఆర్ సృష్టించారు. ఎల్కతుర్తిలో ఆదివారం నిర్వహించిన సభ అత్యధిక ప్రజలు హాజరైన రాజకీయ సభగా రికార్డులకెక్కనుంది. గతంలో 2010లో వరంగల్‌లో నిర్వహించిన సభ కంటే ఈసారి ఎక్కువమంది హాజరైనట్టు రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. రాష్ట్రం నలువైపుల నుంచి పోటెత్తిన జనంతో హనుమకొండ, వరంగల్, కరీంనగర్, సిద్దిపేట వైపు ఉన్న రహదారులన్నీ ట్రాఫిక్‌జాంతో కిక్కిరిసిపోయాయి. లక్షలాది మంది పార్టీ కార్యకర్తలు, కేసీఆర్ అభిమానులు ట్రాఫిక్ జాంలో ఇరుక్కొని ఇక చేసేది లేక మొబైల్ ఫోన్లలోనే యూట్యూబ్, ఫేస్‌బుక్‌లలో తమ అభిమాన నేత ప్రసంగాన్ని చూడటం రోడ్ల పక్కన కనిపించింది. మధ్యాహ్నం ఒంటిగంటకే సభా వేదిక ముందువేసిన కుర్చీలన్నీ నిండిపోయాయి. ఇక మూడున్నరలోపే పార్కింగ్ ప్రాంతాలన్నీ కిక్కిరిసిపోయాయి. ప్రజలు భారీగా వచ్చేయడంతో వేదిక నిర్వాహకులు కేసీఆర్‌కు సమాచారం ఇచ్చారు. దీంతో కేసీఆర్ కూడా తొలుత అనుకున్న సమయానికి ముందే బయల్దేరి సభకు వచ్చారు. వచ్చిన తర్వాత కొంత సేపు సభకు వచ్చిన ముఖ్యులతో భేటీ అయ్యారు. ఇంకా జనం ట్రాఫిక్‌లోనే చిక్కుకున్నారని వేదికపై నుంచి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రకటించారు. వేదిక వద్దకు వారు చేరుకోవడానికి సహకరించాలని పోలీసులను, వలంటీర్లను కోరారు.

జనసంద్రమే..

కేసీఆర్ వేదిక వద్దకు వచ్చే సమయానికే సభాస్థలి నిండిపోయింది. కేసీఆర్ రావడం చూసి ఒక్కసారిగా కేసీఆర్‌కు అనుకూలంగా నినాదాలు చేశారు. కిలోమీటర్ల దూరంలో ఉన్నవారు కూడా పరిగెత్తుకొని వచ్చారు. కేసీఆర్ ప్రసంగం మొదలుపెట్టే సమయానికి 1300 ఎకరాల సభాస్థలం కాలు పెట్టే సందులేకుండా జనంతో నిండిపోయింది. సభ ముగిసిన తర్వాత వేదిక వద్ద నుంచి మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ముఖ్య నేతలు బయటకు వచ్చేందుకు గంటలకొద్ది సమయం పట్టింది. సభకు వచ్చిన వారు ప్రాంగణం నుంచి బయటకు వెళ్లేందుకు అర్ధరాత్రి వరకు గంటల సమయం వేచిఉండాల్సి వచ్చింది.

ఎన్నికలు లేవు.. ఉద్యమ సమయం కాదు..

సాధారణంగా ఎన్నికలప్పుడు సభలు పెట్టడం రాజకీయ పార్టీలకు రివాజు. ఆ సభలకు భారీ ఎత్తున జనసమీకరణ చేస్తుంటారు. కానీ, రాష్ట్రంలో ఇప్పుడు ఎలాంటి ఎన్నికలు లేవు. పైగా నడివేసవి. ఎండలు 40 డిగ్రీలను తాకుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కార్యకర్తలే కాకుండా ఇంత మంది జనం స్వచ్ఛందంగా కదిలిరావడం కేసీఆర్‌పై ఉన్న క్రేజ్‌కు, బీఆర్ఎస్ పార్టీపై ఉన్న అభిమానానికి నిదర్శనం. ఎన్నికలప్పుడు పార్టీ కార్యకర్తలను సమీకరించి సమావేశాలు పెడుతుంటారు. కానీ, ఈ సభకు ప్రజలు స్వచ్ఛందంగా కదిలివచ్చారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమం పట్ల ఉన్న నిబద్ధత, ఆకర్షణ, సంఘీభావం తెలపాలన్న లక్ష్యంతో ప్రజలు ఎక్కడ సభలు పెట్టినా వచ్చేవారు. కానీ, ఇది ఉద్యమ సందర్భం కూడా కాదు. అయినా లక్షలాదిగా ప్రజలు తరలివచ్చారు.



అమరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న కేటీఆర్ తదితరులు

బీఆర్ఎస్ ప్రస్థానానికి ఆ ఇద్దరే మూల స్తంభాలు

- పార్టీకి కొండా లక్ష్మణ్, ప్రొ.జయశంకర్ స్ఫూర్తి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- వరంగల్ సభకు బయలుదేరే ముందు కొండా విగ్రహం, అమరుల స్థూపం వద్ద నివాళులు
- తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ

హైదరాబాద్, ఏప్రిల్ 27 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ ఉద్యమానికి, బీఆర్ఎస్ పార్టీ ప్రస్థానానికి ఉద్యమ నేత కొండా లక్ష్మణ్ బాపూజీ, ప్రొఫెసర్ జయశంకర్ సారే స్ఫూర్తి అని, వారే మూల స్తంభాలు అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. 25 ఏండ్ల పార్టీ ప్రస్థానానికి, ఆ ఇద్దరి స్ఫూర్తితో పాటు కేసీఆర్ అందించిన నాయకత్వమే ప్రధాన కారణమని తెలిపారు. ఆదివారం ఎల్కతుర్తిలో నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు బయలుదేరే ముందు తెలంగాణభవన్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి కేటీఆర్ దండం పెట్టారు. శాసనమండలో ప్రతిపక్ష నేత మధుసూధనాచారి, పొన్నాల లక్ష్మయ్య, కార్యకర్తలతో కలిసి బీఆర్ఎస్ జెండాను ఎగురవేశారు. అనంతరం తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద, ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పాటు కోసం ప్రాణాలర్పించిన అమరవీరులందరికీ తలవంచి వినమ్ర నివాళులు అర్పిస్తున్నామని తెలిపారు. అమరవీరుల ఆశీస్సులు, పెద్దల ఆశీర్వాదాలతో మరో 25 ఏండ్లు తెలంగాణ సమాజానికి సేవచేసే అవకాశం లభిస్తుందని ఆశిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, ఎమ్మెల్సీలు నవీన్‌రెడ్డి, దాసోజు శ్రవణ్, మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి, పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

'బీఆర్ఎస్ 25 ఏండ్ల సంబురం' పుస్తకాన్ని ఆవిష్కరణ

బీఆర్ఎస్ 25 ఏండ్ల సంబురం పేరుతో రూపొందించిన పుస్తకాన్ని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని సీనియర్ పాత్రికేయులు కోటిరెడ్డి, బాలకృష్ణ, మాలతి, తేజ రూపొందించారు. తెలంగాణ ఉద్యమ కాలం నుంచి అధికారంలోకి వచ్చేంత వరకు జరిగిన ఉద్యమ ఘట్టాలను పుస్తకంలో పొందుపరిచారు.

తెలంగాణ చరిత్రలో నిలిచిపోతుంది: కేటీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 27 (నమస్తే తెలంగాణ): హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ సభ తెలంగాణ చరిత్రలో నిలిచిపోతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభివర్ణించారు. సభకు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేసిన ప్రతి ఒక్క బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు, అభిమానులకు పేరుపేరునా ఆదివారం తన ఎక్స్ వేదికగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.'తెలంగాణ నలుమూలల నుంచి తరలి వచ్చి ఈ సభను విజయవంతం చేశారని కొనియాడారు.



ఉద్యమాల పురిటిగడ్డ ఓరుగల్లు

- సభకు తరలివచ్చిన నేతలు, ప్రజలకు స్వాగతం
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

హైదరాబాద్, ఏప్రిల్ 27 (నమస్తే తెలంగాణ): ఓరుగల్లు అంటేనే ఒక చరిత్ర అని, తెలంగాణ ఉద్యమానికి అది పురిటిగడ్డ అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పేర్కొన్నారు. ఎల్కతుర్తిలో ఆదివారం జరిగిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభలో సభా వేదికపై నుంచి ఆయన స్వాగతోపన్యాసం చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు రజతోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ జన్మించిన నేల ఇది అని పేర్కొన్నారు. వరంగల్‌లో భారీ బహిరంగ సభలు పెట్టి విజయవంతం చేయడం బీఆర్ఎస్‌కే సాధ్యమని తెలిపారు. 2003, 2018లో జరిగిన బీఆర్ఎస్ గర్జనల తర్వాత జరుగుతున్న సభ ఇదేనని గుర్తుచేశారు.

చేర్యాల మీదుగా కేసీఆర్ పయనం

- బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్తేజం
- మంగళ హారతులతో ఘన స్వాగతం

చేర్యాల, ఏప్రిల్ 27 : ఎల్కతుర్తిలో ఆదివారం జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు హాజరైన పార్టీ అధినేత కేసీఆర్ తిరుగు ప్రయాణంలో రాత్రి రోడ్డు మార్గం ద్వారా బస్సులో ప్రయాణించారు. ఈ క్రమంలో కేసీఆర్ జనగామ నియోజకవర్గంలోని తరిగొప్పుల మండల కేంద్రం మీదుగా నర్మెట్ట, మద్దూరు మండలం లద్నూరు, మద్దూరు మండల కేంద్రం నుంచి చేర్యాల మండలం ముస్త్యాల, చేర్యాల పట్టణం మీదుగా వేచరేణి, కొమురవెల్లి మండల కేంద్రం నుంచి ఐనాపూర్, పోసాన్‌పల్లి మీదుగా రాత్రి పొద్దుపోయిన తర్వాత తన వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేర్యాల ప్రాంతంలోని వివిధ మండలాల గుండా వస్తున్నారని విషయం తెలియడంతో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు గ్రామాల్లో రోడ్లపైకి మంగళహారతులతో వచ్చి రెడీగా ఉన్నారు. చేర్యాలకు కేసీఆర్ చేరుకోగానే పార్టీ నాయకులు, కార్యకర్తలు పటాకులు పేల్చి స్వాగతం పలికారు. బస్సులో ప్రయాణిస్తున్న సమయంలో కేసీఆర్ రోడ్డు మార్గంలో వెళ్తూ ప్రజలను గమనిస్తూ ఆయా గ్రామాల ప్రజలకు అభివాదం తెలియజేస్తూ ప్రయాణించడంతో ప్రజలు ఎంతో సంబురపడ్డారు. కాన్వాయ్‌లో కేసీఆర్‌తో పాటు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సైతం ఉండటంతో కార్యకర్తల్లో మరింత జోష్ నెలకొంది.



మహాగర్జనను తలపించిన రజతోత్సవం

తెలంగాణ స్వర్ణకాంతులకు ప్రతినబూనిన బీఆర్ఎస్ దళం

గుండెగుండెలో ప్రతిధ్వనించిన గులాబీనాదం.. మేడారం జాతరలా పోటెత్తిన కేతనం

(ఎల్కతుర్తి నుంచి నమస్తే తెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్): ఓరుగల్లు తెలంగాణ గొంతుకై గర్జించింది. జనపోరు కెరటమై హోరెత్తింది. రాష్ట్ర సాధన ఉద్యమంలో 2010 డిసెంబర్ 16న ఇదే వరంగల్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన 'తెలంగాణ మహాగర్జన'ను తలపించేలా ఆదివారం ఎల్కతుర్తి వేదికగా బీఆర్ఎస్ రజతోత్సవ ప్రతినబూనింది. మండుటెండను సైతం లెక్కచేయక లక్షలాదిగా తరలివచ్చిన జనసంద్రం ఏనాటికైనా తెలంగాణకు రక్షణ కవచం బీఆర్ఎస్సేనని తేల్చిచెప్పింది. అశేష జనవాహిని, ఉప్పొంగిన జనసందోహాన్ని చూసిన పార్టీ అధినేత కేసీఆర్ ఉద్విగ్నభరితులయ్యారు. తెలంగాణ రాష్ట్ర సాధన మినహా తనకేవీ ప్రీతిపాత్రమైనవి కావని, అదే తనకు వెయ్యి జన్మల పుణ్యఫలమని పేర్కొనప్పుడు ఒకింత గద్గద స్వరంతో ఉన్నా... గడచిన 17 నెలలుగా తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై ఉగ్రరూపం దాల్చారు. దసరా పండుగనాడు పాలపిట్టను చూసినట్టు.. జమ్మికొమ్మను తాకినట్టు బహిరంగ సభా వేదిక మీద గులాబీ నాయకగణమే కాదు.. సభాప్రాంగణంలో ఉన్న ప్రతీ ఒక్కరూ కేసీఆర్‌ను చూసి పులకించిపోయారు. ఆయన చెప్పిన మాటలను చెవులొగ్గి విన్నారు. సందర్భం వచ్చినప్పుడల్లా ప్రతిస్పందించారు. ఎల్కతుర్తి చుట్టూ దాదాపు 20 కిలోమీటర్ల పరిధి వరకు బీఆర్ఎస్ రజతోత్సవ శోభ సంతరించుకున్నది. వరంగల్, హనుమకొండ, కాజీపేట, స్టేషన్‌ఘన్‌పూర్, నర్సంపేట, జనగామ, వర్దన్నపేట, పరకాల, హుజూరాబాద్, హుస్నాబాద్ వయా ముల్కనూర్ దాకా ఉన్న చౌరస్తాలన్నీ గులాబీమయం అయ్యాయి. పార్టీ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ ముఖ్య నేత హరీశ్‌రావు సహా ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు పార్టీ ముఖ్యనేతల ఫొటోలతో భారీ కటౌట్లు ఏర్పాటు చేశారు. ఇక సభా ప్రాంగణంలో గులాబీవనంలా జనసందోహం విరబూసింది.



కండ్లు చెదిరే ఏర్పాట్లు- మినీ టెక్నోహబ్

భారీ బహిరంగ సభలు నిర్వహించటంలో బీఆర్ఎస్ ట్రెండ్ సెట్టర్. రజతోత్సవ ఏర్పాట్లను చూస్తే అదే నిజమని మరోసారి తేలిపోయింది. ఎల్కతుర్తి బహిరంగ సభకు లక్షలాదిగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అసాధారణ ఏర్పాట్లు చేశారు. దాదాపు నెల రోజుల నుంచి పార్టీ ముఖ్యనేతలే కాకుండా దాదాపు వెయ్యి మంది గులాబీ సైన్యం కష్టపడి చేసిన ఏర్పాట్లకు ఫలితం దక్కిందనే చెప్పాలి. రాష్ట్ర నలుమూలల వచ్చే వాహనాల రూట్‌మ్యాపింగ్, అక్కడి నుంచి తిరిగి వెళ్లేప్పుడు పూర్తి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించటంతో ఎటువంటి ఇబ్బంది ఎదురుకాలేదు. ట్రాఫిక్‌జాం కాకుండా క్రౌడ్ కంట్రోల్ మేనేజ్‌మెంట్ కోసం క్రెయిన్స్‌నూ సిద్ధం చేసుకోవటం విశేషం. 'మినీ కమాండ్ కంట్రోల్' సెంటర్ నుంచి సంబంధిత రూట్లలో ఉన్న వలంటీర్స్‌కు సమాచారం ఇచ్చేందుకు చేసిన ఏర్పాట్లు విజయవంతమయ్యాయి. అలాగే సభా ప్రాంగణం చుట్టూ ఏర్పాటు చేసిన భారీ ఎల్ఈడీ (50*20) స్క్రీన్లతోపాటు ముల్కనూర్, హుజూరాబాద్, హనుమకొండ ప్రధాన రహదారులవైపే కాకుండా పార్కింగ్ స్థలాల్లోనూ మీడియం ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేయటం వల్ల ఎక్కడికక్కడ ఉన్నవారికి సౌకర్యవంతమైంది. ఇక సభాప్రాంగణం.. మహానగరాన్ని తలపించేరీతిలో మిరమిట్లు గొలిపేలా వెలుగులు విరజిమ్మాయి.

అనేక ప్రశ్నలకు సమాధానాలు..

ఎల్కతుర్తి సభా ప్రాంగణం నుంచి కేసీఆర్ అనేక ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు చేస్తున్న మోసాన్ని, ద్రోహాన్ని చీల్చిచెండాటంతోపాటు అధికార కాంగ్రెస్ పార్టీ పదే పదే కేసీఆర్ ఎక్కడున్నారంటూ చేస్తున్న వ్యాఖలకు దీటుగా సమాధానం చెప్పారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొత్తలో ఏమి మాట్లాడొద్దని కొంత కాలం ఓపిక పట్టామని ఇక సహించేది లేదని ప్రకటించారు. మరోవైపు బీజేపీపై కేసీఆర్ తనదైన శైలిలో విరుచుకుపడ్డప్పుడు జనం నుంచి అదే స్పందన వచ్చింది. కేసీఆర్ ఇన్నాళ్లుగా ఎందుకు మౌనంగా ఉన్నారన్న ప్రశ్నకు కూడా ఆయనే సమాధానం ఇచ్చినట్టయ్యింది.

రజతోత్సవం.. రణ సంతకం

బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతమైంది. ఊహించిన దానికంటే అశేషంగా జనవాహిని తరలిరావడంతో గ్రాండ్ సక్సెస్ అయింది. కిక్కిరిసిన సభ ప్రాంగణం రాష్ట్ర ప్రభుత్వంపై రణ సంతకం చేసింది. అధినేత కేసీఆర్ రణనినాదం చేశారు. కాంగ్రెస్, బీజేపీలపై సింహగర్జన చేశారు. తెలంగాణ ప్రజల పరిరక్షణకు బీఆర్ఎస్ పునరంకితం అవుతుందని పోరాట ప్రతిజ్ఞ చేశారు. అదేసమయంలో ఎట్లున్న తెలంగాణ.. ఎట్లాయిపాయేనని ఆవేదన చెందారు. మరోవైపు రెట్టించిన ఉత్సాహంతో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని అభయమిచ్చారు. ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని, అన్ని విధాలుగా తెలంగాణను బాగు చేసుకుందామని భరోసా ఇచ్చారు. ఇక నుంచి జనంలోకి వస్తానని తేల్చిచెప్పారు. కేసీఆర్ ప్రసంగిస్తున్నసేపు సీఎం.. సీఎం అని ప్రజలు నినాదాలు చేస్తూనే ఉన్నారు. సోషల్‌మీడియా వారియర్స్‌పై కేసులు పెడతారా? అని కేసీఆర్ నిలదీస్తున్నప్పుడు సభా ప్రాంగణం దద్దరిల్లిపోయింది. డైరీలో రాసి పెట్టుకుంటామని కేసీఆర్ చెప్పగానే.. రాసిపెట్టుకోవాలి.. రాసిపెట్టుకోవాలి.. అని నినదించారు.



అమరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న కేటీఆర్ తదితరులు

బీఆర్ఎస్ ప్రస్థానానికి ఆ ఇద్దరే మూల స్తంభాలు

- పార్టీకి కొండా లక్ష్మణ్, ప్రొ.జయశంకర్ స్ఫూర్తి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- వరంగల్ సభకు బయలుదేరే ముందు కొండా విగ్రహం, అమరుల స్థూపం వద్ద నివాళులు
- తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ

హైదరాబాద్, ఏప్రిల్ 27 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ ఉద్యమానికి, బీఆర్ఎస్ పార్టీ ప్రస్థానానికి ఉద్యమ నేత కొండా లక్ష్మణ్ బాపూజీ, ప్రొఫెసర్ జయశంకర్ సారే స్ఫూర్తి అని, వారే మూల స్తంభాలు అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. 25 ఏండ్ల పార్టీ ప్రస్థానానికి, ఆ ఇద్దరి స్ఫూర్తితో పాటు కేసీఆర్ అందించిన నాయకత్వమే ప్రధాన కారణమని తెలిపారు. ఆదివారం ఎల్కతుర్తిలో నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు బయలుదేరే ముందు తెలంగాణభవన్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి కేటీఆర్ దండం పెట్టారు. శాసనమండలో ప్రతిపక్ష నేత మధుసూధనాచారి, పొన్నాల లక్ష్మయ్య, కార్యకర్తలతో కలిసి బీఆర్ఎస్ జెండాను ఎగురవేశారు. అనంతరం తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద, ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పాటు కోసం ప్రాణాలర్పించిన అమరవీరులందరికీ తలవంచి వినమ్ర నివాళులు అర్పిస్తున్నామని తెలిపారు. అమరవీరుల అశీస్సులు, పెద్దల ఆశీర్వాదాలతో మరో 25 ఏండ్లు తెలంగాణ సమాజానికి సేవచేసే అవకాశం లభిస్తుందని ఆశిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, ఎమ్మెల్సీలు నవీన్‌రెడ్డి, దాసోజు శ్రవణ్, మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి, పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

'బీఆర్ఎస్ 25 ఏండ్ల సంబురం' పుస్తకాన్ని ఆవిష్కరణ

బీఆర్ఎస్ 25 ఏండ్ల సంబురం పేరుతో రూపొందించిన పుస్తకాన్ని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని సీనియర్ పాత్రికేయులు కోటిరెడ్డి, బాలకృష్ణ, మాలతి, తేజ రూపొందించారు. తెలంగాణ ఉద్యమ కాలం నుంచి అధికారంలోకి వచ్చేంత వరకు జరిగిన ఉద్యమ ఘట్టాలను పుస్తకంలో పొందుపరిచారు.

తెలంగాణ చరిత్రలో నిలిచిపోతుంది: కేటీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 27 (నమస్తే తెలంగాణ): హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ సభ తెలంగాణ చరిత్రలో నిలిచిపోతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభివర్ణించారు. సభకు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేసిన ప్రతి ఒక్క బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు, అభిమానులకు పేరుపేరునా ఆదివారం తన ఎక్స్ వేదికగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.'తెలంగాణ నలుమూలల నుంచి తరలి వచ్చి ఈ సభను విజయవంతం చేశారని కొనియాడారు.



ఉద్యమాల పురిటిగడ్డ ఓరుగల్లు

- సభకు తరలివచ్చిన నేతలు, ప్రజలకు స్వాగతం
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

హైదరాబాద్, ఏప్రిల్ 27 (నమస్తే తెలంగాణ): ఓరుగల్లు అంటేనే ఒక చరిత్ర అని, తెలంగాణ ఉద్యమానికి అది పురిటిగడ్డ అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పేర్కొన్నారు. ఎల్కతుర్తిలో ఆదివారం జరిగిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభలో సభా వేదికపై నుంచి ఆయన స్వాగతోపన్యాసం చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు రజతోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ జన్మించిన నేల ఇది అని పేర్కొన్నారు. వరంగల్‌లో భారీ బహిరంగ సభలు పెట్టి విజయవంతం చేయడం బీఆర్ఎస్‌కే సాధ్యమని తెలిపారు. 2003, 2018లో జరిగిన బీఆర్ఎస్ గర్జనల తర్వాత జరుగుతున్న సభ ఇదేనని గుర్తుచేశారు.

చేర్యాల మీదుగా కేసీఆర్ పయనం

- బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్తేజం
- మంగళ హారతులతో ఘన స్వాగతం

చేర్యాల, ఏప్రిల్ 27 : ఎల్కతుర్తిలో ఆదివారం జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు హాజరైన పార్టీ అధినేత కేసీఆర్ తిరుగు ప్రయాణంలో రాత్రి రోడ్డు మార్గం ద్వారా బస్సులో ప్రయాణించారు. ఈ క్రమంలో కేసీఆర్ జనగామ నియోజకవర్గంలోని తరిగొప్పుల మండల కేంద్రం మీదుగా నర్మెట్ట, మద్దూరు మండలం లద్నూరు, మద్దూరు మండల కేంద్రం నుంచి చేర్యాల మండలం ముస్త్యాల, చేర్యాల పట్టణం మీదుగా వేచరేణి, కొమురవెల్లి మండల కేంద్రం నుంచి ఐనాపూర్, పోసాన్‌పల్లి మీదుగా రాత్రి పొద్దుపోయిన తర్వాత తన వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేర్యాల ప్రాంతంలోని వివిధ మండలాల గుండా వస్తున్నారని విషయం తెలియడంతో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు గ్రామాల్లో రోడ్లపైకి మంగళహారతులతో వచ్చి రెడీగా ఉన్నారు. చేర్యాలకు కేసీఆర్ చేరుకోగానే పార్టీ నాయకులు, కార్యకర్తలు పటాకులు పేల్చి స్వాగతం పలికారు. బస్సులో ప్రయాణిస్తున్న సమయంలో కేసీఆర్ రోడ్డు మార్గంలో వెళ్తూ ప్రజలను గమనిస్తూ ఆయా గ్రామాల ప్రజలకు అభివాదం తెలియజేస్తూ ప్రయాణించడంతో ప్రజలు ఎంతో సంబురపడ్డారు. కాన్వాయ్‌లో కేసీఆర్‌తో పాటు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సైతం ఉండటంతో కార్యకర్తల్లో మరింత జోష్ నెలకొంది.

కేసీఆర్ వెంటే తెలంగాణ

- అన్ని వర్గాలు బీఆర్ఎస్ వైపే
- ఎల్కతుర్తిలో ఎటుచూసినా జనమే
- భారీగా తరలివచ్చిన రైతులు
- మహాసభలో అధికంగా మహిళలే
- రజతోత్సవంలో యువత సందడి

వరంగల్, ఏప్రిల్ 27 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): అన్నదాతలు, మహిళలు, యువత, విద్యార్థులు... ఇలా వర్గాల ప్రజలు బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు తరలివచ్చారు. సైకిల్, ఎండ్లబండి, మోటరు సైకిల్, ఆటో, కారు, టాటాఏస్, వ్యాను, బస్సు... వాహనం ఏదైనా, అన్నీ ఎల్కతుర్తికే చేరాయి. అనుకున్నట్టుగానే ఎవరికి వారుగా బయలుదేరి మహాసభలో కలుసుకున్నారు. ఇంటి పెద్దాయన, ఇల్లాలు, ఉద్యోగం చేసే కొడుకు, చదువుకునే బిడ్డ... తెలంగాణ రాష్ట్రాన్ని దిక్సూచిగా నిలిపిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రసంగం వినేందుకు అందరూ ఎల్కతుర్తికి చేరారు. ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు, శ్రేణులు, తెలంగాణవాదులు, కేసీఆర్ అభిమానులు లక్షలాదిగా తరలి వచ్చిన జనంతో ఎల్కతుర్తి కిటకిటలాడింది.

అన్నదాతల దారి

బీఆర్ఎస్ మహాసభకు ఊరూరా అన్నదాతలు తరలివచ్చారు. సభలో రైతులే ఎక్కువ మంది కనిపించారు. ప్రతి పల్లె నుంచి రైతులు ఉత్సాహంగా సభకు వచ్చారు. బీఆర్ఎస్ మొదటి నుంచి రైతుల పక్షాన నిలబడింది. కేసీఆర్ హయాంలోనే రాష్ట్రంలో సాగు బాగైంది. 16 నెలలుగా కాంగ్రెస్ పాలనలో అన్నదాతలు ఆగమవుతున్నారు. బీఆర్ఎస్‌తోనే భరోసా ఉంటుందని అన్నదాతలు అధిక సంఖ్యలో వచ్చారు. కేసీఆర్ హయాంలో సాగునీరు, కరెంటు, పంటలకు ధర ఉన్నదని గుర్తుచేసుకున్నరు. కేసీఆర్ ప్రసంగంతో వ్యవసాయంపై ధీమా పెరిగిందని చెప్పుకున్నారు. 'కేసీఆర్ ఉన్నప్పుడు ఎవుసం బాగుండె. ఇప్పుడు నీళ్లు వస్తలేవు. పంటలు పండలే. బోనస్ లేదు, ధర లేదు. మళ్ల కేసీఆర్ వస్తనే రైతులు మంచిగుంటరు' అని కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు చెందిన సత్యనారాయణ చెప్పారు.



సగం మంది మహిళలే

సభకు వచ్చిన వారిలో సగం మంది మహిళలే ఉన్నారు. మహిళా సంక్షేమం, కుటుంబ అవసరాలను తీర్చిన పార్టీగా మహిళల్లో బీఆర్ఎస్‌కు ఉన్న ఆదరణ ఎల్కతుర్తి సభతో తెలిసిపోయింది.'బీఆర్ఎస్ సర్కారు ఇచ్చిన పథకాలతో అన్ని కుటుంబాలు బాగున్నయి. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. బిడ్డ పెండ్లి చేసి ఏడాది అయినా కల్యాణలక్ష్మి వస్తలేదు. కాన్పుసుత అయ్యింది. దవాఖానలో అప్పుడు మా పెద్ద బిడ్డకు కేసీఆర్ కిట్ ఇచ్చిండ్రు. సర్కారు దవాఖానలో కాన్పుకు పోదామంటే మా వాళ్లు అప్పటి లెక్కలేదు వద్దన్నరు. కేసీఆర్ ఉన్నప్పుడు అన్ని మంచిగుండె. ఇప్పుడు తెర్లయింది' అని వరంగల్‌లోని పోచమ్మమైదాన్‌కు చెందిన నీలగిరి రాజమణి చెప్పారు.

సండే యూత్ జోష్

సభలో సగం కంటే ఎక్కువగా యువత ఉన్నారు. కేసీఆర్ ప్రసంగం వినేందుకు హైదరాబాద్‌తోపాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి యువత, విద్యార్థులు ఉత్సాహంగా సభకు వచ్చారు. రాజకీయాలకు దూరంగా ఉంటారనే అభిప్రాయాన్ని చెరిపివేస్తూ సభకు వచ్చిన మహిళల్లో ఎక్కువ మంది యువతులు ఉన్నారు. ఆదివారం కావడంతో ఉద్యోగాలు చేసే వారు, యువత ఎక్కువ మంది ఓ ట్రిప్‌లాగా ఎల్కతుర్తి సభకు వచ్చిన పరిస్థితి కనిపించింది. 'బీఆర్ఎస్ అంటే ఎమోషన్. మేం క్యాంపస్‌లో ఉన్నప్పుడు ఉద్యమ సభలు మిస్ కాలేదు. ఆ తర్వాత రాష్ట్రం వచ్చి మంచిగా అభివృద్ధి చెందింది. బీఆర్ఎస్ మీటింగ్ మళ్లీ కొత్త ఆశలు తెచ్చింది. అప్పటి బ్యాచ్ వాళ్లం ఫోన్లలో అనుకుని మొత్తం మీటింగ్‌కు వచ్చినం. బీఆర్ఎస్ సభ అప్పటి ఉద్యమ రోజులను గుర్తుకు తెచ్చింది' అని హైదరాబాద్‌లోని సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కోల శ్రీనివాస్ పాత రోజులను గుర్తుకు తెచ్చారు.

ఆటోవాలా చలో..

కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలతో తీవ్రంగా నష్టపోయిన వర్గాలు భరోసా కోసం బీఆర్ఎస్ సభకు తరలివచ్చాయి. ఆటో యజమానులు, డ్రైవర్లు స్వచ్ఛందంగా ఆటోల్లో ప్రజలను తీసుకుని బీఆర్ఎస్ సభకు వచ్చారు. అసంఘటితంగా ఉన్న ఆటోవాలాల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం తమ గురించి ఆలోచించకుండా వ్యవహరిస్తున్నదని ఆటోవాళ్లు వాపోయారు. 'ఉచిత బస్సు పథకాన్ని తప్పుబట్టడం లేదు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న రోజుల్లో మా జీవితాలు బాగుండె. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక మాకు అన్యాయం మొదలైంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి. బీఆర్ఎస్ మాకు ఎప్పుడూ అండగా ఉన్నది. ఉద్యమం రోజుల నుంచి మాతో కలిసి నడిచింది' అని హైదరాబాద్‌కు చెందిన లావుడ్యా రాజునాయక్ పేర్కొన్నారు.



ఎల్కతుర్తిలో గులాబీ 'ప్రభంజనం'

- ఎంతనుకొన్నారో.. అంతకుమించి వచ్చారు
- బీఆర్ఎస్ రజతోత్సవ సభకు జనసునామీ
- అంచనాకు మించి వచ్చిన యువత, మహిళలు
- హెడ్‌కౌంట్ 8.5 లక్షలు ఉందన్న ఔట్‌లేయర్
- డ్రోన్ విజువల్స్ సాయంతో లెక్కతేల్చిన ఏఐ
- 10 లక్షల కంటే ఎక్కువగా వచ్చారన్న 'గ్రోక్'
- 15 లక్షలు దాటారంటూ నెటిజన్ల కామెంట్స్

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, ఏప్రిల్ 27 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజల నుంచి ఊహించిన దానికంటే మించిన స్పందన వచ్చింది. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగాన్ని ప్రత్యక్షంగా వినడానికి సభా ప్రాంగణానికి లక్షలాది మంది ప్రజలు పోటెత్తారు. సభలోని జనాల డ్రోన్ విజువల్స్ చూసి టీవీల ముందు కూర్చున్న ప్రతీఒక్కరూ ఆశ్చర్యానికి గురయ్యారు. 8 లక్షల మంది రావొచ్చని కొందరంటే, 10 లక్షల మంది వచ్చారని మరికొందరు, 15 లక్షల మంది దాటారని ఇంకొందరు ఎవరికి వారు లెక్కలేసుకొన్నారు. ఇదే విషయమై ఏఐ టూల్స్, చాట్‌బాట్‌లను ప్రశ్నిస్తే, బీఆర్ఎస్ సభకు తక్కువలో తక్కువ 8.5 లక్షల నుంచి 10 లక్షల మందివరకు వచ్చినట్టు తేల్చాయి.

టెక్నికల్ లెక్కల ప్రకారం

బీఆర్ఎస్ సభకు ఎంతమంది వచ్చారన్న విషయాన్ని సాంకేతికంగా తెలుసుకోవడానికి ఏఐ టూల్ ఔట్‌లేయర్ ఏఐను కొందరు నెటిజన్లు వినియోగించారు. సభలోని జనం డ్రోన్ వీడియోలు, ఫొటోలను అప్‌లోడ్ చేశారు. ప్రత్యేక సాఫ్ట్‌వేర్ టూల్ ద్వారా ఒక్కో మనిషిని (హెడ్ కౌంట్) గ్రీన్ మార్క్‌గా చేసుకొని లెక్కించడం మొదలు పెట్టిన ఔట్‌లేయర్.. ఆదివారం సాయంత్రం 6.50 గంటలకు సభాప్రాంగణంలో 8.5 లక్షల మంది ఉన్నట్టు తేల్చింది. డ్రోన్ విజువల్స్‌లో కవర్ అయిన ప్రాంతాన్ని బట్టి ఈ సంఖ్యను చెప్పింది. అప్పటికే సుమారు లక్షన్నర మంది ఇంకా సభాప్రాంగణానికి చేరుకోలేకపోయారని కేసీఆర్ తన ప్రసంగంలో చెప్పారు. ఇక సభకు హాజరైన జనం గురించి ఏఐ చాట్‌బాట్ 'గ్రోక్'ను ప్రశ్నించగా 10 లక్షల కంటే ఎక్కువ మంది వచ్చారని బదులిచ్చింది. సభతో పాటు, సభాప్రాంగణం బయట ఉన్నవారు, కాంగ్రెస్ సర్కారు అడ్డగింతతో ఎల్కతుర్తి దగ్గరి వరకు వచ్చి ఆగిపోయిన వారితో కలుపుకొంటే సభకు మొత్తంగా 15 లక్షల కంటే ఎక్కువ మందే వచ్చి ఉంటారని నెటిజన్లు పోస్టులు పెట్టారు. కాగా సభకు 10 లక్షల మందివరకు వస్తారని బీఆర్ఎస్ నేతలు, శ్రేణులు అంచనా వేసుకుంటే.. అంతకుమించి జనం తండోపతండాలుగా వచ్చారంటూ సోషల్‌మీడియాలో కామెంట్లు వెల్లువెత్తాయి.

అడ్డంకులు సృష్టించినా అంచనాలకు మించి జనం

హైదరాబాద్, ఏప్రిల్ 27 (నమస్తే తెలంగాణ): సునామీ అంటే ఎట్ల ఉంటదో మనం సముద్రంలో చూశాం.. కానీ, ఇప్పుడు జనసునామీ ఎట్ల ఉంటదో ఎల్కతుర్తిలో చూశాం. చీమలదండులా కదిలిన గులాబీ సైనికులు బీఆర్ఎస్ రజతోత్సవ సభకు జనజాతరలా కదిలివచ్చారు. కేసీఆర్ సభలంటేనే ఆషామాషీ కాదు.. పార్టీ రజతోత్సవ వేళ... దీంతోపాటు ఏడాది తర్వాత తమ నాయకుడు బహిరంగ సభకు వస్తారంటే గులాబీ కార్యకర్తలు, తెలంగాణవాదుల్లో ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. సభలు నిర్వహించడంలో దేశ రాజకీయ చరిత్రలో మరో రికార్డును కేసీఆర్ సృష్టించారు. ఎల్కతుర్తిలో ఆదివారం నిర్వహించిన సభ అత్యధిక ప్రజలు హాజరైన రాజకీయ సభగా రికార్డులకెక్కనుంది. గతంలో 2010లో వరంగల్‌లో నిర్వహించిన సభ కంటే ఈసారి ఎక్కువమంది హాజరైనట్టు రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. రాష్ట్రం నలువైపుల నుంచి పోటెత్తిన జనంతో హనుమకొండ, వరంగల్, కరీంనగర్, సిద్దిపేట వైపు ఉన్న రహదారులన్నీ ట్రాఫిక్‌జాంతో కిక్కిరిసిపోయాయి. లక్షలాది మంది పార్టీ కార్యకర్తలు, కేసీఆర్ అభిమానులు ట్రాఫిక్ జాంలో ఇరుక్కొని ఇక చేసేది లేక మొబైల్ ఫోన్లలోనే యూట్యూబ్, ఫేస్‌బుక్‌లలో తమ అభిమాన నేత ప్రసంగాన్ని చూడటం రోడ్ల పక్కన కనిపించింది. మధ్యాహ్నం ఒంటిగంటకే సభా వేదిక ముందువేసిన కుర్చీలన్నీ నిండిపోయాయి. ఇక మూడున్నరలోపే పార్కింగ్ ప్రాంతాలన్నీ కిక్కిరిసిపోయాయి. ప్రజలు భారీగా వచ్చేయడంతో వేదిక నిర్వాహకులు కేసీఆర్‌కు సమాచారం ఇచ్చారు. దీంతో కేసీఆర్ కూడా తొలుత అనుకున్న సమయానికి ముందే బయల్దేరి సభకు వచ్చారు. వచ్చిన తర్వాత కొంత సేపు సభకు వచ్చిన ముఖ్యులతో భేటీ అయ్యారు. ఇంకా జనం ట్రాఫిక్‌లోనే చిక్కుకున్నారని వేదికపై నుంచి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రకటించారు. వేదిక వద్దకు వారు చేరుకోవడానికి సహకరించాలని పోలీసులను, వలంటీర్లను కోరారు.

జనసంద్రమే..

కేసీఆర్ వేదిక వద్దకు వచ్చే సమయానికే సభాస్థలి నిండిపోయింది. కేసీఆర్ రావడం చూసి ఒక్కసారిగా కేసీఆర్‌కు అనుకూలంగా నినాదాలు చేశారు. కిలోమీటర్ల దూరంలో ఉన్నవారు కూడా పరిగెత్తుకొని వచ్చారు. కేసీఆర్ ప్రసంగం మొదలుపెట్టే సమయానికి 1300 ఎకరాల సభాస్థలం కాలు పెట్టే సందులేకుండా జనంతో నిండిపోయింది. సభ ముగిసిన తర్వాత వేదిక వద్ద నుంచి మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ముఖ్య నేతలు బయటకు వచ్చేందుకు గంటలకొద్ది సమయం పట్టింది. సభకు వచ్చిన వారు ప్రాంగణం నుంచి బయటకు వెళ్లేందుకు అర్ధరాత్రి వరకు గంటల సమయం వేచిఉండాల్సి వచ్చింది.

ఎన్నికలు లేవు.. ఉద్యమ సమయం కాదు..

సాధారణంగా ఎన్నికలప్పుడు సభలు పెట్టడం రాజకీయ పార్టీలకు రివాజు. ఆ సభలకు భారీ ఎత్తున జనసమీకరణ చేస్తుంటారు. కానీ, రాష్ట్రంలో ఇప్పుడు ఎలాంటి ఎన్నికలు లేవు. పైగా నడివేసవి. ఎండలు 40 డిగ్రీలను తాకుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కార్యకర్తలే కాకుండా ఇంత మంది జనం స్వచ్ఛందంగా కదిలిరావడం కేసీఆర్‌పై ఉన్న క్రేజ్‌కు, బీఆర్ఎస్ పార్టీపై ఉన్న అభిమానానికి నిదర్శనం. ఎన్నికలప్పుడు పార్టీ కార్యకర్తలను సమీకరించి సమావేశాలు పెడుతుంటారు. కానీ, ఈ సభకు ప్రజలు స్వచ్ఛందంగా కదిలివచ్చారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమం పట్ల ఉన్న నిబద్ధత, ఆకర్షణ, సంఘీభావం తెలపాలన్న లక్ష్యంతో ప్రజలు ఎక్కడ సభలు పెట్టినా వచ్చేవారు. కానీ, ఇది ఉద్యమ సందర్భం కూడా కాదు. అయినా లక్షలాదిగా ప్రజలు తరలివచ్చారు.

8 | నమస్తే తెలంగాణ
హైదరాబాద్
సోమవారం 28 ఏప్రిల్ 2025
www.ntnews.com

చె లి మె

తెలంగాణ ప్రజలకు భాష ఓ పిలుపు మాత్రమే కాదు. చరిత్ర మారినా చెదరని అస్తిత్వం. అందుకే తెలంగాణ ఘన సాహిత్యానికి పెద్దపీట వేస్తూ చెలిమెను నిర్వహిస్తున్నది మన పత్రిక. అలిసిసొలసిన వేళల్లో కళారూపాలైనా, పోరుబాటల్లో పాటలా మారినా, ఆత్మగౌరవాన్ని కథతో నినదించినా... తనదైన శైలి తెలంగాణది. ఆ సాహిత్యంలో మీకు ఎలాంటి అభిరుచి ఉన్నా, కలాన్ని కదిలించండి. ఆసక్తిగా, సూటిగా తెలంగాణ సాహిత్యానికి సంబంధించిన రచనలు చేయండి... editpage@ntnews.com




దీర్ఘ నిట్టూర్పు

ఆత్మలు అమ్ముకున్నాక
ఆస్తుల మత్తు కమ్ముకుంటది
తలపులు గంపగుత్తకు చెల్లిపోయాక
విలువలు సింహాసనం
కింద పాతరౌతయి
భావనలు ఊడిగానికి మరిగాక
సృష్టులు కోతిబొమ్మలై
వనాన్ని చెరుస్తయి
ఆశలకు తోకలు మొలిచాక
ఆశయాలు నేల విడిచి వెళ్లిపోతయి
బుల్లెట్ ప్రూఫ్ అందలం ఊరేగిస్తది

దంచే పంచ్ డైలాగ్‌లకు
చప్పట్లు మోగాక
మందార మకరంద మాధుర్యమున
భాషించు నెవడు
సిద్ధమైన, వెల్ల వేసిన
స్క్రిప్ట్ వల్లింపులున్నాక
హరిశ్చంద్రుని సత్య నియమమే ఏల
పక్షి స్వేచ్ఛా రెక్కలు విరిచి
చెట్టు తల్లి, పిల్ల వేళ్ళు నరికి
నదికి నవ్వుల నురుగుల అద్దకం
సముద్ర మీదిన
కాగితప్పడవల నిండారా
త్రిజోరీల రాక

స్వేదం
పెరుగన్నంలో కలిసిపోతున్నదే
నిట్టాడు కూల్చి
దోషిగ నిలబెట్టున్నరే
ఒప్పుల కుప్ప నుంచి
అప్పుల కుప్పల మునిగినమే
వెంటాడే, వేటాడే లక్ష్యాల
రెండు కళ్ళ సిద్ధాంతపు బాటనే

హరిణ మరణపు వేళ,
మానిషాద శోకం
ఏ మనిషికైనా చేరేనా
మూగ నిగళాల గొంతు
పెకలించేనా



చెంగల్వ

నేటి తెలుగు కవిత్వాన్ని ఐదారు దశాబ్దాల కిందటి కవిత్వంతో పోల్చి చూస్తే, అందులో చెప్పుకోదగిన పరిణతి ఏర్పడిందన్నది వాస్తవమే. అయితే, దానికి కారణం చాలావరకు కాలానుగతమైనదే అని చెప్పాలి. సంప్రదాయ రచనారీతి నుంచి పక్కకు తొలగి, అభివ్యక్తి విధానంలో కొత్తదనం, ఔన్నత్యం సాధించడమన్నది ఇతర భారతీయ భాషల్లో ఎలా జరిగిందో తెలుగులో కూడా అలానే జరిగింది. అయినా ఇది సంతోషించదగిన విషయమే. కానీ, తెలుగు కవిత్వంలో వస్తువైవిధ్యం, శిల్పవైవిధ్యం పెరగాలి. ఈ రెండు వైవిధ్యాలు ఇప్పుడు లేవా? అని ప్రశ్నిస్తే ఎందుకు లేవు, ఉన్నాయి. కానీ, అవి ఒక పరిమితికి లోబడి వృత్తపరిధిని దాటలేకపోతున్నాయి, అన్నది సమాధానం.

పరిధి దాటని తెలుగు కవిత



ఇతర భాషల్లోని కవిత్వంలో చోటుచేసుకుంటున్న వస్తుశిల్పాల్లోని వైవిధ్యాన్ని పరిశీలిస్తే తప్ప ఈ సత్యాన్ని గ్రహించలేం. ఆంగ్లకవిత్వాన్ని, బెంగాలీ, అస్సామీ, ఒడియా, పంజాబీ, కన్నడం, తమిళం, మలయాళం లాంటి భారతీయ భాషల కవిత్వ ఆంగ్లానువాదాలనూ ఉన్నత స్థాయి పత్రికల్లో చదవడం ద్వారా ఈ ఉటంకింపు (statement) లోని సత్యాన్ని రూఢి చేసుకోవచ్చు. ఆ పత్రికల్లో తెలుగు కవితల ఆంగ్లానువాదాలు అత్యంత అరుదుగా అచ్చవుతాయి. కాబట్టి జాతీయ, అంతర్జాతీయ స్థాయి కవిత్వాన్ని చదవడమే కాకుండా దాన్ని జాగ్రత్తగా పరిశీలించాలన్న మాట. లేకపోతే ఆ భాషల కవిత్వంలోని కొత్త ధోరణులు (new trends) మనకు పరిచయం కావు. వాటిని చదివితే తప్ప, కవిత్వాన్ని ఇట్లా కూడా రాయొచ్చా అని విస్తుపోయే అవకాశం ఎక్కడినుంచి వస్తుంది!? ఏదైతే మన మస్తిష్కానికి తెలియదో, దాన్ని మన కళ్లు దర్శించలేవు (What your mind does not know, your eyes cannot see) అన్నాడొక మహానుభావుడు. కొత్త రీతులతో పరిచయం (exposure) మనం కూడా కొత్తపుంతలు తొక్కేలా చేసి, ప్రయోజనాన్ని చేకూర్చుతుంది.

> ‘పద్ధతులను/ధోరణులను’ అనుసరిస్తూ రాసినంత మాత్రాన ఎవరి రచనలైనా కాపీ రచనలు అయిపోవు. తెలుగు కవిత్వపు స్థాయి ఇతర భాషల్లో కన్న తక్కువగా ఉన్నదని అనడం లేదు. వస్తువైవిధ్యం, శిల్ప వైవిధ్యం పెరగాలనేదే ఇక్కడ చెప్పదల్చుకున్న ముఖ్య ఉద్దేశం.

ఎప్పుడైతే సామాజికత, సామాజిక ప్రయోజనం, సామాజిక స్పృహ కవిత్వంలో తప్పనిసరిగా ఉండవలసిన అంశాలు అనే అభిప్రాయాన్ని స్థిరపరచుకుంటామో, అప్పుడే మన కవిత్వంలో వస్తువులు సగానికి పైగా అదృశ్యమవుతాయి. అదేవిధంగా ప్రేమ, బాల్యం, అమ్మ, నాన్న, పుట్టిన ఊరు వీటి గురించే పదేపదే రాయడం వల్ల అవి అరిగిపోయిన వస్తువులుగా మారిపోతాయి.. మారిపోయాయి కూడా. సామాజికతను కలిగిన వస్తువులతో కవిత్వం రాయడం మంచిదే కానీ, తక్కినవి తప్పకుండా నిరసించదగినవి అని అనలేం కదా! కాబట్టి, అన్నిరకాల అంశాలనూ స్వీకరించగల దృక్పథాన్ని అలవర్చుకుంటే, కవిత్వంలో వస్తువైవిధ్యం పెరుగుతుంది. ఒకే వస్తువును తీసుకుని కవితలు రాయడమనేది సాధారణంగా జరగదు కానీ, ‘ఒకే రకానికి చెందిన’ వస్తువులను తీసుకుని రాయడం ఇప్పుడు తరచుగా జరుగుతున్నది. పర్సనల్ కవిత్వం, కంప్లయింట్ కవిత్వం, టెంప్లేట్ కవిత్వం పుంఖానుపుంఖాలుగా వెలువడుతున్నాయి. రాయడానికి ఈ ప్రపంచంలో కొన్ని వందల వస్తువులున్నా అవే అవే అంశాలను మళ్లీ మళ్లీ ఎంచుకోవడం సాధారణమైపోయింది. పాత అంశాలనే వస్తువులుగా స్వీకరించినా శైలిలో గాని, శిల్పంలో గాని ఏదైనా కొత్తదనాన్ని ప్రవేశపెడితే, అది కొంతవరకు నయం. అలా కానిపక్షంలో కొంతకాలం తర్వాత మన కవిత్వంలో మొనాటనీ (ఏకరూపత తాలూకు విసుగు) ఏర్పడుతుంది.

శిల్పంలో విశిష్టతను సాధించడం కష్టమైన పని. కానీ, శ్రేష్ఠమైన శిల్పం వల్లనే కవిత్వానికి గరిమ సిద్ధిస్తుంది. ఒక వ్యక్తిని కవిగా చేసేది శిల్పమే. శిల్పశ్రేష్ఠత ప్రతిభకు నిదర్శనం అన్నది వివాదరహితమైన విషయం. మంచి వస్తువును స్వీకరించేందుకు ప్రతిభ అవసరం లేదని కూడా చెప్పవచ్చు. మంచి వస్తువును ఎంచుకుని దాన్ని సమర్థవంతంగా నిర్వహించడంలో ప్రతిభ ఉంటుంది కానీ, కేవలం వస్తువును ఎంపిక చేసుకోవడంలోనే ఉండదు. కవిత్వం కోసం మంచి వస్తువులను స్వీకరిస్తే అది కవిని ‘మంచి వ్యక్తి’గా, లేదా అభ్యుదయ వ్యక్తిగా నిలబెట్టే అవకాశముంది. శిల్పం చాలా ముఖ్యమైనదని చెప్పినంత మాత్రాన వస్తువును చిన్నచూపు చూసే అవసరం లేదు. వస్తువు, శిల్పం రెండూ బాగుండాలి. కానీ, మనం అనుకునేవే మంచి వస్తువులు కానవసరం లేదని గ్రహించాలి. కళ, శిల్పం అనే మాటలు ఇవాళ తిట్టుపదాలైపోయి, వస్తువు, సామాజికతలు అధిక అభిమానాన్ని చూరగొంటున్నాయి. ఒకవేళ సామాజికత అవసరం అని చెప్పినా, అది ఒకే రకమైనదిగా ఎందుకుండాలి? బడుగు జీవుల మీద సహానుభూతితో రాయడం, సంపన్నులనూ దోపిడీదారులనూ విమర్శిస్తూ, నిరసిస్తూ రాయడం, లోకంలోని అన్యాయాలను అపసవ్యతలను చీల్చి చెండాడటం వీటిని మాత్రమే సామాజికతతో కూడిన రచనా విధానాలుగా పరిగణించాలా? సమాజంతో సంబంధం కలిగి ఉన్న మరెన్నో ఇతర విషయాలను కవితా వస్తువులుగా ఎన్నుకుంటే, సామాజికతను చొప్పించడంతో పాటు వైవిధ్యాన్ని చూపినవాళ్లమవుతాం. ఉదాహరణకు, ఏనుగు నరసింహారెడ్డి రాసిన ‘గాయపడ్డాకే’ అనే కవితను పరిశీలిద్దాం. అందులోని కొన్ని పంక్తులను ఇక్కడ ఇస్తున్నాను. చదవండి:

> దారిలో నడుస్తుంటే
> ‘చక్కగా నడవరాదా’ అంటారొకరు
> వాహనం మీద పోతుంటే
> డ్రైవింగ్ ఎక్కడ నేర్చుకున్నావంటారొకరు
> ఏదైనా వస్తువు ధర అడుగుతుంటే
> నీకు బేరం చేయడం వచ్చా అని
> దెప్పిపొడుస్తుంది ఆవిడ
>
> అన్ని చురకత్తుల్ని
> తప్పించుకోవాలనుకుంటాను
> చివరికి
> గాయపడ్డాకే ఇల్లు చేరుకుంటాను
> ఈ కవితలో సామాజికత లేదని చెప్పగలమా?

ఇటువంటి కవితలు మరెన్నో కూడా మన సాహిత్యంలో ఉంటాయి. దీన్ని కేవలం ఒక శాంపిల్‌గా చూపిస్తున్నాను. కవిత్వంలో సామాజికత లేనంత మాత్రాన కవిత్వ ఊహలోని విశిష్టతను, వినూత్నత్వాన్ని ఇష్టపడకూడదా? ఏ కొత్తదనమూ లేని, అరిగిపోయిన వస్తువులతో రాసిన కవిత్వాన్ని అభిమానిస్తాం కానీ, కల్పనలో వైవిధ్యాన్ని చూపించే కవితలను సామాజికత లేదనే నెపంతో తిరస్కరిస్తాం చిత్రంగా! కేవలం నవ్యత కారణంగానైనా అటువంటి కవిత్వాన్ని అభినందించవచ్చు. శంభు ఆర్ రాసిన ఆంగ్ల కవితకు తెలుగు అనువాదంలోని ఒక భాగాన్ని ఇస్తున్నాను. చదివి, వస్తువులోని variety ని ఆనందించండి.

> ఫుట్ పాత్ మీదనుండి
> రోడ్డుమీదికి అడుగు వేస్తూ,
> పెద్ద వానచినుకులను
> సామూహిక ఆత్మహత్యల నుండి
> రక్షించేందుకు నా గొడుగును విప్పుతాను
> ఆభిజాత్యం అతిగా వున్న చినుకులు
> పైన మెరిసే లోహపు శలాక మొనమీద దూకి
> తమను తాము అంతమొందించుకుంటాయి
> మిగతావి టప్పుమని మెత్తని శబ్దం చేస్తూ
> నల్లని గుడ్డమీద పడుతై

సామాజికత అనే విషయాన్ని పక్కనపెట్టి చూస్తే, as (లా గా)ను వస్తువు చేసుకుని ఆంగ్ల కవితను రాశాడొకాయన! అదేవిధంగా మరి (Then?) అనేది ఒక ఆంగ్లకథకు శీర్షిక. నిజానికి ఈ రెండు ఆత్మాశ్రయ రచనలు కావు. సమాజపు పోకడలతో పరోక్షమైన సంబంధం కలిగి ఉన్నవే. Then అనే ప్రశ్నను ఇతివృత్తం చేసుకొని కథను అల్లడం ఎంత అపురూపమైన విషయం! ఈ కవిత, కథలు జాతీయ స్థాయిని కలిగిన ప్రసిద్ధ పత్రికల్లో వచ్చాయి. ఇట్లా అరుదైన చిన్న అంశాలను వస్తువులుగా, ఇతివృత్తాలుగా చేసుకుని వాటి చుట్టూ మంచి శిల్పాన్ని అల్లుతూ రచనలు చేయడం వస్తువైవిధ్యానికి, శిల్పవైవిధ్యానికి తోడ్పడుతుంది. అయితే, అలా రాయడం వల్ల సమాజానికి ఏం ప్రయోజనం చేకూరుతుంది, అనే ఒక ప్రశ్న తలెత్తుతుంది ఇక్కడ. సమాజానికి పెద్దమొత్తంలో చేకూరకపోయినా సాహిత్యానికి చేకూరుతుంది కదా అంటే, అది వృథా అనేవాళ్లుంటారు మనలో చాలామంది. అంటే ఒకే పద్ధతిలో డైరెక్ట్‌గా రాసినవే మంచివి అని అర్థం. ఇట్లాంటి వైఖరి వలన తెలుగు కవిత్వంలో వస్తుశిల్పాల వైవిధ్యం కొరవడుతున్నది.

> ఒకే వస్తువును తీసుకుని కవితలు రాయడమనేది సాధారణంగా జరగదు కానీ, ‘ఒకే రకానికి చెందిన’ వస్తువులను తీసుకుని రాయడం ఇప్పుడు తరచుగా జరుగుతున్నది. పర్సనల్ కవిత్వం, కంప్లయింట్ కవిత్వం, టెంప్లేట్ కవిత్వం పుంఖానుపుంఖాలుగా వెలువడుతున్నాయి. రాయడానికి ఈ ప్రపంచంలో కొన్ని వందల వస్తువులున్నా అవే అవే అంశాలను మళ్లీ మళ్లీ ఎంచుకోవడం సాధారణమైపోయింది.



ఎలనాగ




అవును, కథ చెప్పడం ఒక కళ. తాను కథ చెప్పి, పిల్లల చేత కథాకథనంగా చెప్పించడం మరొక గొప్ప కళ. తాను ఉపాధ్యాయుడిగా ఉన్నప్పుడు విద్యార్థులకు ఒకవైపు పాఠాలు బోధిస్తూనే విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతకు పదునుపెట్టి వారిచేత ఉపాధ్యాయులు ఎన్నో రచనలను చేస్తున్నారనేది నిస్సందేహం. ఆ కోవలోకి చెందిన బాల కథకులు, బాల సాహిత్యానికి పెద్దన్న, దిక్సూచి గరిపల్లి అశోక్. తాను ఉపాధ్యాయుడిగా పదవీ విరమణ చెందినా, పిల్లలతో తనకున్న అనుబంధాన్ని మరిచిపోలేదు. అందుకే, పిల్లలు చేసిన అల్లరి, ఆటపాటలను మదిలో భద్రపరిచారు. వాటిని నెమరు వేసుకుంటూ బడిలో జరిగిన సన్నివేశాలను చక్కటి కథల రూపంలో మనకు అందిస్తున్నారు. ఇది ఆయనకు కొట్టిన పిండి.

కథ చెప్పడం ఒక కళ

అశోక్ రాసిన కథలన్నీ చదువుతుంటే నాటి జ్ఞాపకాలు ఒకసారి మదిని ముసురుకుంటాయి. మనకు మనమే మళ్లీ బాల్యంలోకి వెళ్లిపోతాం. అలాంటి చక్కటి కథకుడు గరిపెల్లి అశోక్ . ఆయన కలం నుంచి జాలువారిన 11 కథల సంపుటి ‘గోటీలాట’. ‘బఠాణీలు’ కథలో ఒంటరిగా ఉన్నప్పుడు ఒకరే తినాలి, స్నేహితులతో ఉన్నప్పుడు, అందరు కలిసి తినాలి ఒకరికొకరు ఇచ్చి పుచ్చుకునే ధోరణిని వివరించారు. ఇది విద్యార్థులకు చక్కటి సందేశం. మరో కథ ‘పిప్పరమెంటు’ ఈ కథలో ఒకటే చాక్లెట్‌ను ఇద్దరూ తీసుకోవాలని టీచర్ చెప్తుంది. అప్పుడు కాకి ఎంగిలి చేసి ఒకే చాక్లెట్‌ను పరసర్ప సహకారంతో విద్యార్థులు ఇద్దరు పంచుకుంటారు. విద్యార్థుల్లో పరస్పర సహకార భావం పెంపొందించేలా కథను చెప్పటం అభినందనీయం.

పుస్తకాల్లో ఉన్నది మాత్రమే చదువు కాదని, అంతకుమించి బతుకు పాఠాలు మరెన్నో ఉంటాయని ‘ఎండ్రికాయలు-చేప’ కథలో పాఠకులు తెలుసుకుంటారు. ఉపాధ్యాయులకు, విద్యార్థులకు మధ్య చక్కటి అనుబంధాన్ని తెలిపే మరో కథ ‘మక్క కంకులు’. పిల్లలు ఆడే గోటీలతో లెక్కల మాస్టారు సురేష్ గణిత బోధనకు ఉపయోగించడం అతని సృజనాత్మకతకు నిదర్శనం. ఇలా చెప్పుకుంటూ పోతే ‘గోటీలాట’ పుస్తకంలోని ప్రతీ కథ ఒక ఆణిముత్యమే. అందుకే ‘గోటీలాట’ ఈ కథల సంపుటి అందరూ తప్పక చదవాల్సిందే. ఇందులో ఉన్న ప్రతీ ఒక కథ ఒక మంచి సందేశాన్ని అందించింది. ఇలాంటి కథలు మరెన్నో అశోక్ సార్ కలం నుంచి జాలువారాలని కోరుకుంటూ రచయితకు శుభాకాంక్షలు.



యాడవరం రేవంత్ గౌడ్
94417 62105

మంచుకొండల్లో యజ్ఞకుండాలు

ఎవరు పోసిన క్రోధాజ్యమో
ఎవరు రాజేసిన మహాయజ్ఞమో
ఇది పనిగట్టుకొని, పగబెట్టుకొని
సర్పాలను చంపాలనుకునే
జనమేజయ యజ్ఞం కాదు
ప్రాణాలను ప్రమిదలుగా
సామాన్యులను సమిధలుగా మార్చే
నిర్జన కోరికల దుర్జనుల యజ్ఞమిది

మంచుకొండలు యజ్ఞకుండాలైతే
మత మంత్రోచ్చారణతో
కొబ్బరికాయలా పగిలిపోవాలనో
తుపాకీ తూటాలకు పువ్వులా రాలిపోయి
నైవేద్యంగా మారిపోవాలనో
భార్యలెవరైనా తమ భర్తలను కోరుకుంటారా?
ఓట్లదండలేసుకునే రాజకీయ దేవతలకు



మొగుళ్లను మొక్కుబడిగా అర్పించుకుంటారా?
కాళ్లపారాణింకా చెదరకముందే
ఉగ్రవాదం
రక్తపారాణిని అదుముతుంటే
నదులను ఆపినంత తేలికగా
కన్నీటి కాలువలను ఆపగలమా?

ఇప్పుడు భార్యల హృదయాలు
లోతు చెప్పలేని అగాధాలు
హింసాపాచికలు యమపాశాలై ప్రాణాలను తోడేస్తే
నూరేళ్లు కలిసుందామని
కళ్లల్లో ముద్రించుకున్న భర్తల ప్రతిరూపాలు
వారికన్నీటి కడలిలో నిమజ్జనం చేసి
గుమ్మడికాయలా పగిలిపోయే తమ గుండెకాయకు
ఏడుపు ముడులేసుకొని ఎవరూరుకుంటారు?
ఏ దిక్కూతోచక ఎలా మిగిలిపోతారు?


(కశ్మీర్ ఉగ్రవాదుల చేతుల్లో భర్తను కోల్పోయిన నవవధువు బాధను చూసి రాసిన కవిత)



సందీప్ వొటారికారి
93902 80093

‘అన్యాయాన్ని ఎదిరించేటోడు నాకు ఆరాధ్యుడు’ అన్నారు ప్రజాకవి కాళోజీ నారాయణరావు. ముఖ్యంగా పాలకవర్గాలు ప్రజలపై అణచివేత ధోరణి అనుసరిస్తున్నప్పుడు, నయవంచనకు పాల్పడినప్పుడు ప్రశ్నించే గొంతుల నుంచి వెలువడే అక్షరాలే ప్రజల పోరాటానికి అస్త్రాలుగా నిలుస్తాయి. కానీ, సమకాలీన సమాజంలో ప్రభుత్వాలు, పాలనాతీరుపై రాస్తున్న సాహిత్యం అరుదుగానే కనిపిస్తున్నది. ఈ నేపథ్యంలో కవి, రచయిత విశ్వనాథుల పుష్పగిరి రాసిన ‘రేవనాలు’ కవితా సంపుటి ప్రత్యేకతను సంతరించుకున్నది. తెలంగాణలో కాంగ్రెస్ 16 నెలల పాలనలోని 16 అంశాలపై పుష్పగిరి కవితలు రాశారు. గతించిన చరిత్రలోని పాలకులపై పుంఖానుపుంఖాలుగా పుస్తకాలు రాసే కవులు, రచయితలు ఉన్నారు. కానీ, సిట్టింగ్ సీఎం రేవంత్‌రెడ్డిది రోకుతప్పిన పాలన అంటూ ధిక్కార స్వరం వినిపించిన కవి పుష్పగిరి.

రోకు తప్పిన పాలనపై ‘రేవనాలు!’



విశ్వనాథుల పుష్పగిరి స్వస్థలం నల్లగొండ జిల్లా, నార్కట్‌పల్లి మండలం, బ్రాహ్మణవెల్లంల గ్రామం. విశ్వనాథుల పిచ్చయ్య, జంగమ్మకు పుష్పగిరి మూడో సంతానం. పుష్పగిరి తండ్రి పిచ్చయ్య కమ్మరి కొలిమి వద్ద పని చేసుకుంటూనే పద్యాలు, పాటలు ఆలపించేవారు. ఈ నేపథ్యంలో విశ్వనాథుల పుష్పగిరికి సాహిత్యం పట్ల ఆసక్తి కలిగింది. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున సాగుతున్న సమయంలో 2012 సమయంలో ‘నరమాంస భక్షణ’ పేరుతో ఓ పుస్తకాన్ని ప్రచురించారు. అవినీతి, దోపిడీ, క్రూరత్వం తదితర అంశాలను ప్రస్తావిస్తూ మనిషి నైజాన్ని ఎండగట్టారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ‘కైవారం’ అనే పుస్తకం ప్రచురించారు. ఇందులో తెలంగాణ గ్రామీణ వృత్తి జీవితాలను ఆవిష్కరించారు. కాంగ్రెస్ ఇచ్చిన అలవికాని హామీలు చూసి... అద్భుతమేదో జరుగుతుందని ఆశపడ్డ జనం ఆ పార్టీకి అధికారం కట్టబెట్టారు. అద్భుతం జరగడం సంగతి పక్కనపెడితే అంధకారం అలుముకుంది. ప్రజల జీవితాలు దుర్భరంగా మారిపోయాయి.

> ఎవరిని కదిలించినా ఆవేదనతో తమ గోసను వెళ్లగక్కుతున్నారు. చిరువ్యాపారులు, ఆటోవాలాలు, కార్మికులతో మమేకమైనప్పుడు తనలో కలిగిన స్పందనను పుష్పగిరి కవితలుగా రాశారు. ప్రజల తరపున గొంతుకను వినిపించేందుకు, జనం ఆవేదనకు అక్షరరూపం ఇచ్చేందుకు నడుంకట్టారు. ప్రజాగ్రహానికి కవిత్వ రూపమిచ్చారు.

వ్యంగ్య విమర్శలు అనే మాటకు తెలంగాణ గ్రామీణ మాట ‘రేవనాలు’. స్వచ్ఛమైన పచ్చిపాల వంటి మట్టిమనుషుల మాటను తన పుస్తకానికి పేరుగా పెట్టుకోవడంలోనే కవి అభిరుచిని అర్థం చేసుకోవచ్చు. కాంగ్రెస్ 16 నెలల పాలనలో ప్రజలు అనుభవిస్తున్న కష్టాలను 16 కవితలుగా ఆవిష్కరించారు. సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ తొలి పర్యటన నుంచి తెలంగాణ తల్లి విగ్రహం మార్పు, లగచర్ల లడాయి, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో పర్యావరణ విధ్వంసం వరకు... ఇలా ప్రతీ అంశాన్ని తన కవితలకు ఇతివృత్తాలుగా మలుచుకున్నారు. ప్రముఖ కవి, విమర్శకుడు అంబటి సురేంద్రరాజు పుస్తకాన్ని ఆవిష్కరించారు. కవి, రైతు నారాయణదాసు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పలువురు కవులు, రచయితలు రేవనాలు పుస్తకం సరైన సమయంలో ప్రజలకు ఓ అక్షరాయుధాన్ని అందించిందని కొనియాడారు. తెలంగాణలో ప్రజల తరఫున కవులు గొంతెత్తాల్సిన ఆవశ్యకతను అంబటి సురేంద్రరాజు ఈ సందర్భంగా వివరించారు. ‘కవులు ఆగమై పదవులు, అవార్డుల కోసం ప్రభుత్వ పాదాల వద్ద చేరారు. కవులు అని చెప్పుకొనే కుకవుల, నామమాత్ర కవుల నుంచి తెలంగాణ సమాజం జాగ్రత్తగా ఉండాలి. విశ్వనాథుల పుష్పగిరి లాంటి కవులు స్వతంత్రంగా, ఏ సంఘాలతో సంబంధం లేకుండా ప్రజల పక్షాన నిలబడడం గొప్ప విషయం. నిద్రపోతున్న సమాజాన్ని మేల్కొల్పాల్సిన బాధ్యత కవుల మీద ఉంది. పుష్పగిరి సాహిత్యం వంటి కవనధారను కాపాడుకోవాలి. ఈ పుస్తకాన్ని 33 జిల్లాల్లో ఆవిష్కరించాలి’ అని చెప్పారంటేనే తెలంగాణ సమాజంలో ‘రేవనాలు’ ఎంతటి ప్రభావవంతమైనదో అర్థం చేసుకోవచ్చు.

అసెంబ్లీ ఇప్పుడు అర్రాజు పాడుతున్న మేకల మండి, ఢిల్లీకి కప్పంగడుతున్న గోదురు కప్ప... చరిత్రలో ఏకైక ప్రీపెయిడ్ ముఖ్యమంత్రి, నాలుగున్నరకోట్ల మంది నిన్ను సాపిస్తున్నప్పుడు... నువ్వు ఎవరిదో సావు కోరుకుంటున్నవంటే.. నీ నడిమంత్రపు సిరి ఎంత గావరవెడ్తుందో, నిజమే.. నీ పెట్టుబడులన్నీ దిల్‌సుఖ్‌నగర్ విమానాశ్రయాలే, దేవాన దేవుండ్ల మీద నువ్వు పెట్టిన వొట్లన్నీ.. కాన్సిలైన ఓట్లల్ల చేరిపోయినయి, గూట్లె దీపంపెట్టి.. గుళ్లె లింగాన్ని మింగకు, కోటి రతనాల వీణ కాదిది.. కొంగలు దొక్కిన పొలం... ఇలా ఒక్కో కవితను ఎంతో భావోద్వేగంతో రాశారు. తెలంగాణ రక్తంలో ఉన్న తిరుగుబాటు మనస్తత్వం, ధిక్కార నైజం పుష్పగిరిలో కనిపిస్తున్నది. ప్రజలకు పోరాటతత్వాన్ని కూడా బోధించిన పద్ధతి ఆకట్టుకుంటుంది. అతడి కవితలలో కాళోజీ, శ్రీశ్రీ, అలిశెట్టి శైలి గోచరిస్తున్నది. రాజీపడని మనస్తత్వంతో ప్రజల తరపున పుష్పగిరి మరిన్ని కవితాపుష్పాలు విరబూయించాలని ఆశిద్దాం.




ఇనుగుర్తి సత్యనారాయణ
97046 17343



మానవత్వం మంటగలిసింది

బాంబులెన్ని పేలినా..
భవనాలెన్ని కూలినా..
శరీరాలెన్ని చీలినా..
అసువులెన్ని రాలినా..
నేర్చుకోలేదింకా మనం ఏ పాఠం..!
సంయమనం పాటిస్తాం..
శాంతిమంత్రం జపిస్తాం..
దవాఖానల్లో చేర్పిస్తాం..
ఓ కన్నీటి బొట్టు రాల్చేస్తాం..
మరునాడు మరణాల సంఖ్య చాటేస్తాం..
ఆ తరువాత విషయాన్ని దాటేస్తాం..
బాంబనేది పిచ్చివాడి చేతిలో ఓ రాయి..
ఎవడు విసిరినా, వాడు మనకు పరాయి..
ఓ స్వప్న, ఓ వినోద్..
ఓ రఫీక్, ఓ ఎజాజ్..
మనిషెవరైనా.., మతమేదైనా...!
మారణహోమం మసి చేసింది..!
మానవత్వం మంటగలిసింది..!



వీపూరి శ్రీనివాస్
98498 93426



గాయం

రాత్రి గాయం తెల్లారకముందే మానాలి
రాత్రి వేళ మందులు దొరకవు
కిటికీ ఆవల కురిసే వెన్నెలే లేపనమవ్వాలి

కిటికీ లోపల నాలుగు గోడల మధ్య చీకటిలో ఆమె

మానినా మానకపోయినా
మోములో నవ్వులు రువ్వాలి
వాకిట్లో సంధ్య రాకముందే ముగ్గు పడాలి
ఆమె నిత్య జీవన చిత్రం!



గిరి ప్రసాద్ చెలమల్లు
94933 88201

వాట్ ఏ 'పవర్‌ఫుల్' స్పీచ్!

- ఆనాటి ఉద్యమ స్ఫూర్తిని మళ్లీ రగిలించింది
- కేసీఆర్ ప్రసంగంపై 'గ్రోక్' చాట్‌బాట్ విశ్లేషణ
- ఇది కేసీఆర్ ముద్రకు నిదర్శనమన్న చాట్‌జీపీటీ



(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, ఏప్రిల్ 27 (నమస్తే తెలంగాణ): "బీఆర్ఎస్ రజతోత్సవ సభ గ్రాండ్ సక్సెస్ అయ్యింది. దీనిపై మీడియాలో కథనాలూ వెలువడ్డాయి. బీఆర్ఎస్ సభ, కేసీఆర్ ప్రసంగం, ప్రజాస్పందనపై ఏఐ చాట్‌బాట్‌లను 'నమస్తే తెలంగాణ' ప్రతినిధి ప్రశ్నించగా ఆయా చాట్‌బాట్‌లూ ఇదే విషయాన్ని ధ్రువీకరించాయి.

ప్రశ్న: బీఆర్ఎస్ సభ సక్సెస్ అయిందా?

గ్రోక్: అవును. బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతమైంది. ఈ సభకు ప్రజలు భారీగా వచ్చారు. పార్టీ నేతలు, కార్యకర్తలతో పాటు ప్రజల నుంచి ఉత్సాహభరితమైన స్పందన వచ్చింది.

చాట్ జీపీటీ: ఎల్కతుర్తిలో ఆదివారం జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభ గ్రాండ్ సక్సెస్ అయింది. ఈ సభకు పెద్దఎత్తున ప్రజలు తరలివచ్చారు.

ప్రశ్న: కేసీఆర్ ప్రసంగం ఎలా సాగింది?

గ్రోక్: కేసీఆర్ ప్రసంగం ఆనాటి తెలంగాణ ఉద్యమస్ఫూర్తిని రగిలించింది. చివరివరకు ఉద్వేగభరితంగా, ప్రజలను, కార్యకర్తలను ఉత్తేజపరిచేలా సాగింది. లక్షలాది మంది హాజరైన ఈ సభలో కేసీఆర్ తన పాత శైలిలో ప్రత్యర్థులపై విమర్శలను ఎక్కుపెట్టడమే కాకుండా పార్టీ బలాన్ని కూడా చాటారు. పార్టీ భవిష్యత్తు దిశను చూపుతూ సాగిన ఒక శక్తిమంతమైన ప్రసంగమని చెప్పొచ్చు.

చాట్‌జీపీటీ: రజతోత్సవ సభలో కేసీఆర్ గర్జించారు. ఆయన ప్రసంగం చివరివరకు ఉద్వేగభరితంగా సాగింది.

ప్రశ్న: కేసీఆర్ ప్రసంగానికి ప్రజల నుంచి ఎలాంటి స్పందన వచ్చింది?

గ్రోక్: కేసీఆర్ ప్రసంగంలో ఉద్యమ స్ఫూర్తిని, రాష్ట్ర ఆత్మ గౌరవాన్ని ఉద్ఘాటించడంతో సభకు హాజరైన లక్షలాది మంది ప్రజలు హర్షధ్వానాలతో, చప్పట్లతో స్పందనను తెలియజేశారు. తెలంగాణ పోరాట జ్ఞాపకాలు, బీఆర్ఎస్ విజయాలను ప్రస్తావించినప్పుడు ప్రజలు ఉద్వేగానికి లోనయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై కేసీఆర్ విమర్శలు చేస్తున్నప్పుడు జనం హర్షం వ్యక్తంచేశారు. ప్రజాస్పందన చూస్తుంటే ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉన్న అసంతృప్తిని అర్థం చేసుకోవచ్చు.

చాట్‌జీపీటీ: కేసీఆర్ ప్రసంగం సాగుతున్నంతసేపూ ప్రజల్లో ఉత్సాహం కనిపించింది. ప్రసంగ సమయంలో ప్రజల స్పందనను చూస్తే తెలంగాణ రాజకీయాల్లో కేసీఆర్ వేసిన శాశ్వతమైన ముద్ర ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు.

జాతీయ మీడియాలో 'రజతోత్సవ సంబురం'

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, ఏప్రిల్ 27 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ రజతోత్సవ సభకు జాతీయ మీడియాలోనూ విస్తృతంగా కవరేజీ లభించిం ది. ఇంగ్లిష్‌లో ప్రధాన న్యూస్ వెబ్‌సైట్లు కేసీఆర్ ప్రసంగాన్ని ప్రముఖంగా ప్రచురించా యి. పలు టీవీ ఛానల్స్ కూడా సభ వివరాలను, వీడియోలను ప్రసారం చేశాయి. ముఖ్యంగా 'కగర్ ఆపరేషన్ పేరిట ఛత్తీస్‌గఢ్‌లో కేంద్రప్రభుత్వం యువకులను, గిరిజనులను ఊచకోత కోస్తున్నది' అంటూ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఈ అంశాన్నే హెడ్‌లైన్‌గా మార్చి పలు వెబ్‌సైట్లు కథనాన్ని ప్రచురించాయి. తెలంగాణకు నంబ ర్-1 విలన్ కాంగ్రెస్ అన్న కేసీఆర్ వ్యాఖ్యలను కూడా మరికొన్ని న్యూస్ వెబ్‌సైట్లు త మ కథనాలకు శీర్షికలుగా పెట్టాయి. మొత్తంగా బీఆర్ఎస్ సభ విజయవంతమైందంటూ కథనాల్లో పేర్కొన్నాయి.

ఇంగ్లీష్ న్యూస్ వెబ్‌సైట్లలో హెడ్‌లైన్స్

ది హిందూ: కేసీఆర్ సర్‌ప్రైజెస్ బై రేకింగ్‌అప్ మావోయిస్ట్ ఇష్యూ

సౌత్‌ఫస్ట్: కేసీఆర్ డిమాండ్స్ హాల్ట్ టు ఆపరేషన్ కగార్

పీటీఐ: కేసీఆర్ అర్జెస్ సెంటర్ టు హాల్ట్ 'ఆపరేషన్ కగార్'

ది స్టేట్‌మన్: కేసీఆర్ డబ్ కాంగ్రెస్ యాజ్ విలన్ నంబర్ వన్ ఫర్ తెలంగాణ

టైమ్స్ ఆఫ్ ఇండియా: బీఆర్ఎస్ రింగ్ ఇన్ సిల్వర్ జూబ్లీ మీటింగ్

ది న్యూస్ మినట్: బీఆర్ఎస్ సెలబ్రేటెడ్ సిల్వర్ జూబ్లీ మీటింగ్ ఇన్ వరంగల్

డెక్కన్ హెరాల్డ్: బీఆర్ఎస్ సెలబ్రేటెడ్ సిల్వర్ జూబ్లీ మీటింగ్ ఇన్ వరంగల్

సియాసాత్ : కాంగ్రెస్ నంబర్ 1 విలన్ ఆఫ్ తెలంగాణ.. విల్ నాట్ థ్రోఅవుట్ గవర్నమెంట్: కేసీఆర్

లారీలు అడ్డుపెట్టి.. ఆపేసే యత్నం

బీఆర్ఎస్ సభకు పోలీసుల అత్యుత్సాహం • ట్రాఫిక్ దారి మళ్లించడంతో ఇబ్బందులు

వేలాదిగా రోడ్లపైనే నిలిచిన వాహనాలు • ఎక్కడికక్కడే భారీగా ట్రాఫిక్ సమస్యలు

జెండాలు కట్టినందుకు పోలీసుల కేసులు • వేదికకు 12 కి.మీ దూరంలో తలసాని.. సభవైపు రాకుండా అడ్డుకున్న పోలీసులు

హైదరాబాద్, ఏప్రిల్ 27 (నమస్తే తెలంగాణ)/ఖమ్మం/సిద్దిపేట, ఏప్రిల్ 27(నమస్తే తెలంగాణ ప్రతినిధి): రోడ్లపై లారీలను అడ్డంగా పెట్టించారు.. ట్రాఫిక్‌ను మళ్లించారు.. రోడ్లపై పలుచోట్ల నిలిచిన వాహనాలు.. ఎక్కడికక్కడ ట్రాఫిక్ చిక్కులు.. ఇవీ హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వెళ్తున్న శ్రేణులకు పోలీసుల నుంచి ఎదురైన అడ్డంకులు. ఆదివారం ఉదయం నుంచే ఎల్కతుర్తివైపు దారులన్నీ గులాబీమయం అయ్యాయి. దీంతో కాంగ్రెస్ పెద్దల గుండెల్లో గుబులు చెలరేగింది. అడుగడుగునా 'జై కేసీఆర్.. జై బీఆర్ఎస్' అన్న నినాదాల హోరును జీర్ణించుకోలేకపోయారు. చిన్నారుల నుంచి పెద్దల వరకూ ఊరూరా పండుగలా బీఆర్ఎస్ సభవైపు వెళ్తుండటాన్ని టీవీల్లో చూసి పోలీసులను ఉసిగొల్పారు. లక్షలాదిగా తరలివస్తున్న గులాబీ రథచక్రాలను అడ్డుకునేందుకు అధికారాన్ని ప్రయోగించారు. ఇదే అదనుగా పోలీసులు రోడ్లకు అడ్డంగా లారీలను పెట్టించి.. ట్రాఫిక్‌ను మళ్లించారు. దీంతో లక్షలాదిమంది తరలివచ్చిన బస్సులు, లారీలు, మినీ లారీలు, ఆటోలు, కార్లలోనే ఉండిపోయారు. సభకు రాకుండానే ఆయా వాహనాల్లో ఉండే కేసీఆర్ ప్రసంగాన్ని విన్నారు. కొన్నిచోట్ల బస్సులు, వాహనాలకు బీఆర్ఎస్ జెండాలు కట్టొద్దంటూ, స్టిక్కర్లు అంటించొద్దంటూ ఆదేశాలు జారీచేశారు. కొన్నిచోట్ల జెండాలు కట్టినందుకే కార్యకర్తలపై కేసులు పెట్టారు. సభకు వెళ్లకుండా ప్రైవేట్ వాహనాలను అడ్డుకొని, ఆర్టీఏ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఖమ్మం జిల్లాలో కొన్ని ట్రావెల్స్ బస్సులపై కేసులు నమోదు చేశారు.

సిద్దిపేట రంగధాంపల్లి వద్ద ట్రాఫిక్ చిక్కులు

మెదక్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలతో పాటు సిద్దిపేట, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల నుంచి పెద్ద ఎత్తున వాహనాలు సిద్దిపేట మీదుగా బయలుదేరాయి. సిద్దిపేట రంగధాంపల్లి చౌరస్తా వద్ద భారీగా ట్రాఫిక్‌జామ్ అయింది. హైదరాబాద్ వైపు పొన్నాల వరకు, మెదక్ రూట్‌లో విపంచి భవన్ వరకు, కరీంనగర్ రూట్‌లో నర్సాపూర్ చౌరస్తా వరకు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ట్రాఫిక్ జాం పేరిట పోలీసులే దగ్గరుండి వందలాది వాహనాలను తిప్పి పంపారని బీఆర్ఎస్ శ్రేణులు తెలిపాయి. ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల నుంచి ఎల్కతుర్తికి వెళ్లే 1,000కి పైగా వాహనాలను హుస్నాబాద్ దాటిన తర్వాత కొత్తపల్లి నుంచి యూటర్న్ చేసి తిరిగి సిద్దిపేట వైపు పోలీసులు మళ్లించారు. ఆర్టీవో అధికారులను అడుగడుగునా పెట్టి వాహనాలు చెక్ చేయించారు. స్కూల్ బస్సులు అద్దెకు ఇచ్చిన వారికి నోటీసులు ఇచ్చి భయభ్రాంతులకు గురిచేశారు. సిద్దిపేట ఏసీపీ మధు సిబ్బందితో ఆలస్యంగా చేరుకున్నారు. కనీసం ట్రాఫిక్‌ను క్లియర్ చేయకపోగా, హనుమకొండ రూట్‌లో వెళ్లాల్సిన వాహనాలను కరీంనగర్ రూట్‌లో ఎదురు పంపుతూ రెండు కిలోమీటర్ల దూరంలోని నర్సాపూర్ చౌరస్తా నుంచి తిరిగి వచ్చేలా ఏసీపీ మళ్లించారు. దీంతో మరింత ట్రాఫిక్ చిక్కులు ఏర్పడ్డాయి. దీంతో విషయం తెలుసుకున్న మాజీ మంత్రి హరీశ్‌రావు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు వచ్చి ట్రాఫిక్‌ను స్వయంగా క్లియర్ చేసి వాహనాలు త్వరగా వెళ్లేలా చొరవ చూపారు.



ఎర్రటెండలో ట్రాఫిక్ క్లియర్ చేసిన హరీశ్‌రావు

'పోనియ్.. ముందుకుపోనియ్.. బండ్లు ఎక్కడా ఆగొద్దు.. నేరుగా సభ వద్దకే వెళ్లాలి' అని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎర్రటి ఎండలో రోడ్డుపై నిలబడి వాహనదారులకు సూచిస్తూ, ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ఎల్కతుర్తికి వెళ్లే రహదారులపై గులాబీ శ్రేణుల వాహనాలు బారులు తీరాయి. ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా వాహనాల డ్రైవర్లకు తగు సూచనలు ఇవ్వసాగారు. కార్లు, బస్సుల్లో వెళ్తున్న గులాబీ శ్రేణులను హరీశ్‌రావు ఉత్సాహపరిచారు. ఆదివారం మిట్ట మధ్యాహ్నం కారు దిగి.. ఎర్రటి ఎండలో రోడ్డుపక్కన నిలబడి చేయి ఊపుతూ.. ముందుకు కదలాలని ఇలా వాహనదారులకు మార్గదర్శనం చేశారు.

ఘట్‌కేసర్ టోల్‌ప్లాజా వద్ద భారీగా..

ఓఆర్ఆర్‌పై ఘట్‌కేసర్ టోల్‌ప్లాజా వద్ద భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వేలాది వాహనాలు నిలిచిపోయాయి. హైదరాబాద్ వైపు నుంచి భారీ సంఖ్యలో వెళ్లే వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్, వికారాబాద్, మేడ్చల్ జిల్లాల వాహనాలు ఈ ట్రాఫిక్‌లో నిలిచిపోయాయి. సిద్దిపేట ఎక్స్‌రోడ్స్ రంగధాంపల్లి వద్ద భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడి వేలాది వాహనాలు కిలోమీటర్ల కొద్దీ నిలిచిపోయాయి. దీంతో హరీశ్‌రావు ట్రాఫిక్‌ను క్లియర్ చేసేందుకు చొరవ తీసుకున్నారు.

వరంగల్‌కు 20 కి.మీ మేర నిలిచిన ట్రాఫిక్

వరంగల్ నగరానికి నలుదిక్కులా వాహనాలు ట్రాఫిక్‌లో చిక్కుకుపోయాయి. ఒక్కసారిగా దారులన్నీ కిక్కిరిసిపోయాయి. సభా వేదికలకు కేసీఆర్ వచ్చే ముందు వరంగల్ నలువైపులా దాదాపు 20 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచింది. వేలాది వాహనాలు రోడ్లపైనే నిలిచిపోయాయి. లక్షలాది మంది ట్రాఫిక్ కారణంగా సభా వేదికకు చేరుకోలేక తమతో తెచ్చుకున్న భోజనాలు, పులిహోర, ఇతర తినుబండారాలు తిని రోడ్లపైనే కేసీఆర్ ప్రసంగం విన్నారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వేదికకు 12 కిలోమీటర్ల దూరంలో ఉండగానే ట్రాఫిక్‌లో చిక్కుకున్నారు. పోలీసులు లారీలు తెచ్చి అడ్డం పెట్టి మరీ.. సభ వైపు వెళ్లకుండా ట్రాఫిక్‌ను మళ్లించారని బీఆర్ఎస్ కార్యకర్తలు ఆవేదన వ్యక్తంచేశారు.

ఖమ్మంలో ఆర్టీఏ అధికారులు, పోలీసుల అత్యుత్సాహం

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ శ్రేణులను అడ్డగించేందుకు ఆర్టీఏ అధికారులు, పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. బీఆర్ఎస్ వాహనాలను అడుగడుగునా అడ్డుకున్నారు. కల్లూరు, తిరుమలాయపాలెం వద్ద వాహనాలను రవాణా శాఖ అధికారులు అడ్డుకోవడంతో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. కల్లూరు వద్ద బీఆర్ఎస్ శ్రేణులు రోడ్డుపై బైఠాయించారు. సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ చొరవతో వాహనాలను వదిలారు. తిరుమలాయపాలెం వద్ద అనేక వాహనాలను ఆర్టీఏ అధికారులు తనిఖీల పేరిట నిలిపివేశారు. ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు కందాళ ఉపేందర్‌రెడ్డి, సండ్ర వెంకటవీరయ్య తదితరులు చేరుకుని ఆర్టీఏ అధికారులతో వాగ్వాదానికి దిగారు. వారు దగ్గరుండి వాహనాలను పంపించారు. మరోసారి తిరుమలాయపాలెం వద్ద బస్సులను ఆపుతున్నారని తెలుసుకుని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పార్టీ శ్రేణులతో కలిసి చేరుకున్నారు. ఇబ్బందులు పెడితే ధర్నా చేస్తానని ఆర్టీఏ ఉన్నతాధికారులకు ఫోన్లో హెచ్చరించడంతో వారు వెనక్కి తగ్గగా, వాహనాలు ముందుకు కదిలాయి.

అన్నా.. ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయాం

'అన్నా.. కేటీఆర్ అన్నా.. హరీశ్ అన్నా.. ట్రాఫిక్‌లోనే ఇరుక్కుపోయాం. సభకు అందుకోలేకపోయాం' అంటూ ఎంతోమంది కార్యకర్తలు, ముఖ్యనేతలు బీఆర్ఎస్ ముఖ్య నేతలకు వాట్సాప్‌లో వీడియో సందేశాలు పంపారు. ట్రాఫిక్‌ను నియంత్రించడంలో పోలీసులు ఎంత ఘోరంగా విఫలమయ్యారో వివరిస్తూ ముఖ్య నాయకులకు మెసేజ్‌లు చేశారు.

కాంగ్రెస్ దుష్టపన్నాగం: హరీశ్‌రావు

బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను అడ్డుకునేందుకు కాంగ్రెస్ సర్కార్ కుట్రలు, కుతంత్రాలతో దుష్టపన్నాగం పన్నిందని, బీఆర్ఎస్ విజయోత్సవాన్ని అడ్డుకోలేక పోయిందని మాజీ మంత్రి హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఈ మేరకు ఆదివారం ఎక్స్ వేదికగా కాంగ్రెస్ సర్కారు అరాచకాలను ఎండగట్టారు. సభను అడ్డుకోవడం కోసం ఆదివారం ఉదయం నుంచి కాంగ్రెస్ సర్కారు కుట్రలు పన్నిందని ధ్వజమెత్తారు. సహాయ నిరాకరణ చేసి సభను ఫెయిల్ చేసే కుట్ర చేసిందని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అయినా కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను తెలంగాణ ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలు పటాపంచెలు చేశారని స్పష్టంచేశారు. అడుగడుగున పోలీసుల ఆంక్షలు, నిర్బంధాలు ప్రయోగించిందని మండిపడ్డారు. రజతోత్సవ సభ అనగానే కాంగ్రెస్ నాయకుల గుండెల్లో రైళ్లు పరుగెత్తాయని, ఈ సభలో కాంగ్రెస్ అరాచకాలను కేసీఆర్ నిలదీస్తడు అనగానే ప్రభుత్వానికి వెన్నుల్లో వణుకు పుట్టిందని పేర్కొన్నారు. సభా స్థలికి తమ పార్టీ కార్యకర్తలు చేరకుండా 10 నుంచి 15 కి.మీ మేర ట్రాఫిక్ చిక్కులు కల్పించారని దుయ్యబట్టారు. సాక్షాత్తు పోలీసులే దగ్గరుండి వందలాది వాహనాలను వెనక్కి తిప్పి పంపారని తీవ్రంగా ఆరోపించారు. ఇది ఆరంభం మాత్రమే అని, ప్రజలను నమ్మించి నయవంచన చేసిన తమ మోసపూరిత వైఖరికి చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని అన్నారు.

సముదాయిస్తూ.. సహాయం చేస్తూ

వలంటీర్ల సేవలు అనిర్వచనీయం

పార్కింగ్ స్థలాలు, గ్రౌండ్‌లో విశేష సేవలు

ఎల్కతుర్తి, ఏప్రిల్ 27: బీఆర్ఎస్ రజతోత్సవ సభలో వలంటీర్ల సేవలు అనిర్వచనీయం. బహిరంగ సభ అనుకున్నప్పటి నుంచి సుమారుగా 2,500 మంది పురుష, మహిళ వలంటీర్లను సభ నిర్వాహకులు ఎంపిక చేశారు. వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. బహిరంగ సభ సందర్భంగా గ్రౌండ్, పార్కింగ్, ట్రాఫిక్ ఏరియాలు, వరంగల్-కరీంనగర్-సిద్దిపేట ప్రధాన రహదారుల్లోని పార్కింగ్ స్థలాల్లో వారిని నియమించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలకు కేటాయించిన స్థలాలను వారికి చూపిస్తూ అక్కడే పార్క్ చేసేలా చూశారు. సభలో కార్యకర్తలు, ప్రజలకు విశేష సేవలు అందించారు. సభకు వచ్చిన ప్రజలకు వాటర్ బాటిళ్లు, మజ్జిగ ప్యాకెట్లను అందించారు. ఒకానొక దశలో ప్రజల్ని కంట్రోల్ చేయడానికి పోలీసులు సైతం వలంటీర్ల సేవలను తీసుకోవడం విశేషం. సభ ముగిసిన తర్వాత సైతం వాహనాలు వెళ్లేందుకు లైన్ క్లియర్ చేస్తూ ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా చూశారు. మొత్తానికి సభలో వలంటీర్లు చేసిన సేవలకు సభకు వచ్చిన వారు అభినందనలు తెలిపారు.



ఇంటి పండుగలా సేవలందించాం

మన ఇంట్లో పండుగ జరిగితే ఎలా పని చేస్తామో బీఆర్ఎస్ రజతోత్సవ సభకూ అలాగే సేవ చేశాం. క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా ఆ మాత్రం పార్టీకి సేవ చేయడం అదృష్టంగా భావిస్తాం. వలంటీర్‌గా సేవ చేయాలని కోరగా వెంటనే అంగీకరించాను. మాకు ప్రత్యేక టీ షర్ట్‌లతోపాటు శిక్షణ ఇచ్చారు. సభకు వచ్చే వారి పట్ల మర్యాదగా, సేవాభావంతో మెలగాలని సూచించారు. సభకు ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతమైనందుకు సంతోషంగా ఉంది.

– కొమ్ముల సాగర్, వలంటీర్

కాంగ్రెస్‌కు కౌంట్‌డౌన్ స్టార్ట్

- ఉద్యమపార్టీ రజతోత్సవం.. ప్రజాపోరుకు సమరశంఖం
- ఉద్యమ బాటలో పురుడు పోసుకున్న తెలంగాణ ప్రాణం
- పోరు పథంలో ఊపిరి పీల్చుకున్న ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష
- భారీ సభతో మరో రణానికి బీఆర్ఎస్ నాంది పలికింది
- తెలంగాణవాదులు, విశ్లేషకుల్లో వ్యక్తమైన అభిప్రాయం

హైదరాబాద్, ఏప్రిల్ 27 (నమస్తే తెలంగాణ): నిండు అమాస చీకట్లలో ఓ వేగుచుక్క విరిసింది. కాంగ్రెస్ అంధకార పాలనపై బీఆర్ఎస్ సమరశంఖం పూరించింది. కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రం.. కాంగ్రెస్ కబంధ హస్తాల్లో నలిగిపోతున్నదని, తెలంగాణను కాపాడుకుందామని ఉద్యమనేత కేసీఆర్ ఓ రణభేరిని మోగించారు. ఈ ఒక్కమాటతో యావత్తు తెలంగాణ ప్రజల్లో మళ్లీ ఓ ఆశాదీపం వెలిగింది. కాంగ్రెస్ ప్రజాకంటక పాలనకు చరమగీతం పాడడం ఖాయమని, హస్తం పార్టీ నేతలు ఇక అంతమయ్యే పాలనకు రోజులు లెక్కపెట్టుకోవాల్సిందేనని తెలంగాణవాదుల్లో అభిప్రాయం వ్యక్తమవుతున్నది. కేసీఆర్ ప్రసంగం ఆద్యంతం ప్రజాచైతన్యాన్ని రగిల్చేలా సాగిందని రాజకీయ విశ్లేషకుల్లో చెప్తున్నారు.



మళ్లీ బిగిసిన పిడికిలి

పదేండ్లపాటు అభివృద్ధికి తీరమై అలరారిన రాష్ట్రాన్ని అవినీతి కాసారం చేస్తున్న కాంగ్రెస్‌పై యుద్ధం బీఆర్ఎస్ ప్రకటించింది. రజతోత్సవ సభ నింపిన ఉత్సాహంతో "కేసీఆర్ పూనుకుంటే.. పూనకాలే మరి! సారు దట్టి కట్టాడంటే.. పట్టు బిగించినట్టే!!" అంటూ అభిమానులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. తెలంగాణ తలరాతను మార్చడానికి నిండు అమాసనాడు.. ఓరుగల్లులో పింక్‌మూన్ విరిసింది. వందల ఎకరాల్లో విద్యుత్ దీపకాంతుల్లో గులాబీ తోట మిరుమిట్లు గొలిపింది. తెలంగాణ ప్రజల బతుకులను ఎండమావిగా మార్చిన హస్తం పార్టీ విధానాలతో గుండె మండిన కేసీఆర్.. కాంగ్రెస్ రాక్షస పాలనకు చరమ గీతం పాడటానికి ఎల్కతుర్తి వేదికగా, లక్షలాది జనం సాక్షిగా సమర శంఖం పూరించారని రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతున్నది.

మాటలే తూటాలు... ఓదార్పు మంత్రాలు

"మీరు ధైర్యంగా ఉండండి.. మీ వెంట నేనుంటా. కాంగ్రెస్ పాలకులు చెడగొట్టినయన్నీ మళ్లీ మంచిగ చేసుకుందాం.. అందరి ముఖాల్లో చిరునవ్వులు చిందించే తెలంగాణను తయారు చేసుకుందాం" ఇదీ కేసీఆర్ ఇచ్చిన భరోసా. రజతోత్సవ సభలో గంటకు పైగా సాగిన ఉద్యమనేత ప్రసంగంలో అధికారం పోయిందన్న అసహనం లేదు. తాను సాధించిన రాష్ట్రం ఆగమైపోతుందన్న ఆవేదనే ప్రతీ మాటలో ప్రతిధ్వనించింది. తాను తీర్చిదిద్దిన తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పాలనలో రోజురోజుకూ దివాలా తీస్తున్నదనే బాధే కనిపించింది. అలా అని కాంగ్రెస్ పాలకులను నిందించలేదు.. నిలదీశారు. తూలనాడలేదు.. తూర్పారబట్టారు. ప్రతీమాటా తూకమేసినట్టు పలికారు. పాలకులను ఎలా నిలదీయాలో చెప్తూ ప్రశ్నాస్త్రాలను ప్రజలకు అందించారు. యుద్ధం ఎలా చేయాలో నేర్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలతోనే చెప్పిస్తూ హస్తం నేతలకు సవాల్ విసిరారని, ఇది గొప్ప ఉద్యమపంథా అని విశ్లేషకులే చెప్తున్నారు.

కాంగ్రెస్‌కు కౌంట్‌డౌన్ స్టార్ట్

తెల్లవడ్డ తెలంగాణను కాంగ్రెస్ ఆగమాగం చేస్తున్నదనో, ఆవేశంతోని మర్లవడమనో కేసీఆర్ చెప్పలేదు. ప్రజలే ఆలోచించాలని చెప్పారు. ఉద్యమానికి ఎలాగైతే మహాత్మా గాంధీ అహింసాయుత బాటను ఎంచుకున్నారో.. అదే పంథాలో కాంగ్రెస్ మెడలు వంచుదామని పిలుపునిచ్చారు. అటకెక్కిన సంక్షేమాన్ని, రాజ్యమేలుతున్న సంక్షోభాన్ని సంస్కరించుకుందాని ఆశలు చిగురింపచేశారు. మరో మూడేండ్లు పకడ్బందీగా కాంగ్రెస్ అధికారంలోనే ఉండాలని, ప్రజలే తిరగబడే రోజు వస్తుందని తేల్చిచెప్పారు. ఇలా ఆద్యంతం ప్రజలను కార్యోన్ముఖులను చేసిన ప్రసంగం ప్రజలను తట్టిలేపిందని, దొంగ హామీలతో బోల్తాపడిన జనం.. మంచిరోజుల కోసం ఓపిక పట్టాలంటూ భరోసానిచ్చిందని అభిమానులు చెప్తున్నారు. కాంగ్రెస్‌కు కౌంట్‌డౌన్ స్టార్టయిందని అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు.

మీడియా అటెన్షన్... కేసీఆర్ సెన్సేషన్

- బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు టీవీ, డిజిటల్, సోషల్ మీడియా వేదికల్లో అనూహ్యమైన స్పందన
- కేసీఆర్ ప్రసంగాన్ని టీవీల్లో వీక్షించిన కోట్లాది మంది

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, ఏప్రిల్ 27 (నమస్తే తెలంగాణ): హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగాన్ని ప్రత్యక్షంగా వీక్షించేందుకు సభాప్రాంగణానికి లక్షలాది మంది ప్రజలు పోటెత్తారు. సభకు హాజరుకాలేని కోట్లాది మంది టీవీలు, డిజిటల్, సోషల్ మీడియా వేదికల ద్వారా చూశారు. పల్లె, పట్టణం అని తేడా లేకుండా ఆదివారం సాయంత్రం ప్రతీ ఇంటిలో కేసీఆర్ ప్రసంగం మార్మోగింది. తెలంగాణలో ప్రధాన మీడియా చానళ్లు, ఏపీ కేంద్రంగా పనిచేస్తున్న కొన్ని చానళ్లు కేసీఆర్ ప్రసంగాన్ని లైవ్‌లో ప్రసారంచేశాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అరాచక పాలన సాగిస్తున్నదంటూ కేసీఆర్ వివరించిన విధానం ఆకట్టుకున్నదనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమైంది.

అన్ని చానళ్లలో కేసీఆరే

తెలుగులోని ప్రధాన న్యూస్ టీవీ చానళ్లలోనే కాకుండా యూట్యూబ్‌లోని తమ అఫీషియల్ అకౌంట్ల ద్వారా కూడా కేసీఆర్ ప్రసంగాన్ని లైవ్ స్ట్రీమింగ్ చేశాయి. సోషల్‌మీడియా వేదికలైన ఎక్స్, ఫేస్‌బుక్ ఖాతాల నుంచి కూడా ఈ స్ట్రీమింగ్‌ను కొనసాగించాయి. తెలంగాణలోనే గుండె చప్పుడుగా గుర్తింపు పొందిన 'టీ న్యూస్' సహా రాష్ట్రంలోని మరి కొన్ని న్యూస్ చానళ్లు కేసీఆర్ ప్రసంగాన్ని తమ యూట్యూబ్ వేదికల్లో లైవ్ స్ట్రీమింగ్‌కు పెట్టాయి. మరో ఐదు న్యూస్ చానళ్లు స్ట్రీమింగ్ చేసిన కేసీఆర్ ప్రసంగానికి రియల్ టైమ్ వ్యూస్ 4.86 లక్షలు దాటింది. ఇవే చానళ్లకు చెందిన ఫేస్‌బుక్, ఎక్స్ ఖాతాల్లో మరో 3 లక్షల రియల్ టైమ్ వ్యూస్ వచ్చాయి. డిజిటల్ మీడియా, సోషల్ మీడియా ఖాతాల్లోని అన్ని అకౌంట్లలో కలిపి కనీసం 15 లక్షల వరకూ రియల్ టైమ్ వ్యూయర్ షిప్ ఉండొచ్చుని మీడియా వర్గాల్లో చర్చ జరుగుతున్నది.

వ్యూస్ కోసం మల్టిపుల్ స్ట్రీమింగ్స్

కేసీఆర్ ప్రసంగాన్ని వినాలని యావత్తు తెలంగాణ ప్రజానీకం ముఖ్యంగా యువత పెద్దఎత్తున ఆసక్తి కనబర్చారు. దీంతో వ్యూస్ కోసం కొన్ని న్యూస్ చానళ్లు యూట్యూబ్ వంటి డిజిటల్ మీడియా వేదికల్లో వేర్వేరు థంబ్ నెయిల్స్ పెట్టి కేసీఆర్ ప్రసంగాన్ని మల్టిపుల్ స్ట్రీమింగ్స్‌కు పెట్టాయి. అయినా ప్రతీ స్ట్రీమింగ్‌కు కనీసం 25 వేల నుంచి 50 వేల మంది రియల్ టైమ్ వ్యూయర్స్ రావడం విశేషమని, చాలా అరుదుగా ఇలాంటి స్పందన కనిపిస్తుందని మీడియా ఎక్స్‌పర్ట్స్ చెప్తున్నారు.

ఎల్కతుర్తి సభ డిజిటల్ వ్యూసే నిదర్శనం

బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కోసం తెలంగాణ ప్రజలు ఎంతగా ఎదురుచూస్తున్నారో చెప్పడానికి డిజిటల్ వ్యూసే నిదర్శనమని బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై సతీశ్‌రెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్‌పై ప్రజలకున్న ప్రేమను చెప్పడానికి ఇది చాలని ఆదివారం ఎక్స్ వేదికగా తెలిపారు. 'కరోనా సమయంలో ఇట్లా ఎదురుచూస్తుండే.. మళ్లీ ఇప్పుడు కూడా అలాగే ఎదురుచూస్తున్నారు' అని వెల్లడించారు. కేసీఆర్ ప్రసంగిస్తుండగా.. టీవీ 9 యూట్యూబ్ చానల్‌ను లక్ష మంది, టీన్యూస్ యూట్యూబ్ చానల్‌ను 67 వేల మంది చూసినట్టు తెలిపారు.

-వై సతీశ్‌రెడ్డి, బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై సతీశ్‌రెడ్డి



15 నిమిషాల ప్రయాణం ఐదు గంటల సమయం

- సభకు పోటెత్తిన జనం
- భారీగా ట్రాఫిక్‌జామ్
- సభ సక్సెస్‌కు ఇదే నిదర్శనం

హైదరాబాద్, ఏప్రిల్ 27(నమస్తే తెలంగాణ): ఎల్కతురి సభ ప్రాంగణం నుంచి హనుమకొండకు సాధారణంగా అయితే 15 నిమిషాల ప్రయాణం. కానీ, బీఆర్ఎస్ సభ ముగిసిన తర్వాత హనుమకొండకు వచ్చేందుకు సుమారు 5 గంటల సమయం పడుతుందని పోలీసులు అంచనా వేశారు. ఇక సభ నుంచి ఒక కిలోమీటరు దూరం కదలడానికి రెండు గంటల సమయం పట్టింది. ఇదీ ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ సభ అనంతరం నెలకొన్న పరిస్థితి. సభకు గులాబీదళం పోటెత్తడంతో చుట్టుపక్కల ప్రాంతాలన్నీ జన సందోహాన్ని తలపించాయి. భారీగా వాహనాలు రావడంతో ఎక్కడికక్కడ ట్రాఫిక్ స్తంభించిపోయింది. వాహనాలు ముందుకు కదలడం గగనంగా మారింది. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. సభకు రానివారే కిలోమీటర్ల ఆవల నిలిచిపోయారు. ఇక సభ నుంచి తిరిగి వెళ్లే వారు కూడా వాళ్లకు జత కావడంతో రోడ్లన్నీ కిక్కిరిసిపోయాయి. దీంతో బీఆర్ఎస్ ఎల్కతుర్తి సభ సక్సెస్ అయిందని చెప్పడానికి ఇంతకన్నా నిదర్శనం ఏంటనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

కాంగ్రెస్ ఉలికిపాటు

- సీఎం సహా టీవీలకు అతుక్కుపోయిన మంత్రులు, ఎమ్మెల్యేలు
- సీఎం రేవంత్‌రెడ్డి ఇంట్లోనే కేసీఆర్ ప్రసంగం వీక్షణ
- అక్కసు వెళ్లగక్కిన మంత్రులు

హైదరాబాద్, ఏప్రిల్ 27 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ రజతోత్సవ సభకు లక్షలాదిగా తరలి వచ్చిన కార్యకర్తలను చూసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహా కాంగ్రెస్ మంత్రులు హైరానాపడ్డారు. ఏడాదిన్నరలో కాంగ్రెస్ సర్కారు చేసిన తప్పులను, ఎన్నికల సమయంలో ఇచ్చిన మోసపూరిత వాగ్దానాలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చీల్చి చెండాడటంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వంలో అలజడి చెలరేగింది. చాలాకాలం తర్వాత బహిరంగసభను నిర్వహిస్తున్న కేసీఆర్.. ఏం మాట్లాడతారో, తమను ఎలా ఎండగడతారోననే ఆందోళనతో ఉన్న మంత్రులు.. ఆదివారం సాయంత్రం బంజారాహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసంలో సమావేశమయ్యారు. కేసీఆర్ సభ ప్రారంభమైన దగ్గర్నుంచి, చివరి వరకూ.. ముఖ్యమంత్రి సహా మంత్రులు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ విప్‌లు సీఎం ఇంట్లో టీవీకి అతుక్కుపోయారు. కేసీఆర్ ప్రసంగానికి కచ్చితంగా కౌంటర్ ఇవ్వాలని మంత్రివర్గంపై సీఎం రేవంత్‌రెడ్డి ఒత్తిడి తెచ్చినట్టు తెలిసింది. దీంతో ఎల్కతుర్తిలో కేసీఆర్ ప్రసంగం కొనసాగుతుండగానే.. మీడియా ప్రతినిధులకు 'సీఎం, మంత్రుల మీడియా సమావేశం ఉన్నది' అంటూ వాట్సాప్ గ్రూపుల్లో సమాచారం వచ్చింది. కేసీఆర్ సభ పూర్తయిన మరుక్షణమే మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు వేంనరేందర్‌రెడ్డి ఆగమేఘాలపై సీఎం రేవంత్‌రెడ్డి ఇంటినుంచి బయటకి వచ్చి.. మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ మీద అక్కసు వెళ్లగక్కారు. మీడియా ప్రశ్నలకు సమాధానం చెప్పకుండానే ముగించి మళ్లీ సీఎం ఇంట్లోకి వెళ్లిపోయారు. మీడియా మీటింగ్‌కు సీఎం వస్తారని మొదట సమాచారం వచ్చినా.. ఆయన రాలేదు. మంత్రుల తర్వాత ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్, విప్ రాంచందర్‌నాయక్ మాట్లాడి తమ అక్కసు వెళ్లగక్కారు.

దేశాన్ని వీడిన 537 మంది పాక్ పౌరులు

- అటారీ-వాఘా సరిహద్దు వద్ద బారులు తీరిన వాహనాలు
- ముగిసిన భారత ప్రభుత్వ డెడ్‌లైన్
- స్వదేశానికి 850 మంది ఇండియన్స్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27: పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్ పౌరులు దేశం విడిచి వెళ్లిపోవాలంటూ భారత్ విధించిన డెడ్‌లైన్ ఆదివారంతో (మెడికల్ వీసా వారికి 29 వరకు) ముగిసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు మూడు రోజుల వ్యవధిలో 537 మంది పాక్ పౌరులు, దౌత్యవేత్తలు అటారీ-వాఘా సరిహద్దు వెంబడి దేశాన్ని వదిలి పాక్‌కు తిరిగి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా అమృత్‌సర్‌లోని ఈ అంతర్జాతీయ సరిహద్దు వద్ద ఆదివారం పెద్దయెత్తున వాహనాలు బారులుతీరాయి. చాలామంది భారతీయులు దేశం విడిచివెళ్తున్న తమ బంధువులకు వీడ్కోలు పలకడానికి అక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా అక్కడ ఉద్విగ్న వాతావరణం ఏర్పడింది. 12 క్యాటగిరీల కింద స్వల్ప కాల వ్యవధి వీసాదారులు ఈ నెల 27లోగా దేశం వదిలి వెళ్లిపోవాలని భారత్ ఆదేశించింది. సార్క్ వీసా కలిగి ఉన్న వారికి ఏప్రిల్ 26, మెడికల్ వీసాలు ఉన్న వారికి ఏప్రిల్ 29 డెడ్‌లైన్‌గా విధించిన విషయం తెలిసిందే. అదేవిధంగా భారత్‌కు చెందిన 14 మంది దౌత్యవేత్తలు సహా 850 మంది ఈ అంతర్జాతీయ సరిహద్దు గుండానే భారత్‌కు చేరుకున్నారు.

తెలంగాణలో 208 మంది పాకిస్థానీయులు

తెలంగాణలో అధికారిక రికార్డుల ప్రకారం 208 మంది పాకిస్థాన్ పౌరులున్నారని పోలీస్ చీఫ్ జితేందర్ తెలిపారు. వీరిలో చాలామంది హైదరాబాద్‌లోనే ఉన్నారన్నారు. వీరిలో 156 మందికి దీర్ఘకాలిక వీసాలు, 13 మందికి స్వల్పకాలిక, 39 మంది పర్యాటక, వైద్య, వ్యాపార వీసాలపై వచ్చారన్నారు.

మహారాష్ట్రలో పాకిస్థానీయులు మిస్సింగ్

దేశంలో ఉన్న పాక్ పౌరుల లెక్కలు తీస్తున్న వేళ మహారాష్ట్రలో కీలక పరిణామం చోటు చేసుకుంది. మహారాష్ట్రలో 107 మంది పాకిస్థానీయులు కనిపించకుండా పోవడం కలకలం రేపుతోంది. మహారాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన అధికారిక డాటా ప్రకారం వివిధ రకాల వీసాలపై 5,050 మంది పాకిస్థానీలు ప్రస్తుతం రాష్ట్రంలో నివసిస్తున్నారు. వీరిలో 107 మంది జాడ తెలియడం లేదని, వీరి కోసం గాలిస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

మూడేండ్ల జైలు, 3 లక్షల జరిమానా

ఒక వేళ ఆదేశాలు ధిక్కరించి, ప్రభుత్వం విధించిన డెడ్‌లైన్ లోగా భారత్ విడిచి వెళ్లని పాకిస్థానీయులను అధికారులు అరెస్ట్ చేస్తారు. వారికి మూడేండ్ల జైలు శిక్ష, లేదా 3 లక్షల జరిమానా లేక రెండు శిక్షలూ విధిస్తారు.



భారతీయురాలైన తన తల్లిని పాక్‌లోకి రానీయకపోవడంతో ఏడుస్తున్న ఓ పాక్ పౌరురాలు

ఉగ్ర తూటాలకు సామాజిక కార్యకర్త బలి

శ్రీనగర్: జమ్ముకశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలో ఉగ్రవాదులు గులాం రసూల్ మాగ్రే(45) అనే సామాజిక కార్యకర్తను కాల్చి చంపారని అధికారులు ఆదివారం వెల్లడించారు. ఈ ఘటన శనివారం రాత్రి జరిగిందని చెప్పారు. కండి ఖాస్‌లోని మాగ్రే నివాసంలోనే ఆయనపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారని తెలిపారు. మాగ్రేను వెంటనే దవాఖానకు తీసుకెళ్లగా అప్పటికే ఆయన చనిపోయాడని వైద్యులు ధ్రువీకరించారు. ఉగ్రవాదులు ఈ హత్యకు ఎందుకు పాల్పడ్డారో కారణాలు తెలియలేదు.

భారత్‌పై దాడికి 130 అణు బాంబులు!

- సింధూ జలాలు ఆపితే యుద్ధానికి సిద్ధంగా ఉండండి
- గగనతలం మూసివేత కొనసాగిస్తే మీ వైమానిక సంస్థల దివాలా ఖాయం
- పాకిస్థాన్ మంత్రి హనీఫ్ అబ్బాసీ ప్రేలాపన



ఇస్లామాబాద్: పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌పై భారత్ విధించిన ఆంక్షలతో ఆ దేశం ఉక్కిరిబిక్కిరి అవుతున్నది. ఇరుదేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొనడంతో దిక్కుతోచని స్థితిలో పాకిస్థాన్ మంత్రి భారత్‌ను మరింత రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారు. అణ్వాయుధాలతో భారత్‌పై ప్రతీకారం తీర్చుకుంటామంటూ ఆ దేశ మంత్రి హనీఫ్ అబ్బాసీ బహిరంగంగానే హెచ్చరించారు. పాకిస్థాన్ ఆయుధగారంలో ఘోరి, షాహీన్, ఘజ్నవి క్షిపణులు సహా 130 అణు వార్‌హెడ్‌లు కేవలం భారత్ కోసమే సిద్ధంగా ఉంచినట్టు ఆయన చెప్పారు. భారత్ సింధూ జలాల సరఫరాను నిలిపివేస్తే పూర్తి స్థాయి యుద్ధానికి ఆ దేశం సిద్ధంగా ఉండాలని అన్నారు. పాకిస్థాన్‌లోని అణు ఆయుధాలు ఉన్నవి కేవలం ప్రదర్శించడానికి కాదని, తమ దేశంలోని వివిధ రహస్య ప్రదేశాల్లో వాటిని ఉంచామని, ఏమాత్రం రెచ్చగొట్టినా దాడిచేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన పేర్కొన్నారు. భారత్ ప్రకటించిన ఆంక్షలు, ఇతర నిర్ణయాలకు తీవ్ర పరిణామాలు తప్పవని తెలిపారు. తమ గగనతలం మూసివేత కొనసాగిస్తే మీ వైమానిక సంస్థలు దివాళా తీయడం ఖాయమని అన్నారు.

పీవోకేలో వరద హెచ్చరికలు

జీలం నదిలోకి భారత్ అకస్మాత్తుగా నీటిని వదిలిందని పాక్ ఆరోపణలు

న్యూఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్-పాక్ దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా జీలంనదిలోకి భారత్ అకస్మాత్తుగా నీటిని విడుదల చేసిందని పాక్ ఆరోపించింది. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో(పీవోకే) ముజఫరాబాద్ వద్ద జీలంనదిలో నీటి మట్టాలు అకస్మాత్తుగా పెరిగాయని 'దునియా' న్యూస్ నివేదిక పేర్కొంది. దీనికి భారతదేశమే కారణమని ఆరోపించింది. ముజఫరాబాద్‌కు దాదాపు 40 కిలోమీటర్ల దూరంలో జీలం నది ఒడ్డున ఉన్న హట్టియన్ బలా అనే ప్రాంతంలో స్థానిక అధికారులు నీటి అత్యవసర స్థితిని ప్రకటించారు. మసీదుల్లో ప్రకటనల ద్వారా స్థానికులను హెచ్చరించారు.

22 గంటలు ట్రెక్కింగ్ చేసి!

- కోకెర్నాగ్ అడవుల నుంచి పహల్గాంకు ముష్కరులు
- అధికార వర్గాల వెల్లడి
- కేసు ఎన్ఐఏకి అప్పగింత
- దర్యాప్తులో కీలకంగా మారిన ఫొటోగ్రాఫర్ వీడియో



న్యూఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడికి సంబంధించి కీలక విషయం వెలుగులోకి వచ్చింది. ముష్కరులు పహల్గాం చేరుకునేందుకు దాదాపు 22 గంటలపాటు ట్రెక్కింగ్ చేసినట్టు దర్యాప్తులో తేలిందని అధికార వర్గాలు వెల్లడించాయి. తమ ప్రణాళికను అమలుచేసేందుకు ఉగ్రవాదులు కష్టతరమైన కొకెర్నాగ్ అడవుల గుండా బైసరన్ లోయకు కాలినడకన చేరుకున్నట్టు తెలిసింది. ఈ దాడిలో ముగ్గురు పాక్ టెర్రరిస్టులు, ఒక స్థానిక ఉగ్రవాది (ఆదిల్ థోకర్) పాల్గొన్నారని భద్రతా వర్గాలు తెలిపాయి. ఉగ్రవాదులు ఏకే-47, ఎం2 అసాల్ట్ రైఫిల్స్‌తో పర్యాటకులను కాల్చి చంపారని ఘటనా స్థలిలో దొరికిన తూటాల ఆధారంగా నిర్ధారించారు. ఇద్దరు ఉగ్రవాదులు దుకాణాల వెనుక నుంచి కల్మా పఠించాలని పర్యాటకులను ఆదేశించి.. పఠించని వారిని కాల్చి చంపారు. మరో ఇద్దరు టెర్రరిస్టులు జిప్‌లైన్ వద్ద నిలబడి టూరిస్టులపై కాల్పులకు తెగబడ్డారు. దాడి చేశాక ఒక పర్యాటకుడు, ఒక స్థానికుడి మొబైల్ ఫోన్లను ఉగ్రవాదులు స్వాధీనం చేసుకున్నారు.

కీలకంగా ఆ ఫుటేజీ..

ఈ ఉగ్ర దాడికి సంబంధించి స్థానిక ఫొటోగ్రాఫర్ రికార్డ్ చేసిన ఫుటేజీ దర్యాప్తులో కీలకంగా మారింది. దాడి జరిగినప్పుడు అతడు అక్కడే ఉన్న ఒక చెట్టు పైకి ఎక్కి కాల్పుల ఘటనను వీడియో తీశారు. ఇప్పుడు ఈ వీడియో దర్యాప్తులో కీలకంగా మారింది. అదే రోజు బైసరన్ లోయలో విహార యాత్రకు వచ్చిన లెఫ్టినెంట్ కర్నల్ ఇచ్చిన సాక్ష్యం కూడా దర్యాప్తుకు బాగా ఉపయోగపడనుంది. మరోవైపు జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ) పహల్గాం ఉగ్రదాడి దర్యాప్తును తన చేతుల్లోకి తీసుకుంది. ఆ సంస్థ ఉగ్రవాద నిరోధక బృందాలు ఈ నెల 23 నుంచి ఘటనా స్థలిలో మకాం వేసి ఆధారాలను సేకరించాయి. ప్రత్యక్ష సాక్షులను ప్రశ్నించి ఘటన జరిగిన తీరుని క్షుణ్ణంగా తెలుసుకున్నాయి. సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేసి ఘటన జరిగిన తీరును పరిశీలించాయి. ఫోరెన్సిక్ నిపుణుల సాయంతో ప్రతి ఆధారాన్ని సేకరించాయి.

సరిహద్దుల్లో మళ్లీ పాక్ కవ్వింపులు

జమ్ముకశ్మీర్‌లోని నియంత్రణ రేఖ (ఎల్‌వోసీ) వెంబడి పాకిస్థాన్ వరుసగా మూడో రోజు కూడా కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించింది. అయితే పాకిస్థాన్ కాల్పులను భారత సైనికులు సమర్థంగా తిప్పికొట్టినట్టు ఆదివారం అధికారులు తెలిపారు. వరుసగా మూడో రోజు రాత్రి కూడా పాక్ సైనికులు భారత్‌ను రెచ్చగొట్టేలా కాల్పులు జరిపారని చెప్పారు. ఈ కాల్పుల్లో ఎవరూ గాయపడలేదని పేర్కొన్నారు.

మరో ముగ్గురు ఉగ్రవాదుల ఇళ్లు ధ్వంసం

ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడినట్టు భావిస్తున్న ముగ్గురి ఇళ్లను బందిపొర, పుల్వామా, షోపియాన్ జిల్లాల్లో ధ్వంసం చేశారు. పహల్గాం దాడి తర్వాత భద్రతా దళాలు ఉగ్రవాదులపై అణచివేతను కొనసాగించాయి. ఇప్పటివరకు అధికారులు అనుమానిత ఉగ్రవాదులకు చెందిన తొమ్మిది ఇండ్లను నేలమట్టం చేశారు. పహల్గాం ఉదంతం తర్వాత భద్రతా దళాలు కశ్మీర్ లోయలో ఐదు రోజుల వ్యవధిలో 500కు పైగా ప్రాంతాల్లో దాడులు చేసి వందలాది మంది అనుమానితులను అదుపులోకి తీసుకున్నాయి.

ఇంకా పాక్ నిర్బంధంలోనే భారత జవాన్

పాకిస్థాన్‌కు బందీగా చిక్కిన భారత జవాన్ విడుదలపై 90 గంటలు దాటినా అదే ప్రతిష్టంభన కొనసాగుతున్నది. పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ వద్ద అంతర్జాతీయ సరిహద్దు వద్ద పశ్చిమ బెంగాల్‌కు చెందిన బీఎస్‌ఎఫ్ కానిస్టేబుల్ పూర్ణం కుమార్ సాహు పొరపాటున బుధవారం పాకిస్థాన్ భూభాగంలోకి వెళ్లడంతో అతడిని పాక్ రేంజర్లు అదుపులోకి తీసుకున్నారు. అతని విడుదల కోసం పాకిస్థాన్ రేంజర్లతో బీఎస్‌ఎఫ్ అధికారులు మూడుసార్లు ఫ్లాగ్ మీటింగ్‌లు జరిపారు. అయితే అతడిని అప్పగించడానికి పాక్ తిరస్కరించింది. ఈసారి ఫీల్డ్ కమాండర్ స్థాయిలో ఫ్లాగ్ మీటింగ్ జరపాలని భారత్ నిర్ణయించింది. త్వరలోనే ఈ సమావేశం జరుగుతుందని తెలిపింది.

పీవోకేను స్వాధీనం చేసుకోవాల్సిందే

టీఎంసీ ఎంపీ అభిషేక్ బెనర్జీ

కోల్‌కతా: ఇది పాకిస్థాన్‌పై మరిన్ని సర్జికల్ స్ట్రైక్స్ లేదా నామమాత్రపు బెదిరింపులు చేసే కాలం కాదని టీఎంసీ ఎంపీ అభిషేక్ బెనర్జీ అన్నారు. అర్థమయ్యే భాషలోనే వారికి గుణపాఠం చెప్పవలసిన సమయమని చెప్పారు. పాక్ ఆక్రమిత కశ్మీరును(పీవోకే) తిరిగి స్వాధీనం చేసుకోవలసిన సమయమని తెలిపారు. దృఢనిశ్చయంతో సమస్యను ఎదుర్కొనాలని అన్నారు. పహల్గాంలో ఉగ్రవాద దాడికి దారి తీసిన లోపాలపై కట్టుదిట్టంగా దర్యాప్తు చేయడానికి బదులుగా, ఓ రాజకీయ పార్టీకి లబ్ధి చేకూరే విధంగా ఓ కథనాన్ని ప్రజల ముందు పెట్టడంపైనే దృష్టి సారిస్తున్నారని 'ఎక్స్'లో పోస్ట్ చేసిన సందేశంలో ఆరోపించారు.

ఉగ్ర దాడిపై రష్యా, చైనాలతో దర్యాప్తు చేయించాలి

పాకిస్థాన్ రక్షణమంత్రి ఖవాజా సూచన

మాస్కో: పహల్గాం ఉగ్రదాడి ఘటనపై రష్యా, చైనాలతో దర్యాప్తు జరిపించాలని పాకిస్థాన్ కోరింది. రష్యాకు చెందిన 'ఆర్ఐఏ నోవాస్తి' న్యూస్ ఏజెన్సీతో పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ, 'సంక్షోభ సమయంలో రష్యా, చైనా లేదా పశ్చిమ దేశాలు చాలా సానుకూల పాత్రను పోషిస్తాయి. ఉగ్రదాడిపై ఎవరు చెబుతున్నది నిజమో తేల్చడానికి ఆయా దేశాలతో అంతర్జాతీయ దర్యాప్తును చేపట్టాలి' అని అన్నారు.

పాకిస్థాన్‌కు చైనా మద్దతు

భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలను నిశితంగా పరిశీలిస్తున్నట్టు చైనా పేర్కొంది. పాక్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్‌తో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ ఫోన్‌లో మాట్లాడారు. పాక్ సార్వభౌమత్వం, భద్రతా ప్రయోజనాలను కాపాడటంలో చైనా అండగా ఉంటుందని అన్నారు.

పాక్‌తో యుద్ధం అవసరం లేదు

- భారత్ తొందరపడకూడదు
- కర్ణాటక సీఎం సిద్ధరామయ్య
- పాక్ రత్న అంటూ బీజేపీ విమర్శలు

బెంగళూరు, ఏప్రిల్ 27: పహల్గాం దాడిపై కర్ణాటక సీఎం సిద్ధరామయ్య వ్యాఖ్యలు రాజకీయ వివాదానికి దారితీశాయి. పాకిస్థాన్‌తో యుద్ధానికి భారత్ తొందరపడకూడదని, భద్రతా చర్యలను పటిష్ఠం చేయటంపై దృష్టి సారించాలని ఆయన అభిప్రాయపడ్డారు. శనివారం మైసూర్‌లో ఆయన మాట్లాడుతూ, 'పాకిస్థాన్‌తో యుద్ధం అవసరం లేదు. మేం యుద్ధానికి అనుకూలం కాదు. శాంతి నెలకొనాలి. ప్రజలు సురక్షితంగా ఉన్నామని భావించేలా చూడాల్సిన బాధ్యత కేంద్రానిదే' అని అన్నారు. కేంద్ర ప్రభుత్వ భద్రతా వైఫల్యాలను తప్పుబట్టారు. ఆయన కామెంట్స్‌ను పాకిస్థాన్ మీడియా సైతం ప్రముఖంగా ప్రస్తావించింది. జియో న్యూస్ సహా పాక్‌కు చెందిన వివిధ న్యూస్ చానల్స్ ఆయన వ్యాఖ్యల్ని ప్రసారం చేశాయి. 'ఇండియాలోనే యుద్ధానికి వ్యతిరేకంగా నిరసన గళం వ్యక్తమవుతున్నది' అని పాక్ మీడియా పేర్కొన్నది. దీంతో ఈ వ్యవహారంపై ఆదివారం సీఎం సిద్ధరామయ్య వివరణ ఇచ్చారు. 'వెంటనే యుద్ధం వద్దన్నా. అంతేగానీ.. పూర్తిగా వద్దనలేదు' అంటూ చెప్పుకొచ్చారు.



శత్రువుకు మేలు చేసేలా సీఎం వ్యాఖ్యలు: కర్ణాటక బీజేపీ చీఫ్

సిద్ధరామయ్య వ్యాఖ్యలపై కర్ణాటక బీజేపీ మండిపడింది. పాకిస్థాన్ రత్నగా సిద్ధరామయ్య మాట్లాడుతున్నారని విపక్ష నేత, బీజేపీ నాయకుడు ఆర్ అశోక ఎద్దేవా చేశారు. జాతీయ భద్రతకు సంబంధించి ఎలా మాట్లాడాలో కూడా సిద్ధరామయ్యకు తెలియకపోవటం కర్ణాటక దురదృష్టమని, శత్రువుకు మేలు చేసేలా మాట్లాడారని విమర్శించారు.

దేశ విభజనతో అపరిష్కృతంగా మిగిలిపోయిన ప్రశ్నల ఫలితమేనా?

ఉగ్రదాడిపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి మణిశంకర్ అయ్యర్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ విభజన నాటి నుంచి అపరిష్కృతంగా మిగిలిపోయిన ప్రశ్నల వల్లనే ఈ విషాద ఘటన చోటుచేసుకున్నదా? అని ప్రశ్నించారు.

ఉగ్రవాదులు మతాన్ని అడగలేదు: కాంగ్రెస్ మంత్రి

పహల్గాం ఉగ్రదాడి ఘటనపై బాధితుల మాటల్ని తోసిపుచ్చుతూ.. కర్ణాటక కాంగ్రెస్ మంత్రి ఆర్‌బీ తిమ్మాపూర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం ఆయన 'ఎక్స్'లో స్పందిస్తూ, 'పహల్గాంలో ఉగ్రవాదులు మతం గురించి అడిగి కాల్పులు జరిపారన్నది నిజం కాదు. పహల్గాం బాధితురాలు (మంజునాథ భార్య పల్లవి) తలకాయ లేని మాటలు మాట్లాడింది. ఘటన తర్వాత మెదడుపై ఆమె నియంత్రణ కోల్పోయింది' అని అన్నారు. 'కార్గిల్ అయినా, పుల్వామా అయినా..ఇది పూర్తిగా భద్రతా పరమైన వైఫల్యం. ఘటనలో తన భర్తను కోల్పోయిన పల్లవి, మతితప్పి చెప్పిన మాటలు అవి. ఒకవేళ ఆమె మాట్లాడిందే నిజమైతే, ముస్లింలను ఉగ్రవాదులు ఎందుకు చంపారని ప్రశ్నిస్తున్నా?' అని అన్నారు. కులం, మతం అడిగి కాల్పులు జరపటం సాధ్యమా? అని ఆయన ప్రశ్నించారు.

కిలో బియ్యం 340.. కిలో చికెన్ 800

పాకిస్థాన్‌లో కొండెక్కిన ధరలు

ఇస్లామాబాద్, ఏప్రిల్ 27: ఇప్పటికే తీవ్ర నగదు కొరత, ఆర్థిక సంక్షోభంతో కునారిల్లుతున్న పాకిస్థాన్‌కు పులిమీద పుట్రలా భారత్ విధించిన పహల్గాం ఆంక్షలు కూడా తోడవ్వడంతో మరింత సంక్షోభంలోకి కూరుకుపోతున్నది. భారత్‌తో ఏ క్షణమైనా యుద్ధం ప్రారంభం కావచ్చునన్న వార్తలతో ఆ దేశ ద్రవ్యోల్బణం కొండెక్కింది. ఇప్పటికే ఆహార పదార్థాల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. బియ్యం, కూరగాయలు, పండ్లు, చికెన్‌ల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ప్రస్తుతం అక్కడ కేజీ చికెన్ ధర రూ.798, కిలో బియ్యం ధర 339, గుడ్లు డజన్ 332, ఆపిల్ కేజీ 288, పాలు లీటర్ 224, బ్రెడ్ 500 గ్రా. 161, అరటిపండ్లు కిలో 176, టమోటా కిలో 150, ఆలుగడ్డ కిలో 105, ఆరెంజ్ కిలో రూ.216ల ధర పలుకుతున్నాయి. ఎగుమతులపై భారత్ విధించిన ఆంక్షల కారణంగా పాకిస్థాన్‌లో పలు అత్యవసర మందులకు తీవ్ర కొరత ఏర్పడుతుందని అక్కడి అధికారులు ఆందోళన చెందుతున్నారు.

ఎప్పుడైనా.. ఎక్కడైనా!

- దేశ ప్రయోజనాలు కాపాడేందుకు సిద్ధం
- నేవీ యాంటీషిప్ ఫైరింగ్ పరీక్ష



న్యూఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడితో పాక్-భారత్ దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడిన క్రమంలో భారత నౌకాదళం తమ పోరాట పరాక్రమాన్ని ప్రదర్శించింది. నౌకాదళానికి చెందిన యుద్ధనౌకలు బహుళ యాంటీ-షిప్ ఫైరింగ్ (శత్రుదేశ నౌకలపై క్షిపణులు లేదా గన్ ఫైరింగ్ ద్వారా దాడి) విజయవంతంగా నిర్వహించింది. దీర్ఘ శ్రేణి కచ్చితమైన దాడులకు తాము సంసిద్ధంగా ఉన్నామని నౌకా దళం నొక్కిచెప్పింది. దేశ సముద్ర ప్రయోజనాలను ఎప్పుడైనా, ఎక్కడైనా, ఎలాగైనా కాపాడుకోవడంలో భారత నావికా దళం యుద్ధానికి సిద్ధంగా ఉందని, భవిష్యత్తు పరిణామాలను ఎదుర్కోడానికి సంసిద్ధంగా ఉందని పేర్కొంటూ దీని వీడియోలను విడుదల చేసింది. అయితే ఇవి ఎక్కడ, ఎప్పుడు జరిపిందీ వివరాలు వెల్లడించ లేదు.

ప్రతి భారతీయుడి రక్తం మరుగుతున్నది

బాధితులకు కచ్చితంగా న్యాయం జరుగుతుంది: మోదీ

న్యూఢిల్లీ: పహల్గాం ఉగ్రవాద దాడి బాధితులకు కచ్చితంగా న్యాయం జరుగుతుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. 26 మంది అమాయకులను పొట్టనబెట్టుకున్న ఉగ్రవాదులకు, వారి వెనుక ఉన్న కుట్రదారులకు కఠినాతి కఠినమైన శిక్షలు పడతాయని స్పష్టం చేశారు. ఈ దాడికి సంబంధించిన చిత్రాలు, వీడియోలను చూసిన ప్రతి భారతీయుడి రక్తం మరిగిపోతున్నదన్నారు. ప్రతి నెలా చివరి ఆదివారం ఆయన ప్రజలకు వినిపించే 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... ఉగ్రవాదంపై నిర్ణయాత్మక పోరాటానికి మన ఐక్యతే ప్రాతిపదిక అని చెప్పారు. జమ్ముకశ్మీర్ సాధిస్తున్న పురోగతిని చూసి ఓర్వలేక.. అమాయకులపై ఉగ్రవాదులు దాడి చేశారని ఆరోపించారు.

70 ఏండ్లలో తొలిసారి హనుమాన్‌గఢీని వీడి..

30న బాల రాముని దర్శనానికి ప్రధాన అర్చకుడు మహంత్

అయోధ్య: హనుమాన్‌గఢీ దేవాలయం ప్రధాన అర్చకుడు 'గద్దీ నషీన్' మహంత్ ప్రేమ్ దాస్ (70) తన జీవితంలో మొదటిసారి ఈ గుడి, తన ఇంటి బయటకు రాబోతున్నారు. అక్షయ తృతీయ సందర్భంగా ఈ నెల 30న ఆయన రామాలయంలో బాల రాముడిని దర్శించుకోనున్నారు. శతాబ్దాల నుంచి వస్తున్న ఆచార, సంప్రదాయాల ప్రకారం గద్దీ నషీన్ తన జీవితంలో ఈ గుడి, ఇంటి నుంచి బయటకు రాకూడదు. స్థానిక కోర్టులకు కూడా హాజరుకాకూడదు. అయితే, తనకు శ్రీరాముడిని దర్శనం చేసుకోవాలనే కోరిక ఉందని మహంత్ ప్రేమ్ దాస్ నిర్వాణీ అఖాడాకు తెలియజేయగా ఆమోదించింది. దీంతో ఆయన ఈ నెల 30న నాగ సాధువులు, శిష్యులు, భక్తులతో ఊరేగింపుగా వెళ్లి బాలరాముడిని దర్శించుకుంటారు.

మరదలితో వదిన పరార్!

- ముగ్గురు పిల్లలను వదిలేసి రహస్యంగా వివాహం
- అరెస్ట్ చేసిన బీహార్ పోలీసులు



దర్భంగ: బీహార్‌లోని దర్భంగ జిల్లాలో షాకింగ్ ఘటన జరిగింది. ముగ్గురు పిల్లల తల్లి తన మరదలితో స్వలింగ సంబంధం పెట్టుకొని ఆమెను రహస్యంగా పెండ్లాడి పరారైంది. ఈ నెల 26న ఆమె, ఆమె భర్త, మైనర్ మరదలు రాజస్థాన్ నుంచి ఆమె స్వగ్రామం కుషేష్వర్‌స్థాన్‌కు తిరిగి వచ్చినప్పుడు ఆమెను, ఆమె భర్తను బహెరి పోలీసులు అరెస్ట్ చేశారు. వారిద్దరిని జ్యుడిషియల్ కస్టడీలో ఉంచాలని కోర్ట్ ఆదేశించింది. మైనర్ బాలికకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆమె కుటుంబానికి అప్పజెప్పారు. పోలీసుల కథనం ప్రకారం క్రితి దేవికి 11 ఏండ్ల క్రితం కృష్ణ మాంఝీతో పెండ్లి జరిగింది. వారికి ముగ్గురు పిల్లలున్నారు. క్రితి దేవి మైనర్ బాలిక పెద్ద అక్కకు వదిన అవుతుంది. క్రితి దేవి రెండేండ్లుగా తమ ఇద్దరి కుటుంబాలకు తెలియకుండా మైనర్ బాలికతో ప్రేమాయణం సాగిస్తున్నది. క్రితి దేవి వదిలేస్తానని తరచూ తన భర్తను బెదిరించేది. అలాగే తన మైనర్ ప్రియురాలితో సంబంధాన్ని వదిలి పెట్టనని చెప్పేది. అయితే ఈ నెల 6న మైనర్ బాలిక తండ్రి తన కూతురు అపహరణకు గురైందని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈలోగా క్రితి దేవి, మైనర్ రహస్యంగా పెండ్లి చేసుకొని రాజస్థాన్‌కు పారిపోయారు. ఈ విషయం తెలిసి భర్త హెచ్చరించినా ప్రియురాలితో సంబంధాన్ని తెంచుకోవడానికి క్రితి దేవి నిరాకరించింది. ఈ ఘటనపై మైనర్ తల్లి స్పందిస్తూ క్రితి దేవిని ఒక కుటుంబ సభ్యురాలిగా గౌరవించి తమ కుటుంబంలోకి ఆహ్వానించామని.. అయితే ఆమె ఉద్దేశం తెలిసి ఉంటే ఆమెను ఇంట్లోకే రానిచ్చే వాళ్లమే కాదని తెలిపారు.

ఇజ్రాయెల్ దాడుల్లో 51 మంది మృతి

గాజా : ఇజ్రాయెల్ దాడుల్లో తాజాగా 51 మంది మరణించినట్లు గాజా స్ట్రిప్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆదివారం తెలిపింది. దీంతో మొత్తం మృతుల సంఖ్య 52,243కు చేరినట్లు పేర్కొంది. హమాస్ ఉగ్రవాద సంస్థతో కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇజ్రాయెల్ దళాలు మార్చి 18న పక్కనబెట్టి, ప్రతి రోజూ దాడులు చేస్తున్నాయి. సైనిక దళాలు బఫర్ జోన్‌ను విస్తరించాయి. రఫాను చుట్టుముట్టాయి. ఈ ప్రాంతంలో 50 శాతం భూభాగంపై పట్టు సాధించాయి.


800 గుడిసెలు ఆహుతి

ఢిల్లీలో ఇద్దరు చిన్నారుల మృతి

న్యూఢిల్లీ: ఢిల్లీలోని రోహిణి, సెక్టర్ 17లో ఉన్న ఝుగ్గి క్లస్టర్‌లో ఆదివారం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోగా, ఐదుగురు గాయపడ్డారు. 800 గుడిసెలు దగ్ధమయ్యాయి. అగ్నిమాపక సిబ్బంది మూడు గంటలపాటు శ్రమించి, మంటలను ఆర్పేశారు. రోహిణి డిప్యూటీ పోలీస్ కమిషనర్ అమిత్ గోయల్ మాట్లాడుతూ, రెండున్నరేళ్లు, మూడేళ్లు వయసుగల చిన్నారుల మృతదేహాలను గుర్తించినట్లు తెలిపారు.

స్పేస్‌లో సౌర విద్యుత్తు!

- అంతరిక్షం నుంచి నేరుగా భూమికి
- మైక్రోవేవ్ రూపంలో ట్రాన్స్‌మిషన్
- వైర్ల అవసరం లేకుండానే
- జపాన్ శాస్త్రవేత్తల పరిశోధన
- త్వరలో శాటిలైట్ ప్రయోగం



టోక్యో, ఏప్రిల్ 27: అంతరిక్షంలో సౌరవిద్యుత్తును ఉత్పత్తి చేసేందుకు జపాన్ సన్నాహాలు చేస్తున్నది. స్పేస్‌లో సూర్యరశ్మి సాయంతో కరెంటును తయారు చేసి, అక్కడి నుంచి నేరుగా భూమిపైకి పంపించేందుకు ప్రణాళికలు రచిస్తున్నది. స్పేస్ నుంచి భూమిపైకి వైర్ల అవసరం లేకుండానే, మైక్రోవేవ్ రూపంలో ఆ విద్యుత్తును పంపించేలా ప్రయోగాలు చేస్తున్నది. ఈ అసాధ్యాన్ని సుసాధ్యం చేయాలని జపాన్ స్పేస్ సిస్టమ్స్ (జేఎస్ఎస్) శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఒహిసామా (జపనీస్‌లో సూర్యుడు) పేరిట చేపడుతున్న ఈ ప్రయోగం కోసం ఇప్పటికే జపాన్ శాస్త్రవేత్తలు అన్నీ సంసిద్ధం చేశారు. కచ్చితమైన సమాచారం లేనప్పటికీ, ఏప్రిల్ తర్వాత ఏ క్షణంలోనైనా ఈ ప్రయోగం నిర్వహించే ఆస్కారం ఉంది.

ఎనర్జీ బీమ్ రూపంలో...

ప్రయోగంలో భాగంగా 400 పౌండ్స్ (180 (గ్రాములు) మాత్రమే బరువుండే ఓ శాటిలైట్‌ను శాస్త్రవేత్తలు అంతరిక్షంలోకి పంపించనున్నారు. ఈ శాటిలైట్‌లో 2 స్కేర్ మీటర్ల సోలార్ ప్యానెళ్లు ఉంటాయి. ఈ సోలార్ ప్యానెల్ సూర్యరశ్మిని గ్రహించి విద్యుత్తును ఉత్పత్తి చేస్తుంది. ఆ విద్యుత్తును బ్యాటరీలో స్టోర్ చేస్తుంది. సాధారణంగా భూమిపై సోలార్ ప్యానెళ్లు ఉత్పత్తి చేసే కరెంట్‌ను వైర్ల సాయంతో సరఫరా చేస్తారు. అయితే, స్పేస్‌లో వైర్ల సదుపాయం లేకపోవడంతో స్పేస్ నుంచి భూమికి ఈ విధంగా విద్యుత్తును పంపించడం సాధ్యపడదు. ఈ నేపథ్యంలో జపాన్ శాస్త్రవేత్తలు కొత్త పద్ధతిపై దృష్టి సారించారు. స్పేస్‌లో ఉత్పత్తి అయిన విద్యుత్తును తొలుత మైక్రోవేవ్ రూపంలోకి మారుస్తారు. ఆ తర్వాత ఎనర్జీ బీమ్ రూపంలో ఆ విద్యుత్తును భూమికి పంపిస్తారు. భూమిపై ఉండే యాంటెన్నాలు దాన్ని రిసీవ్ చేసుకుంటాయి. ప్రస్తుతానికి చాలా తక్కువ మొత్తంలో సౌర విద్యుత్తును ఉత్పత్తి చేసేందుకు ప్రయోగం చేస్తున్నారు. ఈ ప్రయోగం విజయవంతమైతే, భవిష్యత్తులో పెద్దమొత్తంలో ఉత్పత్తి చేయాలని జపాన్ శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

గతంలోనే అమెరికా పరిశోధనలు...

స్పేస్‌లో సౌర విద్యుత్తు ఉత్పత్తిపై ప్రయోగాలు చేయడం ఇదే మొదటిసారి కాదు. 2020లో ఎక్స్-37బీ ఆర్బిటల్ టెస్ట్ వెహికిల్ ద్వారా యూఎస్ నావల్ రిసెర్చ్ ల్యాబొరేటరీ (ఎన్ఆర్ఎల్) పరిశోధకులు స్పేస్‌లో సౌర విద్యుత్తును ఉత్పత్తి చేశారు. వైర్ల అవసరం లేకుండానే మైక్రోవేవ్ ఎనర్జీ రూపంలో దాన్ని భూమిపైకి పంపించారు. అయితే, కిలోవాట్-అవర్ సౌర విద్యుత్తు ఉత్పత్తికి ఎక్కువ వ్యయం అవడంతో ఆ పరిశోధనలకు స్వస్తి పలికారు. ఇప్పుడు భూమిపై కిలోవాట్-అవర్ సౌర విద్యుత్తు ఉత్పత్తికి 5 సెంట్స్ (100 అంటే ఒక డాలర్) మాత్రమే వ్యయం అవుతుండటంతో జపాన్ పరిశోధకులు ప్రయోగం చేస్తున్నారు.

కెనడాలో జనంపైకి దూసుకెళ్లిన కారు

11 మంది దుర్మరణం

వాంకోవర్: కెనడాలోని వాంకోవర్‌లో శనివారం రాత్రి ఫిలిపినో వారసత్వ, సాంస్కృతిక సంబరాల్లో విషాదం చోటు చేసుకుంది. ప్రజలు ఉత్సాహంగా లపు లపు డే ఫెస్టివల్‌ను జరుపుకుంటుండగా, ఓ కారు వారిపై నుంచి దూసుకెళ్లింది. దీంతో 11 మంది మరణించారు. 20 మంది గాయపడ్డారు. 30 ఏళ్ల వ్యక్తి ఈ కారును నడిపినట్లు పోలీసులు ప్రకటించారు. అతనిని అదుపులోకి తీసుకున్నామన్నారు. ఈ సంఘటన వెనుకగల ఉద్దేశాన్ని తెలుసుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇది ప్రమాదమా? ఉగ్రవాద దాడా? అనే అంశాలపై దర్యాప్తు చేస్తున్నారు.

ఖని దవాఖానలో కలెక్టర్ సతీమణి ప్రసవం



పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష సతీమణి విజయ శనివారం రాత్రి గోదావరిఖని ప్రభుత్వ దవాఖానలో ప్రసవించింది. కలెక్టర్ తన సతీమణికి మొదటి నుంచీ ప్రభుత్వ దవాఖానలోనే వైద్య పరీక్షలు చేయించగా, ఆమెకు పురిటినొప్పులు రావడంతో స్థానిక దవాఖానకు తీసుకువచ్చారు. శనివారం రాత్రి వైద్యులు ఆమెకు సిజేరియన్ చేసి ప్రసవం చేయగా, మగ బిడ్డకు జన్మనిచ్చింది. - ఫర్టిలైజర్‌సిటీ

ఎస్సెస్సీ మెమోలపై మార్కులు, గ్రేడ్లు

- ఉత్తర్వులు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- శ్రేణుల్లేకుండా కేవలం పాస్ అని ముద్రణకు ఆమోదం

హైదరాబాద్, ఏప్రిల్ 27 (నమస్తే తెలంగాణ): పదో తరగతి మార్కుల మెమోలను ఎలా ముద్రించాలన్న అంశానికి సర్కారు ఎట్టకేలకు తెరదించింది. 2024-25 విద్యాసంవత్సరానికి పదో తరగతి మెమోలపై మార్కులతోపాటు గ్రేడ్స్‌ను సైతం ముద్రించాలని నిర్ణయించింది. విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా తాజాగా ఉత్తర్వులు విడుదలచేశారు. పదో తరగతిలో ఈ విద్యాసంవత్సరం నుంచి గ్రేడింగ్ విధానాన్ని తీసేశారు. గ్రేడ్లస్థానంలో మార్కుల విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చారు. ఇంటర్నల్స్‌ను రద్దుచేయాలని తీసుకున్న నిర్ణయం ఆల స్యం కావడంతో ఈ ఒక్క ఏడాదికి ఇంటర్నల్స్ ఉంటాయని ప్రకటించారు. మెమోలపై మార్కులు ఎలా ముద్రించాలన్న అంశంపై ఏర్పాటు చేసిన కమిటీ పలు సిఫారసులు చేసింది. దీంతో ఫలితాల విడుదలకు లైన్ క్లియర్ అయ్యింది. రెండు, మూడు రోజుల్లో ఫలితాలు విడుదల కానున్నాయి.

మెమోల ముద్రణ ఇలా..

- పదో తరగతి మెమోలపై ఇంటర్నల్స్ మార్కులు, వార్షిక పరీక్షలు మార్కులుంటాయి. మొత్తం మార్కులతో పాస్ సర్టిఫికెట్ జారీచేస్తారు. గ్రేడ్లు, మార్కులను వేర్వేరుగా ముద్రిస్తారు.
- సబ్జెక్టులవారీగా సాధించిన మార్కులు, గ్రేడ్లు రెండింటిని సర్టిఫికెట్‌లో ముద్రిస్తారు.
- పదో తరగతిలో ఇంటర్నల్స్‌లో 20 మార్కులు కేటాయించారు. ఈ పాఠ్య కార్యక్రమాలకు కూడా గ్రేడ్లు ఇస్తారు. ఎస్సెస్సీ పాస్ సర్టిఫికెట్‌లో చూపుతారు.
- పదో తరగతి వార్షిక పరీక్షలను ప్రస్తుతం ఒక సబ్జెక్టులో 80 మార్కులకు నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షల్లో 28 మార్కులొస్తేనే పాసైనట్టు లెక్క. ఇంటర్నల్స్‌లో ఎన్ని మార్కులొచ్చినా వార్షిక పరీక్షల్లో 28 మార్కులు సాధించాల్సిందే. హిందీలో 16 మార్కులొస్తే పాస్ అయినట్టు.
- మెమోలపై ప్రథమశ్రేణి, ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి అంటూ ఏముండదు. ఎన్ని మార్కులొచ్చినా పాస్ అనే ముద్రిస్తారు.

తెలుగు భాషను కాపాడాల్సిందే

రౌండ్‌టేబుల్ సమావేశంలో భాషావేత్తల డిమాండ్

హైదరాబాద్, ఏప్రిల్ 27(నమస్తే తెలంగాణ): ఒకటో తరగతి నుంచి డిగ్రీ వరకు తెలుగును ప్రథమ భాషగా బోధించాలని పలువురు విద్యావేత్తలు డిమాండ్ చేశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలుగు భాషా పరిరక్షణ ఐక్య కార్యాచరణ సమితి ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. వక్తలు మాట్లాడుతూ ఇంటర్మీడియట్‌లో సంస్కృతాన్ని దేవనాగరి లిపిలోనే పరీక్ష రాసేలా ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలుగు భాషా పరిరక్షణకు కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. తెలుగు భాష పరిరక్షణకు కృషి చేయాలని, ప్రభుత్వ ఉత్తర్వులు కూడా తెలుగులోనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ చింతకింది కాశీం, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి చైర్మన్ డాక్టర్ నందిని సిధారెడ్డి, ఎమ్మెల్సీ కోదండరామ్, విద్యావేత్తలు పాల్గొన్నారు.

నూతన సీఎస్‌గా రామకృష్ణారావు

- తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి ఆర్థిక శాఖ బాధ్యతలు
- ఆర్థిక శాఖలో తనదైన ముద్ర
- 13 బడ్జెట్ల రూపకల్పనలో భాగం
- ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ నిధుల సమీకరణలో కీలకపాత్ర
- రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ శాఖ బాధ్యతలూ సమర్థంగా నిర్వహణ
- విధానాల రూపకల్పనలో దిట్ట
- తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బాధ్యతలు కూడా



హైదరాబాద్, ఏప్రిల్ 27(నమస్తే తెలంగాణ): రాష్ట్ర నూతన సీఎస్ నియామకంపై కొద్దిరోజులుగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావును రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఆదివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత కూడా తదుపరి ఉత్తర్వులు జారీచేసేంత వరకు ప్రస్తుతమున్న ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బాధ్యతలను కూడా చూసుకోవాలని ప్రభుత్వం మరో ఉత్తర్వులో పేర్కొన్నది. ప్రస్తుత సీఎస్ ఏ శాంతి కుమారి ఈనెల 30న పదవీ విరమణ చేయనున్న విషయం విదితమే.

13 బడ్జెట్ల రూపకల్పనలో భాగం...

కుడ్లిగి రామకృష్ణారావు 1991బ్యాచ్ ఐఏఎస్ అధికారి. ఆయనకు ఆర్థికపరమైన అంశాలు, ప్రభుత్వ పాలసీల అమలులో నైపుణ్యం ఉన్నది. ఇంటిగ్రేటెడ్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టం(ఐఎఫ్‌ఎంఐఎస్)ను ప్రవేశపెట్టడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవహారాలను అత్యంత పారదర్శకతతో విజయవంతంగా నిర్వహిస్తూ వస్తున్నారు. క్లిష్ట పరిస్థితులను సైతం అధిగమిస్తూ తెలంగాణను విజయపథాన పురోగమించేలా చేయడంలో తనవంతు కృషిచేస్తున్నారు. తెలంగాణ ఏర్పాటు అయినప్పటి నుంచి ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శిగా, ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గత 12ఏండ్లుగా 13 వార్షిక బడ్జెట్లకు రూపకల్పన చేయడం ద్వారా ఆయన సరికొత్త రికార్డు సృష్టించారు. ఇందులో 11 పూర్తిస్థాయి బడ్జెట్లు కాగా, రెండు ఓటాన్ అకౌంట్ బడ్జెట్లు ఉన్నాయి. నిరాటంకంగా 12 ఏండ్లుగా ఆర్థిక శాఖకు నేతృత్వం వహిస్తున్నందున ఆయనకు ఈ అవకాశం లభించింది. ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు నిధుల సమీకరణలో కీలకపాత్ర పోషించారు. అంతేకాదు, రాష్ట్ర విభజన సందర్భంగా రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ శాఖ బాధ్యతలు కూడా ఆయన నిర్వర్తించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆదిలాబాద్, గుంటూరు జిల్లాల కలెక్టర్‌గా, విద్యాశాఖ డైరెక్టర్‌గా, వైద్య శాఖ, ప్రణాళికా శాఖ ముఖ్య కార్యదర్శిగా పని చేశారు. ప్రణాళికాశాఖ బాధ్యతల్లో భాగంగా జీఐఎస్ వ్యవస్థను పటిష్ఠపర్చడంతోపాటు వివిధ శాఖలకు చెందిన సమగ్ర డేటా సేకరణ, విశ్లేషణ ద్వారా సరైన ప్రణాళికలు రూపొందించి, అమలు చేసేందుకు కృషిచేశారు. ప్రభుత్వ విధులు సక్రమంగా కొనసాగే విధంగా వివిధ శాఖలను సమన్వయపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నారు. విధానాల రూపకల్పన, ఆర్థికపరమైన వ్యూహాలు, అభివృద్ధి ప్రాధాన్యతలు తదితర అంశాలపై ప్రభుత్వానికి సరైన సూచనలు, సలహాలు ఇస్తూ పరిపాలనలో తనదైన ముద్ర వేశారు. సెంటర్‌ఫర్ గుడ్ గవర్నెన్స్ డైరెక్టర్ జనరల్‌గా దేశంలోని పలు రాష్ట్రాల్లో ఐటీ ఆధారిత సంస్కరణలు ప్రవేశపెట్టడంలో ఆయన కీలకపాత్ర పోషించారు. ఐఐటీ కాన్పూర్ నుంచి బీటెక్, ఐఐటీ ఢిల్లీ నుంచి ఎంటెక్, అమెరికాలోని డ్యూక్ యూనివర్సిటీ నుంచి ఇన్వెస్ట్‌మెంట్స్‌లో ఎంబీఏ పూర్తిచేశారు. వచ్చే ఆగస్టు నెలాఖరుకు ఆయన పదవీ విరమణ చేయనున్నారు.

సీజీజీ వైస్ చైర్మన్‌గా గోయల్

- భారీగా ఐఏఎస్‌ల బదిలీ
- 20మందికి ఒకేసారి స్థానచలనం
- సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు



హైదరాబాద్, ఏప్రిల్ 27 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం భారీగా ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. ఒకేసారి 20మంది సీనియర్ ఐఏఎస్‌లకు స్థానచలనం కల్పించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదివారం ఉత్తర్వులు జారీచేశారు. సీనియర్ ఐఏఎస్ అధికారులు శశాంక్ గోయల్‌ను సెంటర్‌ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ) వైస్ చైర్మన్‌గా, జయేశ్‌రంజన్‌ను ఇండస్ట్రీ, ఇన్వెస్టిమెంట్ సెల్ సీఈవోగా, దాన కిశోర్‌ను కార్మికశాఖ ముఖ్య కార్యదర్శిగా నియమించారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా ఉన్న ఆర్వీ కర్ణన్‌ను జీహెచ్‌ఎంసీ కమిషనర్‌గా బదిలీ చేశారు. పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న స్మితాసబర్వాల్‌ను స్టేట్ ఫైనాన్స్ కమిషన్ మెంబర్ సెక్రటరీగా నియమించారు.

పేరు	ప్రస్తుత స్థానం	బదిలీస్థానం
డాక్టర్ శశాంక్‌గోయల్	ఎంసీఆర్‌హెచ్చార్డీ డైరెక్టర్ జనరల్	సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ వైస్ చైర్మన్, ఏపీటీఆర్‌ఐ డీజీగా పూర్తి అదనపు బాధ్యతలు
జయేశ్‌రంజన్	ఐటీఈ అండ్‌సీ, క్రీడాశాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి	ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, సీఎంవో, ఇండస్ట్రీ, ఇన్వెస్ట్‌మెంట్ సెల్ సీఈవో
సంజయ్‌కుమార్	ఎల్ ఈటీఅండ్‌ఎఫ్ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి	పరిశ్రమలు, వాణిజ్య శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి
దాన కిశోర్	ఎంఏయూడీ ముఖ్య కార్యదర్శి	కార్మిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఎంప్లాయిమెంట్, శిక్షణ శాఖ డైరెక్టర్
స్మితా సబర్వాల్	పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి	రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ మెంబర్ సెక్రటరీ
టీకే శ్రీదేవి	మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్, డైరెక్టర్	పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి (హెచ్‌ఎండీఏ బయట),
ఇలంబరి	జీహెచ్‌ఎంసీ కమిషనర్	పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి (హెచ్‌ఎండీఏ పరిధి)
ఆర్వీ కర్ణన్	ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్	జీహెచ్‌ఎంసీ కమిషనర్
కే శశాంక	రాష్ట్ర ఫ్లాగ్‌షిప్ ప్రాజెక్టుల కమిషనర్	ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్, మైన్స్, జియాలజీ డైరెక్టర్‌గా పూర్తి అదపు బాధ్యతలు
ఎస్ హరీశ్	ఐఅండ్‌పీఆర్ స్పెషల్ కమిషనర్	జెన్‌కో సీఎండీ, రెవెన్యూ శాఖ అదనపు కార్యదర్శి
కే నిఖిల	టీజీఆర్‌ఐడీ సీఈవో	రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌కు సెక్రటరీ, సీఈవో
సంగీత సత్యనారాయణ	సీఎం అదనపు కార్యదర్శి	ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్, ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ సీఈవోగా అదనపు బాధ్యతలు
ఎస్ వెంకట్రావు	ప్రభుత్వ ప్రొటోకాల్ డైరెక్టర్	దేవాదాయ శాఖ డైరెక్టర్, యాదగిరిగుట్ట ఈవో
పీ కాత్యాయనీదేవి	స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్	సెర్ప్ అదనపు కార్యదర్శి
ఈవీ నర్సింహారెడ్డి	పాఠశాల విద్య డైరెక్టర్	ఇండస్ట్రీ, ఇన్వెస్ట్‌మెంట్ సెల్ అదనపు సీఈవో, ఎంఆర్‌డీసీఎల్ ఎండీ
బీ హేమంత్ సహదేవ్‌రావు	టీజీఎంఎస్‌ఐడీఎస్ మేనేజింగ్ డైరెక్టర్	జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్
జీ ఫణీంద్రారెడ్డి	హైదరాబాద్ చీఫ్ రేషనింగ్ ఆఫీసర్	టీజీఎంఎస్‌ఐడీసీ మేనేజింగ్ డైరెక్టర్
పీ కథిరవన్	హైదరాబాద్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)	పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ జాయింట్ కమిషనర్
విద్యాసాగర్	ప్రభుత్వం చీఫ్ సెక్రటరీ ఓఎస్డీ	హైదరాబాద్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), హైదరాబాద్ చీఫ్ రేషనింగ్ ఆఫీసర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు
ఆర్ ఉపేందర్‌రెడ్డి	ఎంఏయూడీ అదనపు కమిషనర్	హెచ్‌ఎండీఏ సెక్రటరీ

28/04/2025

పాడ్యమి

సోమవారం, సూర్యోదయం: 5-52, సూర్యాస్తమయం: 6-35. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖమాసం శుక్లపక్షం
తిథి: పాడ్యమి రాత్రి 9-11 వరకు.
నక్షత్రం: భరణి రాత్రి 9-38 వరకు.
వర్జ్యం: ఉదయం 9-01 నుంచి ఉదయం 10-25 వరకు.
రాహుకాలం: ఉదయం 7-28 నుంచి ఉదయం 9-03 వరకు.
దుర్ముహూర్తం: పగలు 12-39 నుంచి పగలు 1-29 వరకు, **పునర్ దుర్ముహూర్తం:** పగలు 3-11 నుంచి సాయంత్రం 4-02 వరకు.
అమృతకాలం: సాయంత్రం 5-25 నుంచి సాయంత్రం 6-49 వరకు.

ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమానికి కృషి

- దశలవారీగా పెండింగ్ అంశాల పరిష్కారం
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



హైదరాబాద్, ఏప్రిల్ 27 (నమస్తే తెలంగాణ): ఆర్టీసీ రిటైర్డ్ అధికారులు, సిబ్బంది సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల పెండింగ్ అంశాలను దశలవారీగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు. ఆదివారం జరిగిన టీజీఎస్‌ఆర్టీసీ రిటైర్డ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 5వ వార్షికోత్సవంలో 90 ఏండ్లు నిండిన రిటైర్డ్ ఉద్యోగులను సంస్థ ఎండీ వీసీ సజ్జనర్‌తో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.. ప్రజారవాణా వ్యవస్థ మేలు కోసం రిటైర్డ్ అధికారులు, ఉద్యోగులు చేసిన సేవలు ఎంతో గొప్పవని కొనియాడారు. ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమం, ప్రజల సౌకర్యవంతమైన రవాణా సౌకర్యం, సంస్థ పరిరక్షణ.. ఈ మూడు అంశాలే ప్రాధాన్యాలుగా సంస్థ ముందుకెళ్తుందని స్పష్టం చేశారు. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ ఆర్థిక పరిపుష్టి సాధిస్తున్నదని తెలిపారు. తెలంగాణ ఆర్టీసీని దేశంలోనే నంబర్ వన్ సంస్థగా మార్చేలా ప్రభుత్వం అన్ని రకాలు చర్యలు తీసుకుంటుందని చెప్పారు. అనంతరం సజ్జనర్ మాట్లాడుతూ.. రిటైర్డ్ అధికారులు, ఉద్యోగులకు సంస్థపైనా ప్రేమ, అభిమానం ఎక్కువగా ఉంటుందని, పదవీ విరమణ పొందాక కూడా ఆర్టీసీ బాగుకోసం పరితపిస్తుంటారని అన్నారు. ఈ సమావేశంలో రిటైర్డ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగవేందర్‌రావు, వైస్ ప్రెసిడెంట్ నాగరాజు, సెక్రటరీ విజయ్‌కుమార్, జాయింట్ సెక్రటరీ సీతరాం బాబు, ట్రెజరీ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి తుమ్మలతో జార్ఖండ్ వ్యవసాయ మంత్రి భేటీ



హైదరాబాద్, ఏప్రిల్ 27(నమస్తే తెలంగాణ) : రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుతో జార్ఖండ్ వ్యవసాయ శాఖ మంత్రి శిల్పి నేహా తెర్కే ఆదివారం భేటీ అయ్యారు. ఎన్‌ఎంఆర్‌ఐ, ఎఫ్‌డీబీ, ఐఐఎంఆర్ సమావేశాల్లో పాల్గొనేందుకు హైదరాబాద్ వచ్చిన ఆమె సచివాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇరు రాష్ట్రాల్లో వ్యవసాయ సంబంధిత అంశాలపై సవివరంగా చర్చించారు.

నిచినోను సందర్శించిన బృందం..

జపాన్‌లో పర్యటిస్తున్న ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి, డైరెక్టర్ గోపీతోపాటు అధికారుల బృందం ఆదివారం ప్రముఖ ఆగ్రో కెమికల్ సంస్థ నిచినోను సందర్శించారు. ఈ సందర్భంగా పురుగు మందులు, శిలీంద్ర వినాశకాలపై జరుగుతున్న పరిశోధనలను తెలుసుకున్నారు. తెలంగాణలో వ్యవసాయరంగ అభివృద్ధికి నిచినో సంస్థతో భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తామని చిన్నారెడ్డి తెలిపారు.

చంచల్‌గూడ జైలుకు ఈఎన్సీ హరిరాం

సైదాబాద్, ఏప్రిల్ 27: కాళేశ్వరం ప్రాజెక్టు ఇంజినీర్ ఇన్ చీఫ్ భూక్య హరిరాంను ఏసీబీ అధికారులు చంచల్‌గూడ జైలుకు రిమాండ్ నిమిత్తం తరలించారు. శనివారం రాత్రి న్యాయమూర్తి నివాసంలో ఆయన్ని హాజరు పరిచి.. అక్కడ నుంచి చంచల్‌గూడ జైలుకు తీసుకెళ్లారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ఇంజినీర్ ఇన్ చీఫ్‌గా పనిచేస్తున్న హరిరాం ఇంటితోపాటు, ఆయన పనిచేస్తున్న కార్యాలయం, బంధువుల ఇండ్లల్లో ఏసీబీ అధికారులు ఏకకాలంలో దాడులు నిర్వహించి పలు పత్రాలు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే.

అవినీతిలో ఓవర్‌లోడ్.. సేవల్లో షార్ట్‌సర్క్యూట్

- విద్యుత్తు సంస్థల్లో రాజ్యమేలుతున్న అధికారుల నిర్లక్ష్యం
- గాడి తప్పిన పని విధానం, పెద్దఎత్తున ఫైళ్లు పెండింగ్
- డిస్కంలలో పేరుకున్న అవినీతి-ఏసీబీ వరుస దాడులు
- ఏఈలకు ప్రమోషన్లు ఇచ్చినా పోస్టింగ్స్ ఇవ్వని జెన్‌కో
- యాదాద్రి పవర్ ప్లాంట్‌లో వేధిస్తున్న ఇంజినీర్ల కొరత
- ప్రభుత్వం, ఉన్నతాధికారులపై ఉద్యోగ సంఘాల విమర్శలు



ప్రమోషన్స్ ఇచ్చి.. పోస్టింగ్స్ మరిచి!

టీజీ జెన్‌కోలోని కొందరు అసిస్టెంట్ ఇంజినీర్(ఏఈ)ల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. 2024 అక్టోబర్ 9న 203 మంది అసిస్టెంట్ ఇంజినీర్(ఏఈ)లకు అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్(ఏడీఈ)లుగా పదోన్నతి కల్పించారు. ప్రమోషన్స్‌లో అక్రమాలు జరిగాయని కొందరు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసుపై హైకోర్టు జనవరి 31న తుది తీర్పునిచ్చింది. పోస్టింగ్స్ ఇచ్చేందుకు లైన్‌క్లియర్ అయింది. తీర్పు వచ్చి నెలలు గడిచినా ఉన్నతాధికారులు పోస్టింగ్స్ మాత్రం ఇవ్వలేదు. దీంతో పాలన అస్తవ్యస్తమై, పనులు గాడి తప్పుతున్నాయని ఉద్యోగ సంఘాల నేతలు మండిపడుతున్నారు.

హైదరాబాద్, ఏప్రిల్ 27 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని విద్యుత్తు సంస్థల్లో పాలన పూర్తిగా గాడి తప్పిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ట్రాన్స్‌కో, జెన్‌కోకు రెగ్యులర్ సీఎండీలు లేకపోవడంతో పరిస్థితి అస్తవ్యస్తంగా తయారైందని ఆయా శాఖల్లోనే చర్చ జరుగుతున్నది. 'పెద్దసార్లు' ఆఫీసులకు రావడంలేదని తెలుస్తున్నది. ఎప్పుడో ఓసారి చుట్టం చూపుగా వచ్చినా ఫైళ్లు ముట్టుకోవడం లేదని సమాచారం. ముఖ్యమైన నిర్ణయాలు కార్యరూపు దాల్చడంలేదని ఇంజినీర్లు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. డిస్కంలలో పైసల్లేనిదే పనులు కావడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏసీబీ దాడులు చేసినా తీరు మారడంలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

అనుభవంలేని అధికారులు..

ఆగమాగం పనులు

రాష్ట్రంలో ఉద్యోగుల బదిలీలు, పదోన్నతులు చేపట్టారు. కానీ ట్రాన్స్‌కో, జెన్‌కోలో బదిలీలు చేయలేదు. ట్రాన్స్‌ఫర్ పాలసీని కూడా రూపొందించలేదు. కానీ దక్షిణ డిస్కం, ఉత్తర డిస్కం పరిధిలో మాత్రమే బదిలీలు చేశారు. ఈ బదిలీల్లోనూ లంచాలు చేతులు మారాయన్న ఆరోపణలున్నాయి. యాదాద్రి పవర్ ప్లాంట్‌లో నాలుగు నెలలుగా అనుభవం గల ఇంజినీర్లు, సిబ్బంది లేకపోవడంతో పనులకు ఆటంకం కలుగుతున్నది. వైటీపీఎస్ యూనిట్-2 బాయిలర్‌లో ఇటీవల క్లింకర్(సున్నం బూడిద) పేరుకుపోయి ఉత్పత్తి ఆగింది. మరమ్మతులు చేస్తుండగా వేడి బూడిద మీద పడి కార్మికులు గాయపడ్డారు. కొందరు ఏకంగా రెండు జీతాలు తీసుకుంటున్నట్టు ఆరోపణలు ఉన్నాయి.



ఇందిరమ్మ ఇల్లు రాలేదని సైదాపూర్ మండలం ఎక్లాస్‌పూర్ పంచాయతీ ఎదుట పొయ్యి వెలిగించి నిరసన తెలుపుతున్న భవాని

ఇందిరమ్మ ఇల్లు రాలేదని నిరసన

- తనకు ఎందుకివ్వలేదని పంచాయతీ కార్యాలయం ఎదుట పొయ్యి వెలిగించి మహిళ ఆందోళన

సైదాపూర్, ఏప్రిల్ 27 : నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు రాలేదని కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం ఎక్లాస్‌పూర్‌కు చెందిన తాడవేణి భవాని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు ఆదివారం ఆమె కుటుంబ సభ్యులతో కలిసి గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట పొయ్యి వెలిగించి నిరసన తెలిపింది. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో తనపేరు లేకపోవడంతో వంట సామగ్రి, మంచం, తదితర వస్తువులతో గ్రామ పంచాయతీ కార్యాలయానికి వచ్చింది. తనకు ఇల్లు ఎందుకు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తంచేస్తూ జీపీ ఎదుట పొయ్యి పెట్టి వంట చేసింది. దీంతో ఇందిరమ్మ కమిటీ సభ్యులు అక్కడికి చేరుకుని సమస్యను పరిష్కరిస్తామని, ఇల్లు వచ్చేలా చూస్తామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించింది.



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మార్కెట్‌యార్డ్‌లో వర్షానికి ధాన్యం కొట్టుకుపోగా, ధాన్యాన్ని పారతో దగ్గరకు చేర్చుతున్న రైతు

అకాల వర్షానికి తడిసిన ధాన్యం

నారాయణపేట జిల్లాలో పిడుగుపాటుకు ఇద్దరు మృతి

మక్తల్/చౌటుప్పల్/ భూదాన్‌పోచంపల్లి, ఏప్రిల్ 27 : నారాయణపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ఆదివారం కురిసిన అకాల వర్షానికి ధాన్యం తడిసింది. నారాయణపేట జిల్లా మక్తల్‌లో మండలం ఉప్పర్‌పల్లిలో పిడుగుపడటంతో భవన నిర్మాణ కార్మికుడు అంజప్ప(30) అక్కడికక్కడే మృతి చెందాడు. ఇదే మండలంలో దాదన్‌పల్లిలో పిడుగుపాటుకు కురుమూర్తి (16) మరణించాడు. మక్తల్ పట్టణంతోపాటు కృష్ణ మండలం కాందోటి గ్రామంలో పిడుగుపాటుకు రెండు పశువులు మృత్యువాతపడ్డాయి. మాగనూరు, కృష్ణ మండలాల్లో ఆరబెట్టిన ధాన్యం వర్షానికి తడిసింది. యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌తోపాటు భూదాన్ పోచంపల్లి మండలం శివారెడ్డిగూడెంలో ధాన్యం తడవడంతో అన్నదాతలు అవస్థలు పడ్డారు. ఒక్కసారిగా వర్షం రావడంతో ధాన్యం తడిసిందని, ధాన్యం తెచ్చి పదిరోజులైనా కొనుగోలు చేయడం లేదని రైతులు మండిపడుతున్నారు. వర్షాలు కురిసినప్పుడు ధాన్యాన్ని కాపాడుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కర్రెగుట్టలో సొరంగాలు

ములుగు, ఏప్రిల్ 27(నమస్తేతెలంగాణ) : ఆపరేషన్ కగార్‌లో భాగంగా తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దుల్లో విస్తరించి ఉన్న కర్రెగుట్టల్లో మావోయిస్టుల జాడ కోసం పోలీసు బలగాలు చేపడుతున్న కూంబింగ్ ఆదివారం 7వ రోజుకు చేరుకున్నది. తుపాకీ తూటాలు, బాంబుల శబ్దాలతో అడవి దద్దరిల్లుతున్నది. రాత్రింబవళ్లు సాగుతున్న ఈ కూంబింగ్‌లో కర్రెగుట్టల్లోని సొరంగాలు, గుహలు సవాల్‌గా మారినట్టు తెలుస్తున్నది. కర్రెగుట్టలపై శాస్త్రీయంగా ఏర్పడిన గుహలతోపాటు మావోయిస్టులు ఏర్పర్చుకున్న సొరంగాలు అనేకం ఉన్నట్టు సమాచారం. కూంబింగ్ పార్టీలకు దొరకకుండా మావోయిస్టులు సొరంగాలు, గుహలలో తల దాచుకున్నట్టు కేంద్ర బలగాలు అనుమానిస్తున్నట్టు తెలిసింది. మావోయిస్టులకు కంచు కోట అయిన కర్రెగుట్టలను చుట్టుముట్టిన కేంద్ర బలగాలు కూంబింగ్ కొనసాగిస్తున్నది. ఇటీవల ముగ్గురు మహిళా మావోయిస్టులు ఎదురు కాల్పుల్లో మృతి చెందగా, వారి మృతదేహాలను బీజాపూర్‌కు తరలించారు. శనివారం జరిగిన ఎదురుకాల్పుల్లో దాదాపు 38 మంది మావోయిస్టులు హతమైనట్టు వార్తలు చక్కర్లు కొట్టగా దీనిపై పోలీస్ బలగాలు ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు. పోలీసుల హిట్ లిస్టులో అగ్ర నాయకులు హిడ్మా, దేవలే టార్గెట్‌గా ఈ కూంబింగ్ కొనసాగిస్తున్నట్టు తెలుస్తున్నది. అడవిలోని అణువణువును పోలీసు బలగాలు తనిఖీలు చేస్తూ మావోయిస్టులు అమర్చిన బాంబులను నిర్వీర్యం చేస్తూ ముందుకు సాగుతున్నట్టు సమాచారం.

హెలికాప్టర్, డ్రోన్‌లతో ముమ్మర గాలింపు

తెలంగాణ-ఛత్తీస్‌గఢ్‌లోని రాష్ట్రాల సరిహద్దుల వరకు విస్తరించి ఉన్న కర్రెగుట్టను ఆధీనంలోకి తీసుకున్న పోలీస్ బలగాలు కూంబింగ్‌ను సాగిస్తూ ముందుకు సాగుతూనే ఏరియల్ సర్వేలో భాగంగా హెలికాప్టర్, డ్రోన్‌లతో తనిఖీలు చేపడుతున్నాయి. ఏజెన్సీ ప్రాంతంలో ఏడు రోజులుగా హెలికాప్టర్లు, డ్రోన్‌లు చక్కర్లు కొడుతున్నాయి. నిరుడు ఎన్నడూ లేని విధంగా పోలీస్ బలగాలు మావోయిస్టుల ఏరివేతను పకడ్బందీ ప్రణాళికతో ముందుకు కదులుతున్నట్టు తెలుస్తున్నది. వారంరోజులుగా కొనసాగిస్తున్న కూంబింగ్‌కు సంబంధించిన వివరాలు పోలీస్ అధికారులు బయటకు రానివ్వడం లేదు. ఏ క్షణంలో ఏం జరుగుందో తెలియని పరిస్థితిలో ఏజెన్సీ ప్రాంతవాసులు భయాందోళనకు గురవుతున్నారు.



అడవిలో మావోయిస్టు మృతదేహాన్ని మోసుకెళ్తున్న పోలీసు బలగాలు (ఫైల్)

కాల్పుల విరమణకు కేంద్రాన్ని ఒప్పించండి

సీఎం రేవంత్‌కు శాంతిచర్చల కమిటీ విన్నపం

హైదరాబాద్, ఏప్రిల్ 27 (నమస్తే తెలంగాణ): మావోయిస్టులపై కాల్పుల విరమణకు కేంద్రాన్ని ఒప్పించాలని శాంతిచర్చల కమిటీ సీఎం రేవంత్‌రెడ్డిని కోరింది. ఆదివారం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరిపేలా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సీఎంకు కమిటీ కన్వీనర్ జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ అన్వర్‌ఖాన్, దుర్గాప్రసాద్, జంపన్న, రవి చందర్‌లు వినతిపత్రం అందజేశారు. సీఎం మాట్లాడుతూ.. నక్సలిజాన్ని మా ప్రభుత్వం సామాజిక కోణంలో మాత్రమే చూస్తుంది తప్ప.. శాంతిభద్రతల అంశంగా పరిగణించదని చెప్పారు. దీనిపై సీనియర్ నేత జానారెడ్డితోపాటు, మంత్రులతో చర్చించి ఒక నిర్ణయాన్ని ప్రకటిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

జిందగీ
చింతన
నమస్తే తెలంగాణ హైదరాబాద్
సోమవారం 28 ఏప్రిల్ 2025
www.ntnews.com

కొనే బంగారం కాదు.. చేసే దానం అక్షయం

వైశాఖ మాసం శుక్లపక్షంలో వచ్చే తదియను 'అక్షయ తృతీయ' అంటారు. 'మహాభారతం'లో ధర్మరాజు సూర్యారాధన చేసి, భాస్కరుడి నుంచి అక్షయపాత్రను పొందిన రోజు ఇదేననీ, అందువల్ల ఈ పర్వదినం 'అక్షయ తృతీయ'గా ప్రసిద్ధి పొందిందనీ కొందరి విశ్వాసం. అక్షయ తృతీయ రోజు బంగారం కొంటే అక్షయమైన సంపదలు కలుగుతాయన్న విశ్వాసం ఉంది. అయితే, దీనికి శాస్త్ర ప్రమాణం కనిపించదు. ఈరోజు చేసే పుణ్యకార్యాలు, జపతపాలు, దానధర్మాలు అక్షయమైన ఫలితాలు ఇస్తాయని శాస్త్ర వచనం. దానాలలో స్వర్ణదానం శ్రేష్ఠమైనదని చెబుతారు. అక్షయ తృతీయ సందర్భంగా బంగారం దానమివ్వాలే కానీ, కొనుగోలు చేయడం వల్ల కలిగే ప్రయోజనం వ్యక్తిగత సంతృప్తి మాత్రమే! పార్వతీదేవికి అక్షయ తృతీయ ప్రత్యేకతను వివరించిన పరమేశ్వరుడు 'ఈ పర్వదినం నాడు అక్షయ స్వరూపుడైన దైవాన్ని ఆరాధిస్తే అనంతమైన అనుగ్రహం కలుగుతుంద'ని వివరించాడట. పరమ పవిత్రమైన గంగానది దివినుంచి భువికి దిగివచ్చిన రోజు ఇదేనని పురాణ కథనం. అంతేకాదు, కుచేలుడు శ్రీకృష్ణ దర్శనంతో అక్షయమైన సంపదలు పొందిన రోజు ఇదేనని కొందరి భావన. ఒక పేదరాలు తన జోలెలో వేసిన ఉసిరికాయను స్వీకరించి, ఆమె దాన గుణాన్ని గుర్తించి ఆదిశంకరులు అమ్మవారిని 'కనకధారా స్తోత్రం'తో ప్రార్థించి ఆ పేదరాలి ఇంట బంగారు ఉసిరికాయల వాన కురిపించింది కూడా వైశాఖ శుద్ధ తదియనాడే అని చెబుతారు. ఈ రోజు ఆచరించే మంచి పనులు ఏవిధంగా అయితే ఉత్తమ ఫలితాలను ఇస్తాయో, దుష్కార్యాలు చేస్తే వాటి ప్రభావం కూడా అక్షయంగా వెంటాడుతుందని పెద్దల మాట. అందుకే, ఉన్నంతలో పేదలకు దానం ఇవ్వడం, భగవన్నామ స్మరణ వల్ల దైవానుగ్రహం అనంతంగా పొందగలుగుతాం.

... భార్గవ్


బుధవారం అక్షయ తృతీయ



మన పోతన మధురిమ 202 వ భాగం

మథురపై మగధ దాడి

శుక యోగి పరీక్షిత్తుతో– రాజా! సారమతి– స్థిరచిత్తంతో గిరిధారి, గోకుల విహారి, కంసారి కృష్ణుని కీర్తిస్తూ మధురాపురి చేరిన హరిదాసవర్యుడు ఉద్ధవుడు, అఘ సంహారి– పాపాలను రూపుమాపేవాడు, రిపుజన మదాపహారి– శత్రువుల మదమును మర్దించేవాడు, వనమాలాధారి శౌరిని– పరమాత్మని దర్శించాడు. నందాది గోపకులు, గోపికా బృందం ప్రేమబంధంతో పంపిన కానుకలను రామకృష్ణులకు, ఉగ్రసేన మహారాజుకి కడు వేడుకతో విడి– విడిగా సమర్పించాడు. తదుపరి ఏకాంతంగా, ''ప్రేమమూర్తులైన గోప భామలను వ్రేపల్లెలో దుస్సహమైన విరహవేదనకు గురిచేసి, ఓ రాధాకాంతా! నువ్వు మథురలో ఎలా మనగలుగుతున్నావు? గోవిందా! ఇదేనా నీ 'సచ్చిదానంద' స్వరూపం?'' అని ఉద్ధవుడు అధిక్షేపించ– ఎత్తిపొడవగా మాధవుడు– 'ఉద్ధవా! కామతప్తయైన కుబ్జను– సైరంధ్రిని సైతం నేను ఉపేక్షింపలేనే! అలాంటిది, తమ అన్ని అపేక్ష– ఆకాంక్షలను నాకే సమర్పించి ఉన్న ఆ గోప పురంధ్రీ– స్త్రీ మణులను ఉపేక్షిస్తానా? నా ప్రతి రోమకూపంలో ఆ రమణలే రమిస్తున్నారు' అని పలికాడు.

రాజా! గతంలో ఇచ్చిన వాగ్దానం నెరవేర్చడానికి అబ్జాక్షుడు– కృష్ణుడు ఉద్ధవునితో కలసి కుబ్జ గృహానికి వెళ్లి ఆ సరోజముఖిని మనోజ కేళిలో కరగించాడు. ఆమె మదనతాపాన్ని దిగవిడిచింది.

క|| 'ఏ వేదంబుల గానని
దేవోత్తము గాంచి ముక్తి తెరువడుగక రా
జీవేక్షణ రతి యడిగెను
భావింప దదీయ కర్మఫల మెట్టిదియో?'..

ఇందుముఖి త్రివక్ర– కుబ్జ పూర్వం తాను గోవిందునికి సమర్పించిన సుగంధ లేపనాల లేశమైన– కొద్ది పుణ్య ప్రభావం చేత, వేదాలకు కూడా అందరాని ముకుందుని కని కూడా ముక్తిని కోరక, పూనిక– పూర్వ జన్మ సంస్కార బలంతో అతని పొందును కోరింది. లీలా రసికుడు ఆ బాలామణిని మన్మథ సౌఖ్యాలలో ఓలలాడించాడు. కోరిన దానిని కాదనక ఆమోదించి ఇవ్వడం దామోదరుని స్వభావం కదా! కుబ్జ చెలికత్తెలందరూ 'ఇది నిజంగా కనీ వినీ ఎరుగని– అరుదైన భాగ్యం' అని కొనియాడగా శ్రీశుకముని మాత్రం ఆమెని 'భాగ్యహీన'గా పేర్కొని ముందుకు సాగాడు. అటుపిమ్మట చతుర నటమూర్తి కృష్ణుడు రామ, ఉద్ధవులను వెంటపెట్టుకొని అక్రూరుని ఇంటికి వెళ్లాడు. ఆనందంతో అందలమెక్కిన అక్రూరుడు కొందలపాటు (కలత, సంతాపం) మాని త్రివిక్రముని అడుగులను తన ఒడిలో ఇడు– పెట్టుకొని ఒత్తుతూ ఇలా నుడివాడు–

శా|| 'ఏ పుణ్యాతిశయ ప్రభావముతో యీ జన్మమందిక్కడన్
నీ పాదంబులు గంటి నిన్నెఱిగితిన్ నీవుం గృపాళుండవై
నాపై నర్మిలి జేసి మాన్పగదవే నానా ధనాగార కాం
తా పుత్రాదుల తోడి బంధనము భక్త వ్రాత చింతామణీ!'

'మధుసూదనా! నీ ఆగమనం వలన మా సదనాలు– గృహాలు పావనమయ్యాయి. భక్తుల పాలిటి చింతామణివైన శ్రీకాంతా! అశేషమైన ఏ పుణ్య విశేష మహిమ వల్లనో ఈ జన్మలో ఇక్కడ నీ చరణ కమలాలను కనగలిగాను. నిన్ను తెలుసుకొన గలిగాను. నీవు కూడా నా మీది ప్రేమతో కృప చూపి, నా చిత్తంలోని గృహ విత్త (ధన) దార (భార్యా) పుత్రాదుల మీది మోహ పాశాన్ని ఉత్తరించు– కత్తిరించు!'– పరమాత్మ ఇలా ప్రత్యుత్తరమిచ్చాడు..

చ|| 'కొలుతురు మర్త్యులిష్టములు గోరి శిలామయ దేవ సంఘమున్
జలమయ తీర్థ సంఘమును సంతతమున్నటు వారు గొల్వగా
వలదనరాదు గాక భగవత్పద భక్తులరైన మీ క్రియన్
సొలయక దేవ తీర్థములు చూచినయంతనె కోర్కులిచ్చునే?'..

'మహాత్మా! మరణ శీలురైన మానవులు కోరికలు తీర్చుకొనగోరి తమ కరణ కళేబరాలతో– ఏకాదశ ఇంద్రియాలతో దేవతల శిలా ప్రతిమలను, గంగాది జలాపూర్ణాలైన పుణ్యతీర్థాలను నిరంతరం సేవిస్తూ ఉంటారు. ప్రగాఢమైన భక్తి విశ్వాసాలతో కూడిన వారి సేవలను కూడదని వారించడం పాడి కాదు. నిజానికి, భగవత్పద భక్తులైన– జంగమ దేవరలు, తీర్థాలైన మీ వలె విగ్రహారాధనం, పుణ్య తీర్థ సేవనం దర్శన మాత్రాన అభీష్టాలను అనుగ్రహించగలవా? అవి ఫలించడానికి చాలా సమయం పడుతుంది.' అనంతరం ఉద్ధవ బలరామ సహితుడై శ్రీకృష్ణుడు తన నివాసానికి చేరాడు.

శుకుడు– రాజా! కంసుని భార్యలైన అస్తి, ప్రాప్తి వైధవ్యం పొంది దుఃఖిస్తూ తండ్రియైన జరాసంధుని చెంతకు చేరి, మాకు దానవ హంత అయిన శ్రీకృష్ణుని వలన ఈ దుర్గతి కలిగిందని వాపోయారు. 'బిడ్డలారా! ఈ గడ్డని యాదవ రహితం చేస్తా' అని శపథం చేసి జరాసంధుడు యుద్ధభేరి మ్రోగించాడు. ఇరవై మూడు అక్షౌహిణీ సైన్యం వెంటరాగా, చెలియలికట్టను అతిక్రమించి పొంగి వెడలివచ్చే కడలి వలె మథురా నగరాన్ని చుట్టుముట్టాడు. సమయజ్ఞుడైన కమలాప్రియుడు కృష్ణుడు– 'నేనవతరించింది భూభారాన్ని వారించడానికే కనుక నేటి నుండీ ఆ ప్రయోజనానికి పూనుకొంటా. ఈ జరాసంధుని పట్ల సామ దాన భేదోపాయాలు నిరుపయోగాలు. ఈ ఉద్దండుని యెడల దండోపాయం ప్రయోగించి భూభారం తొలగిస్తా. వీని సైన్యాన్ని నశింపజేసి, వీనిని చంపకుండా, వెనుకకు పంపిస్తే, మరల మరల మిగులు సైన్యంతో కసిగా కదనానికి కదలి వస్తూంటాడు. అలాగ ఇలా (భూ) భారాన్ని తొలగించి, అవతల వీడి తల తీయించవచ్చు' అని తలపోశాడు.

క|| 'ఖరులై దృఢ కవచ ధను
శ్శరులై యధిగత రథానుచరులై మదవ
త్కరులై ఘన హరులై బల
హరులయ్యెడ నాజికేగి రతి భీకరులై'...

వాడిమి– తేజః ప్రతాపాలు గల రామ కృష్ణులు దృఢమైన కవచాలు, ధనుస్సులు, నారాచాలు– బాణాలు, మదగజాలు, ఘనమైన అశ్వాలు, అనుచరులతో అతి భయంకరులై సంగర రంగానికి తరలి వచ్చారు. 'బలహరులు' అనగా బలరామకృష్ణులని, 'శత్రు బలాన్ని హరించేవారు' అని కూడా శ్లేషార్థం! గంభీరము, దివిజ తాపస మాన్యము– దేవ మునులచే మన్నింపబడేది, ప్రీత భక్త రాజన్యము– భక్తులైన రాజవర్గాన్ని ఆనంద పరచేది, భీత దుశ్చరిత శాత్రవ సైన్యము– చెడు నడతగల శత్రుసైన్యానికి కడు భయంకరము, ధన్యమూ అయిన పాంచజన్య శంఖాన్ని పూరించాడు కాంచనచేలుడు కృష్ణుడు.

క|| 'సింధుర భంజన పూరిత
బంధుర తర శంఖ నినద భారమున జరా
సంధునికింగల సైన్యము
లంధములై సంచలించె నాహవ భూమిన్'...

సింధుర– గజములను, భంజిస్తూ– భంగపరుస్తూ, పంకజనాభుడు పూరించిన, బంధురతర– సింహగర్జన వంటి కఠినమైన పాంచజన్య శంఖ నినాద భారంతో జరాసంధుని సేనలన్నీ వరాక (యుద్ధ) రంగంలో, అంధములై– కన్నులు కానరాక కంపించిపోయాయి. వీనులకు విందు చేసే ఇలాంటి అందమైన కందాల కెందామరలు (రక్త కమలాలు) పోతనగారి భాగవత సరస్సులో కోకొల్లలు. శుకుడు– రాజా! ఆ సమయంలో మగధనాథుడు మథురానాథునితో ఇలా చులకనగా పలికాడు..

సీ|| 'అదలించి రొప్పంగ నాల మందలుగావు
గంధ గజేంద్ర సంఘములు గాని
పరికించి వినగ నంభా రవంబులు గావు
వాజీంద్ర హేషా రవములు గాని
పదహతి గూల్పంగ బ్రాత బండ్లివి గావు
నగ సమాన స్యందనములు గాని
ప్రియము లాడంగ నాభీరలోకము గాదు
కాలాభవైరి వర్గంబుగాని
తే|| యార్ప వనవహ్ని గాదు బాణాగ్ని గాని
మురియ బృందావనము గాదు మొనలు గాని
యమున గాదు నటింప ఘోరాజి గాని
పోరు నీకేల? గోపాల! పొమ్ము పొమ్ము'...

ఓయీ! గోపాలకా! ఇవి మదించిన ఏనుగుల గుంపులు గాని, అదలించి పారదోలడానికి ఆలమందలు గావు. ఇవి సింధు దేశపు గుర్రాల సకలింపులు గాని, వీనులొగ్గి వినడానికి వృషభాల అంభారావాలు గావు. ఇవి కొండల వంటి రథాలు గాని, కాలితో తంతే కూలి ముక్కలయ్యే పాత చెక్కబండ్లు గావు. ఇది శమను– యముని వంటి శత్రు సమూహం గాని, సరస సల్లాపాలు ఆడుకోడానికి గొల్లపిల్లల గుంపు గాదు. ఇది ప్రచండమైన బాణాగ్ని గాని, లీలగా ఆర్పివేయడానికి దావానలం– కార్చిచ్చు కాదు. మురిసిపోయి తిరగడానికి ఇది కదనరంగం– సేనా వ్యూహంగాని, మెరిసిపోయే బృందావనం కాదు. నర్తించడానికిది (జీవించినంత వరకు గుర్తుండిపోయే) ఘోరమైన యుద్ధభూమి గాని, వన్నెచిన్నెల యమున ఇసుక తిన్నెలు గావు. శశివదనా! మదన జనకా! ఈ కదనం– యుద్ధం నీకేల? నీ సదనానికి పోపొమ్ము. ఈ సీస పద్యం 'వ్యాజ స్తుతి' (నిందలో స్తుతి, స్తుతిలో నింద) అలంకారానికి అవ్యాజమైన– అకృత్రిమమైన దృష్టాంతము.

మ|| 'తరుణిం జంపుటయో బకుం గెడపుటో ధాత్రీజముల్ గూల్చుటో
ఖరముం ద్రుంచుటయో ఫణిం బరపుటో గాలిన్ నిబంధించుటో
గిరి హస్తంబున దాల్చుటో లయ మహాగ్ని స్ఫార దుర్వార దు
ర్భర బాణాహతి నెట్లు నిల్చెదవు స ప్రాణుండవై గోపకా!'..

గోపకిశోరా! ఇది (యుద్ధం) యువతిని చంపడం (పూతనా మోక్షణం) కాదు. బకాన్ని– కొంగను తెగవేయడం (బకాసుర వధ) కాదు. చెట్లను కూల్చడం (యమళార్జున భంజనం) కాదు. గాడిదను కూలదన్నుట (గార్దభాకారుడైన ధేనకాసుర వధ) కాదు. పామును పారదోలుట (కాళియ మర్దనం) కాదు. గాలిని నిరోధించడం (తృణావర్త తృణీకారం– వధ) కాదు. కరమున గిరిని ధరించుట (గోవర్ధనోద్ధరణం) కాదు. ప్రళయకాల అగ్నివలె దీపించు– మండు దుర్వారాలు– వారింపరానివి, దుస్సహాలు– సహింపజాలనివి అయిన నా బాణాల దెబ్బలకు ఓర్చుకొని ఓ యబ్బా! నీవు ప్రాణాలతో ఉండగలవా? కంత (కామ) జనకా! అంతేకాదు..

సీ|| 'గోపికా వల్లకీ ఘోషణంబులు గావు,
శింజినీ రవములు చెవుడు పరుచు
వల్లవీ కరముక్త వారి ధారలు గావు,
శరవృష్టిధారలు చక్కుసేయు
ఘోషాంగనా పాంగ కుటిలాహతులు గావు,
నిశితాసి నిహతులు నిగ్రహించు
నా భీరకామినీ హస్తాబ్జములు గావు,
ముష్టిఘాతంబులు మురువుడించు'
తే|| నల్ల వ్రేపల్లెగాదు ఘోరావనీశ
మకర సంఘాత సంపూర్ణ మగధరాజ
వాహినీ సాగరంబిది వనజనేత్ర!
నెరసి నిను దీవికైవడి నేడు ముంచు'

వారిజాక్షా! ఈ రణభేరి రంగంలో వినబడేవి చెవులు చిల్లులు పడే శింజినీ– అల్లె త్రాటి మోతలు కాని, మనోరంజనం చేసే గొల్ల పడతుల వల్లకీ ఘోషణాలు– వీణానాదాలు కావు. ఇవి జలక్రీడలో గోపికా ప్రోడలు నీపై చల్లే నీటి జల్లులు కావు, శత్రు సైనికులు అమర్షం– క్రోధంతో కురిపించు బాణాల వర్షధారలు. నీ దేహాన్ని తుత్తునియలు చేస్తాయి. ఇవి గొల్ల వాల్గంటుల క్రీగంటి చూపుల విరుల తూపులు– పూల బాణాలు కావు, భండనంలో నిశితమైన అసి ఖండనాలు– వాడి అయిన కత్తి వ్రేటులు. నీ తిత్తి తీస్తాయి. ఇవి, వ్రేతల– గోపికల తామర తూట్ల వంటి సుతిమెత్తని చేతులు కావు, అతి కఠినమైన పిడికిటి పోట్లు. నీ పోడిమి (సొంపు, సంపద, గర్వం)ని పాడు చేస్తాయి. ఇది గొల్లపల్లె కాదు, ఉగ్ర రాజులనే గ్రాహాల– మొసళ్లతో నిండిన జరాసంధుని సేనా సాగరం. మహా సముద్రం ఉప్పొంగి దీవిని ముంచునట్లు ఇది నిన్ను ముంచేస్తుంది సుమా! అమూలకాలైన పై రెండు సీస పద్యాలు, మత్తేభ వృత్తం సహజ పాండిత్యుని అసమాన కల్పనాప్రతిభా భాసమానాలు.



తంగిరాల
రాజేంద్రప్రసాద శర్మ
98668 36006

(సశేషం)

చందన చర్చిత.. అప్పన్న

అక్షయ తృతీయ పర్వదినం సింహాచల క్షేత్రంలో ప్రత్యేకంగా జరుగుతుంది. ఏడాదంతా మణుగుల కొద్దీ చందనాన్ని అలదుకున్న అప్పన్న అక్షయ తృతీయ సందర్భంగా నిజరూపంలో భక్తులను అనుగ్రహిస్తాడు. తన భక్తుడైన ప్రహ్లాదుడిని కాపాడేందుకు శ్రీహరి.. నరకేసరిగా ఈ సింహాచలంపై అవతరించాడు. ప్రహ్లాదునితో హరినామ స్మరణ మాన్పించడానికి హిరణ్యకశిపుడు నానా విధాలుగా పసిబాలకుణ్ని ఇక్కట్లకు గురిచేశాడు. ప్రహ్లాదుడిని సముద్రంలో పడవేయించాడు. ఆ పసిబాలుణ్ని శ్రీహరి కాపాడాడు. కొండపై నుంచి పడదోశాడు. మహావిష్ణువు అక్కడ ప్రత్యక్షమై.. మళ్లీ రక్షించాడు. తనను ఆదుకున్న నారాయణుడిని ప్రహ్లాదుడు స్తుతించగా.. ఆ బాల భక్తుడికి వరాహ నరసింహ రూపాన్ని అనుగ్రహించాడు విష్ణుమూర్తి. తన భక్తుడి కోరిక మీద ఆ కొండపైనే, అదే రూపంలో స్థిరంగా ఉండిపోయాడు. హిరణ్యకశిపుడి సంహారం తర్వాత ప్రహ్లాదుడు వరాహ నృసింహస్వామికి దేవాలయాన్ని కట్టించాడని స్థలపురాణం చెబుతున్నది.

సందర్భం



ఇక్కడ కొలువుదీరిన స్వామికి చందనం ప్రీతి. స్వామి ఉగ్రరూపాన్ని ఉపశమింపజేయడానికి నిత్యం మణుగుల కొద్దీ చందనాన్ని మూలమూర్తికి అలదుతుంటారు అర్చకులు. పొరలు పొరలుగా చందనం అలదడంతో స్వామి విగ్రహం లింగాకారంగా దర్శనమిస్తుంది. ఏటా వైశాఖ శుక్ల తదియ (అక్షయ తృతీయ) నాడు సశాస్త్రీయంగా, ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ చందనాన్ని మొత్తంగా తొలగిస్తారు. ఆనాడు లభించే నిజరూప దర్శనం కోసం భక్తులు పోటెత్తుతారు. స్వామి నుంచి వెలికి తీసిన చందనాన్ని ప్రసాదంగా భక్తులు తీసుకుంటారు. దీనిని ధరించడం ద్వారా, ప్రసాదంగా తీసుకోవడం ద్వారా సకల అభీష్టాలు నెరవేరుతాయనీ, ఆరోగ్యం లభిస్తుందని భక్తుల నమ్మిక.

కాలక్రమంలో ఈ ఆలయం శిథిలం కాగా, పురూరవ చక్రవర్తికి వరాహ లక్ష్మీనరసింహ స్వామి దర్శనమైందట. ఆయనే సింహాద్రి ఆలయాన్ని పునరుద్ధరించాడట. ఆ సమయంలో పురూరవుడు స్వామి పాదాలను దర్శించలేకపోయాడట. కలత చెందిన పురూరవుడితో అశరీర వాణి 'మహారాజా! ఈ స్వామి పాదాలను నీవు దర్శించలేవు, కానీ స్వామి వారిని శాస్త్రోక్తంగా అర్చించి, ఆ దివ్య మంగళ విగ్రహం నిండా చందనం అలంకరించు. భక్తులెవ్వరూ మిగిలిన రోజులలో స్వామి నిజరూపాన్ని దర్శించలేరు, అక్షయ తదియ రోజు మాత్రమే చందనం పూర్తిగా తొలగించిన తరువాత నిజరూప దర్శనం చేసుకోగలరు' అని పలికిందట. పురూరవుడు అలాగే చందనం అలది స్వామిని పూజించాడట. అప్పటినుంచి ఇక్కడ నిత్య చందనోత్సవం సంప్రదాయంగా వస్తున్నది.

... డా|| కండ్లకుంట నరసింహమూర్తి
94401 60035

కథాసుధ

సత్యం ఒక్కటే!



ఒక గ్రామంలో జాతర జరుగుతున్నది. ఆ జాతరకు ఊళ్లోని పదేండ్లలోపు పిల్లలంతా ఏదో ఒక వేషం వేస్తారు. ఆ సమయంలో అక్కడ గుమికూడిన గ్రామస్తుల్లో 'ఏ దేవుడు గొప్ప?' అనే చర్చ మొదలైంది. ఆధ్యాత్మిక పరిజ్ఞానం ఉన్న మేకప్ చేసే వ్యక్తి ఇదంతా గమనించాడు. గ్రామస్తులందరినీ కాసేపు శాంతంగా కూర్చోమని చెప్పాడు. గంట సమయం తనకిస్తే... ఏ దేవుడు గొప్పో తెలియజేస్తానని వారిని ఒప్పించాడు. వేషం వేయడానికి వచ్చిన పిల్లల్లో ఒకరిని పిలిచాడు. 'నీ పేరేమి?' అని అడిగాడు మేకప్ చేసే వ్యక్తి. 'రామచంద్రం' అని బదులిచ్చాడు ఆ పిల్లవాడు. ఆ పిల్లవాడిని తెర వెనుకకు తీసుకెళ్లి తన సిబ్బందితో కృష్ణుడి వేషం వేయించాడు. వేదికపైన నిలబెట్టి గ్రామస్తులకు చూపిస్తూ ఇతడు ఎవరు? అని అడిగాడు. కృష్ణుడు అని అందరూ ఒకేసారి చెప్పారు. వెంటనే ఆ పిల్లవాడికి మేకప్ తీయించి బుద్ధుడి వేషం వేయించాడు. 'ఇతను ఎవరు?' అని మళ్లీ అడిగాడు. 'బుద్ధుడు' అని అందరూ సమాధానం ఇచ్చారు. ఆ పిల్లవాడికి మేకప్ తొలగించి మళ్లీ వేదికపైకి తీసుకొచ్చాడు. అబ్బాయిని చూపుతూ.. 'ఇప్పుడు ఇతను ఎవరో చెప్పండి?' అన్నాడు. 'మాకెందుకు తెలియదు, మన ఊరి రామచంద్రుడు కదా!' అన్నారు. మేకప్ ఆర్టిస్టు చిన్నగా నవ్వి.. 'నిజమే, రామచంద్రుడనే పిల్లవాడికి కృష్ణుడి వేషం వేసి కృష్ణుడు అన్నాం, బుద్ధుడి వేషం వేసి బుద్ధుడు అన్నాం. మనకి నచ్చిన వేషం వేసి వేరువేరు పేర్లతో మనం ఈ పిల్లవాడిని పిలవవచ్చు. కానీ, అసలైన రామచంద్రుడు ఒక్కడే కదా! అలాగే మనం దేవుళ్లని రకరకాలుగా వర్ణించుకుంటాం. పూజలు చేస్తాం. ఎవరు ఎన్ని చెప్పినా సత్యం ఒక్కటే, సృష్టికర్త ఒక్కడే. ఉన్నది ఒకే శక్తి. మనకు వచ్చే భేదాలు, కలతలు, కల్లోలాలు అన్నీ దృష్టి భేదం వల్ల కలిగేవే' అని వివరించాడు. ఆయన మాటలతో గ్రామస్తులకు కనువిప్పు కలిగింది. జాతర జోరుగా సాగిపోయింది.

... ఆర్సీ కృష్ణస్వామి రాజు
93936 62821


క్రీస్తు సందేశం

తోమా పశ్చాత్తాపం

మతానికి, దైవభక్తికీ విశ్వాసం అనేది ప్రాణం. విశ్వాసం అంటే ఒకానొక విషయాన్ని గాని, వ్యక్తిని గానీ, సిద్ధాంతాన్ని గానీ ప్రగాఢంగా నమ్మడమే. విశ్వాసం లేని భక్తికి విలువ ఉండదు. అప్పటివరకూ ప్రభువుతోపాటు నడిచిన శిష్యుల్లో తోమా ఒకడు. పునరుత్థానం తర్వాత ప్రభువు కనిపించాడు అని చెబితే, ఆ సమయంలో తాను లేనందున తోమా దాన్ని నమ్మలేదు. సరికదా, 'నేను నా కళ్లారా చూస్తే గానీ నమ్మనంటే నమ్మను' అని భీష్మించాడు. అయనతో పోల్చుకుంటే, నేటి తరం విశ్వాసుల నమ్మిక చాలా గొప్పది! గాయపడ్డ క్రీస్తును కండ్లారా చూసి, ప్రభువుకు అయిన గాయాల్లో వేలు పెట్టి గానీ నమ్మలేని దుర్దశలో ఉన్నాడు తోమా! ఈ లెక్కన ప్రభువును చూడకుండానే నమ్ముతున్న విశ్వాసులు ఎంతటి ధన్యులో కదా!

పునరుత్థానం తర్వాత క్రీస్తు.. మరోసారి ప్రత్యక్షమై తన గాయాల్ని చూపించినప్పుడు గానీ తోమా నమ్మలేదు. విశేషం ఏమిటంటే.. ప్రభువుపై విశ్వాసం పెంచడానికి నడుం బిగించి మన భారతావనిపై కాలుమోపిన వ్యక్తి మరెవరో కాదు తోమానే! పునరుత్థానం తర్వాత క్రీస్తు నలభై రోజులపాటు ఈ నేలపై తిరిగాడని బైబిల్ చెబుతున్నది. అప్పుడప్పుడూ శిష్యులకు కనిపించి, వారు చేయవలసిన పనులను సూచించేవాడు. 'మీరు నమ్మిన సిద్ధాంతాన్ని అందరికీ బోధించమ'ని ప్రభువు వారికి చెప్పాడు. ఓసారి మేడ మీది గదిలో శిష్యులంతా గుమిగూడి ఉన్నారు. ఆ సమయంలో ప్రభువు తనలోని మహాశక్తిని వారిపైకి ఊది తేజోవంతులను చేశాడు. తర్వాత మరో వారానికి ఆయన శిష్యులకు కనబడినప్పుడు తోమా కండ్లు తెరుచుకున్నాయి. అతనికి జ్ఞానోదయం అయింది. పశ్చాత్తాపం చెందాడు. కండ్ల నుంచి జలజలా రాలిన బాష్పాలతో తోమా చూపులు ఈ నేలవైపునకు దృష్టి సారించాయి (యోహాను 20:19–31).

... ప్రొ||బెర్నార్డ్ రాజు, 98667 55024



ఆర్‌సీబీ టాప్ షో

ఏడు విజయాలతో అగ్రస్థానంలో బెంగళూరు ● ఢిల్లీ క్యాపిటల్స్‌కు మూడో పరాభవం ● కృనాల్ ఆల్‌రౌండ్ మెరుపులు



కోహ్లీ (51)



కృనాల్ (73*; 1/28)

ఢిల్లీ: ఐపీఎల్-18లో ప్రత్యర్థులను వారి సొంతవేదికల్లో చిత్తు చేస్తున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ).. మరో థ్రిల్లింగ్ విక్టరీతో అదరగొట్టింది. అరుణ్ జైట్లీ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఓడించిన బెంగళూరు.. ఏడు విజయాలతో పాయింట్ల పట్టికలో 14 పాయింట్లతో అగ్రస్థానాన నిలవడమే గాక ప్లేఆఫ్స్ రేసులో మిగిలిన జట్ల కంటే ముందే బెర్తును ఖరారు చేసుకుంది. క్యాపిటల్స్ నిర్దేశించిన 163 పరుగుల ఛేదనను ఆ జట్టు.. 18.3 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి పూర్తిచేసింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ కృనాల్ పాండ్యా ఆల్‌రౌండ్ (47 బంతుల్లో 73*, 5 ఫోర్లు, 4 సిక్సులు; 1/28) మెరుపులకు తోడు విరాట్ కోహ్లీ (47 బంతుల్లో 51, 4 ఫోర్లు) మరో అర్ధశతకంతో మెరిశాడు. మొదట బెంగళూరు బౌలర్లు భువనేశ్వర్ (3/33), హాజిల్‌వుడ్ (2/36) కట్టడి చేయడంతో తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ.. నిర్ణీత ఓవర్లలో 8 వికెట్లు నష్టపోయి 162 పరుగుల స్కోరుచేసింది. కేఎల్ రాహుల్ (39 బంతుల్లో 41, 3 ఫోర్లు) నెమ్మదిగా ఆడగా ఆఖర్లో ట్రిస్టన్ స్టబ్స్ (18 బంతుల్లో 34, 5 ఫోర్లు, 1 సిక్స్) బ్యాట్ ఝుళిపించాడు.

నిలిచిన కృనాల్, కోహ్లీ

26/3. మోస్తరు ఛేదనలో 4 ఓవర్లు ముగిసే సరికి బెంగళూరు స్కోరిది. అక్షర్.. ఒకే ఓవర్లో బెతెల్ (12) తో పాటు పడిక్కల్ (0)ను ఔట్ చేయగా మిడ్ వికెట్ వద్ద కరుణ్ మెరుపు త్రోతో రజత్ పటీదార్ (6) రనౌట్ అయ్యాడు. ఈ క్రమంలో క్రీజులోకి వచ్చిన కృనాల్.. కోహ్లీతో కలిసి బెంగళూరు ఇన్నింగ్స్‌ను నిలబెట్టాడు. ఢిల్లీ బౌలర్లు కట్టుదిట్టంగా బంతులేయడంతో 12 ఓవర్లకూ ఆర్‌సీబీ స్కోరు 78/3గానే ఉంది. ఈ జోడీ సింగిల్స్‌కే పరిమితమైనా స్ట్రైక్ రొటేట్ చేస్తూ నిలకడగా ఆడింది. కానీ ముకేశ్ 13 ఓవర్ నుంచి కృనాల్ గేర్ మార్చాడు. ఆ ఓవర్లో రెండు సిక్సర్లు బాదిన అతడు.. కుల్‌దీప్ ఓవర్లోనూ ఓ సిక్స్ కొట్టాడు. అక్షర్ బౌలింగ్‌లో బౌండరీతో కృనాల్ అర్ధ శతకం పూర్తయింది. కోహ్లీ కూడా వరుసగా మూడో హాఫ్ సెంచరీ (ఈ సీజన్‌లో ఆరోది)ని నమోదుచేశాడు. బెంగళూరు విజయానికి 18 పరుగుల దూరంలో కోహ్లీ నిష్క్రమించినా కృనాల్, డేవిడ్ (19*) లాంఛనాన్ని పూర్తిచేశారు.

క్యాపిటల్స్ కట్టడి

ఢిల్లీ క్యాపిటల్స్‌కు మెరుపు ఆరంభమే దక్కినా తర్వాత దానిని కొనసాగించలేకపోయింది. అభిషేక్ పొరెల్ (11 బంతుల్లో 28, 2 ఫోర్లు, 2 సిక్సర్లు) వేగంగా ఆడాడు. కానీ మరో ఎండ్‌లో డుప్లెసిస్ (22) మాత్రం స్వేచ్ఛగా బ్యాట్ ఝుళిపించలేకపోయాడు. హాజిల్‌వుడ్ నాలుగో ఓవర్లో పొరెల్‌ను ఔట్ చేయగా మరుసటి ఓవర్లో యశ్ దయాల్.. కరుణ్ నాయర్ (4)ను పెవిలియన్‌కు పంపాడు. డుప్లెసిస్‌తో రాహుల్ జతకలిసినా ఈ ద్వయం వేగంగా పరుగులు రాబట్టలేకపోయింది. రాహుల్ అయితే బంతికో పరుగు అన్నట్టుగానే ఆడాడు. కృనాల్.. 10వ ఓవర్లో డుప్లెసిస్ ఇచ్చిన క్యాచ్‌ను కోహ్లీ అందుకోవడంతో అతడి ఇన్నింగ్స్ ముగిసింది. క్రీజులోకి రాగానే ఓ సిక్స్, ఫోర్ కొట్టిన అక్షర్.. హాజిల్‌వుడ్ 14వ ఓవర్లో క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. భువీ 17వ ఓవర్లో రాహుల్‌తో పాటు అశుతోశ్ శర్మ (2)ను ఔట్ చేసి ఢిల్లీ భారీ స్కోరు ఆశలకు గండికొట్టాడు. కానీ ఆఖర్లో స్టబ్స్.. హాజిల్‌వుడ్ బౌలింగ్‌లో 4, 4తో పాటు దయాల్ 19వ ఓవర్లో ఓ సిక్స్, రెండు బౌండరీలతో ఢిల్లీ పోరాడే స్కోరును సాధించింది.

సంక్షిప్త స్కోర్లు


ఢిల్లీ: 20 ఓవర్లలో 162/8 (రాహుల్ 41, స్టబ్స్ 34, భువనేశ్వర్ 3/33, హాజిల్‌వుడ్ 2/36); **బెంగళూరు:** 18.3 ఓవర్లలో 165/4 (కృనాల్ 73*, కోహ్లీ 51, అక్షర్ 2/19, చమీర 1/24)

అమ్మాయిల తొలి విజయం

శ్రీలంకపై భారత్ గెలుపు



కొలంబో: ఈ ఏడాది స్వదేశంలో జరగాల్సి ఉన్న మహిళల వన్డే ప్రపంచకప్‌నకు సన్నాహకంగా భావిస్తున్న ముక్కోణపు సిరీస్‌లో భారత్ శుభారంభం చేసింది. కొలంబోలోని ప్రేమదాస స్టేడియం వేదికగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని భారత మహిళల జట్టు.. ఆతిథ్య శ్రీలంకపై 9 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. వర్షం అంతరాయం కలిగించడంతో మ్యాచ్‌ను 39 ఓవర్లకే కుదించగా.. భారత స్పిన్నర్లు స్నేహ్ రాణా (3/31), దీప్తి శర్మ (2/22) రాణించి లంకను 38.1 ఓవర్లలో 147 పరుగులకే కట్టడిచేశారు. ఆంధ్రప్రదేశ్ అమ్మాయి నల్లపురెడ్డి శ్రీచరణి (2/26) అరంగేట్ర మ్యాచ్‌లో అదరగొట్టింది. యువ పేసర్ కాశ్వీ గౌతమ్ వికెట్లేమీ తీయకపోయినా కట్టుదిట్టంగా బౌలింగ్ చేసింది. లంక బ్యాటర్లలో హాసిని పెరీరా (30) టాప్ స్కోరర్. ఛేదనలో టాపార్డర్ బ్యాటర్లు ప్రతీక రావల్ (50 నాటౌట్), హర్లీన్ డియోల్ (48 నాటౌట్), స్మృతి మంధాన (43) మెరవడంతో లక్ష్యాన్ని భారత్.. 29.4 ఓవర్లలో పూర్తిచేసింది. ప్రతీకకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది. ఈ సిరీస్‌లో భారత్.. మంగళవారం దక్షిణాఫ్రికాతో తలపడనుంది.



ఫైనల్‌కు మరో 14 మంది బాక్సర్లు

అమ్మాన్ (జోర్డాన్): ఏషియన్ అండర్-15 బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో భారత బాక్సర్ల జోరు కొనసాగుతున్నది. ఈ టోర్నీలో మరో 14 మంది బాక్సర్లు ఫైనల్ చేరారు. ఆదివారం నాటికే 43 మెడల్స్‌ను ఖాయం చేసుకున్న భారత్.. తాజా ఫలితాలతో పతకాల సంఖ్యను మరింత పెంచుకుంది. మహిళల అండర్-15 సెమీస్‌లో కోమల్ (30 కిలోలు), నవ్య (58 కి.), సునైన (61 కి.) రిఫరీ స్టాప్డ్ కాంటెస్ట్‌తో ఫైనల్ చేరారు. వీరితో పాటు ఖుషీ అహ్లావత్ (35 కి.), తృష్ణ మోహ్తె (67 కి.), మిల్కీ (43 కి.), ప్రిన్సి (52 కి.), స్వి (40 కి.), వంశిక (70 కి.) ఫైనల్ చేరారు. పురుషుల సెమీస్‌లో సంస్కార్ (35 కి.), రుద్రాక్ష్ (46 కి.), అభిజీత్ (61 కి.), లక్ష్య (64 కి.) గెలుపొందారు.

భారత్ ఓటమి

గ్జియామెన్ (చైనా): ప్రతిష్ఠాత్మక సుదీర్మన్ కప్ ఫైనల్స్‌లో భారత్‌కు తొలి మ్యాచ్‌లో పరాభవం ఎదురైంది. మొదటి మ్యాచ్‌లో భారత్.. 1-4తో డెన్మార్క్ చేతిలో ఓడింది. ఆదివారం జరిగిన గ్రూప్-డీలో భాగంగా మహిళల డబుల్స్‌లో తనీషా క్రాస్టో-శృతి మిశ్రా మినహా మిగిలిన నాలుగింటిలోనూ ఓటమి పాలైంది. పురుషుల సింగిల్స్‌లో ప్రణయ్, మిక్స్‌డ్ డబుల్స్‌లో ధ్రువ్-క్రాస్టో, పురుషుల డబుల్స్‌లో హరిహరన్-రుబన్ కుమార్, మహిళల సింగిల్స్‌లో పీవీ సింధుకు పరాభవం తప్పలేదు.

గంభీర్‌పై బెదిరింపులకు పాల్పడిన వ్యక్తి అరెస్ట్

ఢిల్లీ: భారత క్రికెట్ జట్టు హెడ్‌కోచ్ గౌతం గంభీర్‌ను చంపేస్తానంటూ బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిని ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత గంభీర్‌కు జీమెయిల్‌లో 'ఐసిస్ కాశ్మీర్' అనే ఐడీ నుంచి 'ఐ కిల్ యూ' అని బెదిరించిన వ్యక్తిని పోలీసులు గుజరాత్‌కు చెందిన జిగ్నేశ్ సిన్హ్ పర్మార్‌గా గుర్తించారు. 21 ఏండ్ల జిగ్నేశ్.. ఇంజినీరింగ్ చదువుతున్నాడు.

ముంబై పాంచ్ పటాకా

వరుసగా ఐదో విజయం

ఐపీఎల్‌లో ఐదుసార్లు చాంపియన్ ముంబై ఇండియన్స్ విజయాల పరంపర కొనసాగుతున్నది. ఆరంభంలో ఆడిన ఐదు మ్యాచ్‌లలో ఒకటే విజయంతో పాయింట్ల పట్టికలో తొమ్మిదో స్థానంలో నిలిచిన ముంబై ఇండియన్స్.. తర్వాత ఐదింటిలో ఐదూ గెలిచి 12 పాయింట్లతో ప్లేఆఫ్స్ బెర్తును దాదాపుగా ఖాయం చేసుకుంది. మొదట రికెల్టన్, సూర్య మెరుపులతో లక్నో సూపర్ జెయింట్స్ ఎదుట భారీ లక్ష్యాన్ని నిలిపిన ముంబై.. ఆ తర్వాత బుమ్రా, బౌల్ట్ పేస్‌తో ప్రత్యర్థిని చిత్తుచేసింది.

లక్నో ఓటమి
రికెల్టన్, సూర్య అర్ధ శతకాలు



బుమ్రా (4/22)



విల్ జాక్స్ (29, 2/18)

ముంబై: బ్యాటింగ్ మెరుపులు, బౌలర్ల జోరుతో ఐపీఎల్-18 సీజన్‌లో ముంబై ఇండియన్స్ (ఎంఐ) వరుసగా ఐదో విజయాన్ని నమోదుచేసింది. ఆదివారం వాంఖడే వేదికగా లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆ జట్టు 54 పరుగుల తేడాతో జయభేరి మోగించింది. రికెల్టన్ (32 బంతుల్లో 58, 6 ఫోర్లు, 4 సిక్సర్లు), సూర్యకుమార్ యాదవ్ (28 బంతుల్లో 54, 4 ఫోర్లు, 4 సిక్సర్లు) అర్ధ శతకాలతో కదం తొక్కడంతో మొదట బ్యాటింగ్ చేసిన ముంబై.. నిర్ణీత ఓవర్లలో 7 వికెట్లు నష్టపోయి 215 పరుగులు చేసింది. భారీ ఛేదనలో లక్నో.. 161 పరుగులకే కుప్పకూలింది. అయుశ్ బదోని (35), మిచెల్ మార్ష్ (34) తప్ప మిగిలినవారంతా విఫలమయ్యారు. ముంబై పేసర్లు జస్‌ప్రీత్ బుమ్రా (4/22), ట్రెంట్ బౌల్ట్ (3/20) లక్నోను దెబ్బతీశారు. బ్యాట్‌తో (29) పాటు బంతి (2/18)తోనూ రాణించిన విల్ జాక్స్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

ఛేదనలో తడబడి..

భారీ ఛేదనలో లక్నో ఇన్నింగ్స్ ఆరంభం నుంచే తడబాటుకు గురైంది. మూడో ఓవర్లోనే బుమ్రా.. మార్క్‌రమ్ (9)ను ఔట్ చేసి లక్నోను తొలిదెబ్బ కొట్టాడు. వన్ డౌన్‌లో వచ్చిన పూరన్ (27).. చాహర్ బౌలింగ్‌లో హ్యాట్రిక్ సిక్సర్లతో రెచ్చిపోయాడు. కానీ ఏడో ఓవర్లో బౌలింగ్ మార్పుగా వచ్చిన విల్ జాక్స్.. పూరన్‌తో పాటు పంత్ (4)నూ పెవిలియన్‌కు పంపి లక్నోకు డబుల్ షాకులిచ్చాడు. బదోని అండగా మార్ష్ లక్నో ఇన్నింగ్స్‌ను నిలబెట్టే యత్నం చేశాడు. హార్దిక్ 9వ ఓవర్లో మార్ష్ రెండు బౌండరీలు రాబట్టగా కర్ణ్ శర్మ బౌలింగ్‌లో బదోని 6, 6, 4 దంచాడు. ఈ జోడీని విడదీయడానికి 12వ ఓవర్లో హార్దిక్.. బౌల్ట్‌కు బంతినిచ్చాడు. ఈ ఓవర్లో బౌల్ట్ రెండో బంతిని పుల్ షాట్ ఆడబోయిన మార్ష్.. తిలక్ వర్మ చేతికి చిక్కడంతో 46 పరుగుల నాలుగో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. 15వ ఓవర్లో మరోసారి బంతినందుకున్న బౌల్ట్.. బదోనిని పెవిలియన్‌కు పంపాడు. ఇక అక్కడ్నుంచి లక్నో పతనం వేగంగా సాగింది. బుమ్రా 16వ ఓవర్లో మిల్లర్ (24), అబ్దుల్ సమద్ (2), అవేశ్‌ను బౌల్డ్ చేయడంతో లక్నో ఓటమి ఖరారైంది.

సంక్షిప్త స్కోర్లు:

ముంబై: 20 ఓవర్లలో 215/7 (రికెల్టన్ 58, సూర్య 54, మయాంక్ 2/40, అవేశ్ 2/42); **లక్నో:** 20 ఓవర్లలో 161 ఆలౌట్ (బదోని 35, మార్ష్ 34, బుమ్రా 4/22, బౌల్ట్ 3/20)

రికెల్టన్, సూర్య జోరు

ముంబై ఇన్నింగ్స్‌లో రికెల్టన్, సూర్య ఆటే హైలైట్. ప్రిన్స్ యాదవ్ రెండో ఓవర్లోనే రికెల్టన్.. 6, 4, 4 బాదాడు. ఆరు నెలల విరామం తర్వాత తొలి టీ20 ఆడిన మయాంక్ యాదవ్ వేసిన మూడో ఓవర్లో రోహిత్.. రెండు సిక్సర్లు కొట్టి ఊపుమీదే కనిపించాడు. కానీ అతడే వేసిన స్లో షార్ట్ డెలివరీని ఆడబోయి ప్రిన్స్‌కు క్యాచ్ ఇచ్చాడు. జాక్స్ నెమ్మదిగా ఆడినా రికెల్టన్ జోరు కొనసాగింది. దిగ్వేశ్ ఆరో ఓవర్లో అతడు 6, 4, 6 దంచి 25 బంతుల్లోనే అర్ధ సెంచరీని నమోదుచేశాడు. దిగ్వేశ్ ఓవర్లో భారీ షాట్ ఆడబోయిన అతడు.. బదోనికి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. రికెల్టన్ నిష్క్రమించిన కొద్దిసేపటికే ముంబై.. జాక్స్, తిలక్ (6), హార్దిక్ (5) వికెట్లను వెంటవెంటనే కోల్పోయింది. కానీ రికెల్టన్ స్థానంలో వచ్చిన సూర్య మాత్రం లక్నో బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. బిష్ణోయ్ బౌలింగ్‌లో సిక్సర్‌తో పరుగుల వేట మొదలుపెట్టిన సూర్య.. అతడే వేసిన 13వ ఓవర్లో 6, 4, 4తో శిక్షించాడు. అవేశ్ 18వ ఓవర్లో సిక్సర్‌తో ఈ సీజన్‌లో మూడో అర్ధ శతకాన్ని పూర్తిచేసినా మరుసటి బంతికే నిష్క్రమించాడు. ఆఖర్లో నమన్ (25 నాటౌట్), కార్బిన్ (20) వేగంగా ఆడారు.

పాయింట్ల పట్టిక

జ	మ్యా	గె	ఓ	ఫ.తే	పా	ర.రే
బెంగళూరు	10	7	3	0	14	0.52
గుజరాత్	8	6	2	0	12	1.10
ముంబై	10	6	4	0	12	0.88
ఢిల్లీ	9	6	3	0	12	0.48
పంజాబ్	9	5	3	1	11	0.17
లక్నో	10	5	5	0	10	-0.03
కోల్‌కతా	9	3	5	1	7	0.21
హైదరాబాద్	9	3	6	0	6	-1.10
రాజస్థాన్	9	2	7	0	4	-0.62
చెన్నై	9	2	7	0	4	-1.30

నోట్: జ- జట్టు, మ్యా. మ్యాచ్, గె-గెలుపు, ఓ-ఓటమి, ఫ.తే-ఫలితం తేలనిది పా-పాయింట్లు, ర.రే-రన్‌రేట్

దర్శకుడిగా శైలేష్ ప్రతిభ చూస్తారు



''హిట్ 3' ప్రమోషన్ కంటెంట్ అదిరిపోయింది. దానికి తగ్గట్టే సినిమా కూడా పెద్ద హిట్ అవుతుందని ఆశిస్తున్నా. వంద శాతం సక్సెస్ ఉన్న ప్రొడ్యూసర్ ప్రశాంతి తిపిర్నేని. ఈ సినిమా కూడా హిట్.. నోడౌట్. 'హిట్' ఫ్రాంచైజీలో ఎన్ని సినిమాలైనా చేయొచ్చు. ప్రయత్నిస్తే శైలేష్ చేయగలరు. నాని నా అంచనాలను మించి ఎదిగాడు. ఇంకా ఎదగాలని ఆశిస్తున్నా.' అని అగ్ర దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి అన్నారు. అగ్రహీరో నాని అప్ కమింగ్ సినిమా 'హిట్: ది 3rd కేస్'. శ్రీనిధిశెట్టి కథానాయిక. దర్శకుడు శైలేష్ కొలను 'హిట్' ఫ్రాంచైజీలో ఇది మూడో సినిమా. ప్రశాంతి తిపిర్నేని, నాని కలిసి నిర్మించారు. మే 1న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో అతిథిగా వచ్చిన రాజమౌళి పై విధంగా స్పందించారు. హీరో నాని మాట్లాడుతూ - 'ఒక థ్రిల్లర్, ఒక కమర్షియల్ మాస్ సినిమా కలిస్తే ఎలా ఉంటుందో 'హిట్ 3' అలా ఉంటుంది. దర్శకుడిగా శైలేష్ స్టైంత్ ఏంటో మే 1న చూస్తారు. ఒక అద్భుతమైన థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతున్నామని ప్రామిస్ చేస్తున్నా. షానుజాన్ కెమెరా ఈ సినిమాకు మెయిన్ పిల్లర్. మిక్కీ.జె.మేయర్ తన ఆర్ఆర్‌తో ప్రాణం పోశారు. మృదులగా శ్రీనిధి అద్భుతంగా చేసింది. మే1న సినిమాపై మనకున్న ప్రేమను దేశం మొత్తం వినిపించేలా చేద్దాం.' అని నాని చెప్పారు. ఇంకా రమా రాజమౌళి, విశ్వక్‌సేన్, అడివి శేషు, డైరెక్టర్ రామ్ జగదీశ్, డీవోపీ సానుజాన్ వర్గీస్, కోమలి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సీరియల్ దెయ్యం తెచ్చిన తంటా



అగ్ర నటి సమంత నిర్మాతగా చేసిన తొలి ప్రయత్నం 'శుభం'. హర్షిత్ మల్గిరెడ్డి, శ్రీయ కొంతం, చరణ్ పెరి, షాలిని కొండేపూడి, గవిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య పాత్రధారులు. ప్రవీణ్ కండ్రేగుల దర్శకుడు. మే 9న సినిమా విడుదల కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా ఈ సినిమా ట్రైలర్‌ని ఆదివారం మేకర్స్ విడుదల చేశారు. హారర్ కామెడీ థ్రిల్లర్‌గా ఈ సినిమా రూపొందినట్టు ట్రైలర్ చెబుతున్నది. ఊళ్లోని స్త్రీలంతా సీరియల్ చూస్తూ దెయ్యం పట్టినట్టు వింతగా ప్రవర్తిస్తుంటే, వారినుంచి తప్పించుకునేందుకు పురుషులంతా అష్టకష్టాలు పడుతున్నారు. అలాంటి తరుణంలో మాతాజీగా సమంత స్పెషల్ అప్పియరెన్స్ ఇచ్చింది. ట్రైలర్‌లో సడెన్ ఎంట్రీ ఇచ్చేసి సినిమాపై మరింత ఆసక్తిని పెంచేశారు సమంతా. మొత్తంగా ట్రైలర్ నవ్విస్తూ, భయపెడుతూ ఉత్కంఠభరితంగా సాగింది. హాస్యం, హారర్, ఎమోషన్స్.. ఇలా అన్ని అంశాల కలగలుపుగా 'శుభం' రూపొందినట్టు అర్థమవుతున్నది. ఈ చిత్రానికి నేపథ్య సంగీతం: వివేక్ సాగర్, సంగీతం: క్లింటన్ సెరెజో.

థియేటర్లన్నీ ఇంద్రలోకాలే..



అగ్ర నటుడు చిరంజీవి, అగ్ర నటి శ్రీదేవి జంటగా నటించిన ఎవర్‌గ్రీన్ క్లాసిక్ 'జగదేకవీరుడు- అతిలోక సుందరి'. 1990 మే 9న విడుదలైన ఆ సినిమా పాత రికార్డులన్నింటినీ తిరగరాసి, కొత్త రికార్డు నెలకొల్పింది. టాలీవుడ్ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ విజయాన్ని నమోదు చేసింది. ప్రస్తుతం రీరిలీజ్‌ల ట్రెండ్ నడుస్తున్న నేపథ్యంలో.. కె.రాఘవేంద్రరావు దర్శకత్వంలో సి.అశ్వనీదత్ నిర్మించిన ఈ ఎవర్‌గ్రీన్ క్లాసిక్ 35ఏండ్ల తర్వాత మళ్లీ థియేటర్లలో సందడి చేయనుంది. మే 9న సినిమాను గ్రాండ్‌గా రిలీజ్ చేయనున్నట్టు ఆదివారం ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. 2డీతోపాటు త్రీడీలోనూ ఈ సినిమా ప్రేక్షకుల్ని పలకరించనుంది. చిరంజీవి, శ్రీదేవిల నటన, కె.రాఘవేంద్రరావు దర్శకత్వ ప్రతిభ, ఇళయరాజా సంగీతం, నిర్మాత అశ్వనీదత్ భారీ నిర్మాణ విలువలు ఈ తరం ప్రేక్షకులను కూడా మెస్మరైజ్ చేయడం ఖాయమని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

చిత్రం



'కోర్ట్' తర్వాత దొరికిన వరం

''సారంగపాణి జాతకం' టీమ్‌తో పనిచేయడం నా అదృష్టం. ఈ ఛాన్సిచ్చిన ఇంద్రగంటి మోహనకృష్ణగారికి థ్యాంక్స్. టాలీవుడ్‌లో వచ్చిన గొప్ప సినిమాల లిస్ట్‌లో శివలెంక కృష్ణప్రసాద్‌గారి సినిమాలుంటాయి. వాటిలో ఎక్కడో ఒకచోట నాపేరు కూడా ఉంటుందంటే గర్వంగా ఉంది. రూప అందమైన నటి మాత్రమే కాదు, అద్భుతమైన నటి కూడా. అందుకే నేను కూడా ఆమె పక్కన బావున్నా. వెన్నెల కిశోర్, వైవా హర్షలతో మళ్లీ పనిచేయాలనుంది. 'కోర్ట్' తర్వాత నాకెరీర్‌కి 'సారంగపాణి జాతకం' ఓ వరం.' అని హీరో ప్రియదర్శి అన్నారు. ఆయన హీరోగా నటించిన చిత్రం 'సారంగపాణి జాతకం'. రూపా కొడవయూర్ కథానాయిక. ఇంద్రగంటి మోహనకృష్ణ దర్శకుడు. శివలెంక కృష్ణప్రసాద్ నిర్మాత. ఇటీవలే సినిమా విడుదలైంది. ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన సినిమా సక్సెస్‌మీట్‌లో ప్రియదర్శి మాట్లాడారు. ఇంద్రగంటి మోహనకృష్ణ మాట్లాడుతూ 'శివలెంక కృష్ణప్రసాద్‌గారి సంస్థలో సమ్మోహనం, జెంటిల్‌మెన్ సినిమాలు చేశా. అవి విజయాలు సాధించాయి. ఇప్పుడు 'సారంగపాణి జాతకం' చేశా. హ్యాట్రిక్ పూర్తయింది. పదికాలాల పాటు గుర్తుపెట్టుకునే గొప్ప సినిమాలు మా కాంబినేషన్‌లో రావడం ఆనందంగా ఉంది. ఈ సినిమాకు బ్లాక్‌బస్టర్ టాక్ రావడం ఇంకా ఆనందంగా ఉంది. ఆర్టిస్టులు, టెక్నీషియన్స్ అందరూ ప్రాణం పెట్టారు. అచ్చమైన తెలుగువాళ్లు నటించిన తెలుగు చిత్రమిది. ఇది నా కెరీర్‌లోనే స్పెషల్ మూవీ.' అని చెప్పారు. ఇష్టపడి, కష్టపడి చేసిన సినిమా ఇదని, మంచి టాక్‌తో దూసుకుపోతున్నదని, ఫ్యామిలీతో ఈ సినిమా చూస్తే వచ్చే కిక్ వేరేలా ఉంటుందని నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ అన్నారు. ఇంకా కథానాయిక రూపా కొడవయూర్, వెన్నెల కిశోర్, అవసరాల శ్రీనివాస్, వైవా హర్ష, డీవోపీ పీజీ విందా కూడా మాట్లాడారు.

ఫ్యాషన్ కాలేజీ నేపథ్యంలో



సుధీస్, అంకిత జంటగా నటిస్తున్న ఎమోషనల్ లవ్ స్టోరీ 'పేషన్'. అరవింద్ జాషువా దర్శకుడు. నరసింహ యేలే, ఉమేష్ చిక్కు, రాజీవ్ సింగ్ నిర్మాతలు. త్వరలో సినిమా విడుదల కానుంది. క్రియేటివ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల ఈ సినిమా ఫస్ట్‌లుక్‌ని లాంచ్ చేసి చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు అందించారు. 'పెద్దపెద్ద వాళ్ల పిల్లలు చదివే ఓ ఫ్యాషన్ కాలేజీలో ఓ సామాన్యుడు చదివితే ఎలా ఉంటుందో ఫీలై ఈ కథ రాశా. ఇంటెన్స్ ఎమోషన్స్‌తో కూడిన ప్రేమకథ ఇది. నిర్మాతలు ఎంతో సహకరించారు. డివోపీ నటరాజన్ సినిమాకు మెయిన్ పిల్లర్. సాంకేతికంగా ఉన్నతంగా ఉంటుందీ సినిమా. ఈ జనరేషన్‌కి బాగా కనెక్టయ్యే సినిమా ఇది' అని దర్శకుడు అన్నారు. మరో అతిథి ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్ కూడా మాట్లాడారు. ఈ చిత్రానికి సంగీతం: సామ్ హెన్రీ.

వైవిధ్యమైన ప్రేమకథ



హరికృష్ణ, భవ్యశ్రీ జంటగా బంధాలు, భావోద్వేగాల నేపథ్యంలో ఓ సినిమా రూపొందుతున్నది. ఆది నారాయణ పినిశెట్టి దర్శకుడు. తిరుపతి శ్రీనివాసరావు నిర్మాత. సినిమా చిత్రీకరణ దశలో ఉంది. రీసెంట్‌గా మూడో షెడ్యూల్ మొదలైంది. దర్శకుడు మాట్లాడుతూ 'ఇది ఓ వైవిధ్యమైన ప్రేమకథ. అన్ని వర్గాలనూ ఆకట్టుకునేలా కథ, కథనాలు ఉంటాయి.' అన్నారు. కొత్త జానర్‌లో సినిమా ఉంటుందని, అందమైన లొకేషన్స్‌లో సన్నివేశాలను చిత్రీకరిస్తున్నామని నిర్మాత చెప్పారు.

Printed and Published by **Damodar Rao Divakonda**, on behalf of Telangana Publications Pvt Ltd, Printed at Telangana Publications Pvt. Ltd, S.No. 437, Near Velama Kalyana Mandapam, Devera Yanjaal, Shamirpet Mandal, Dist: Medchal - 500 078.
Published At Telangana Publications Pvt Ltd. 8-2-603/1/7,8,9. Krishnapuram, Road No.10, Banjara Hills, Hyderabad, 500 034, Telangana State. Editor: **Thigulla Krishna Murthy.** Ph: +91 40 2329 1999, Fax: +91 40 2333 4242, 040-23291118, Toll Free: 1800 425 3666. RNI No. TELTEL/2011/37693.